# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
## LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక
## OFFICIAL REPORT

***

**శుక్రవారం, 23 ఫిబ్రవరి, 2001**

**వాల్యూం -- II నంబరు -- 1**

**శకసంవత్సరము - 1922, ఫాల్గుణ - 4**

FRIDAY, THE 23rd FEBRUARY, 2001
VOL-- II -- NO. 1
4 - PHALGUN , 1922 - S.E.

#

శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - **500 004.**

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( నాల్గవ సమావేశము : ఏడవ రోజు )**

**శుక్రవారము, 23 ఫిబ్రవరి, 2001**

**సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

**విషయ సూచిక**

1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానము అనుమతి గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమధానములు

3. జీరో అవర్

4. సంతాప ప్రతిపాదన

మాజీ సభ్యులు శ్రీ ఎం . నాగభూషణంగారి మృతిపట్ల

5. ప్రభుత్వ బిల్లులు

1. 2001, హైదరాబాదు నగరపాలక సంస్థల (సవరణ) బిల్లు
2. 2001, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (సవరణ) బిల్లు
3. 2001, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి) (సవరణ) బిల్లు

6. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

నల్లగొండ జిల్లాలోని సంస్థా నారాయణపురం కార్లగడ్డ తండాకు చెందిన గిరిజన మహిళపై సి.ఆర్.పి.ఎఫ్. జవాన్లు జరిపిన అత్యాచారాన్ని గురించి

7. అనధికార తీర్మానం

తెలుగుగంగ ప్రాజెక్టులో భాగమైన సోమశిల ప్రాజెక్టు క్రింది అన్ని పథకాలను, కాలువలను తక్షణం పూర్తి చేయుట గురించి.

--------------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రే కల్) : అధ్యక్షా, కిడ్నీస్ అమ్ముతున్నారు**.** భద్రాచలం ప్రాంతంలో పేదవారివి అమ్ముతున్నారు. ఈ రోజు పేపర్లో వచ్చింది. గతంలో కిడ్నీస్ అమ్ముతున్నారన్నందుకుగాను ఒక కమిటీని వేశారు. అయినా కూడా కిడ్నీస్ అమ్ముతున్నారు. కాబట్టి ఈ రోజు చర్చకు అలౌ చేయాలి. మేము ఈ మేరకు ఒక వాయిదా తీర్మానాన్ని ఇచ్చాము.....

MADAM SPEAKER: One Adjournment Motion given notice of by Sri Sunnam Rajaiah and Sri Nomula Narsimaiah regarding sale of kidneys an important part of human body for their livelihood by the poor people and making the Badrachalam as its centre and the public getting over agitated on the issue - has been disallowed.

Now let us go to Question Hour.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## పౌరసరఫరాల శాఖ నిఘావిభాగం పనితీరు

L. A.Q No. 51(1644-c)

Sarvasri Anam Ramanarayana Reddy (Rapur) , Anam Vivekananda Reddy (Nellore) , S. Pitchi Reddy (Darsi) , M.V. Mysoora Reddy (Kamalapuram) and S. Vijayarama Raju (Naguru) : Will the Minister for Civil Sipplies be pleased to state:

(a) Whether it is a fact that five top police officials who were posted to the Civil Supplies Vigilance Department in February, 1999 were not assigned any duties so far; and

(b) If so, the reasons therefor ?

Minister for Food, Civil Supplies, (Dr. N. Janardhan Reddy)

(a) No, Sir.

(b) Does not arise.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః మంత్రిగారు సమాధానం నో , డజ్‌నాట్ అరైజ్‌అని చాలా క్లుప్తంగా చెప్పారు. తమ ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, నేను ప్రశ్న చాలా స్పెసిఫిక్‌గా అడగడం జరిగింది. 1999 ఫిబ్రవరిలో కొంత మంది పోలీసు ఉన్నతాధికారులను విజిలెన్స్ డిపార్ట్‌మెంట్‌కి ఇవ్వడం జరిగింది. సివిల్ సప్లయిస్ విజిలెన్స్ డిపార్ట్‌మెంట్‌కి ఇచ్చిన తరువాత వారికి ఆ డిపార్ట్‌మెంట్‌లో తిరిగి రీపోస్టింగ్స్ ఇవ్వాలి. ఆ విధంగా ఇవ్వకుండా ఉన్న అధికారులు ఎవరయినా ఉన్నారా అంటే 'నో'అని అన్నారు. స్పెసిఫిక్‌గా తమ ద్వారా మంత్రిగారిని అడిగేదేమంటే, 1999 ఫిబ్రవరిలో ఇద్దరు డి.ఎస్.పిలను, 1999 ఏప్రెల్‌లో ఇద్దరు డి.ఎస్.పిలను, 1999 ఫిబ్రవరిలో ఒక అడిషనల్ ఎస్.పిని అప్పటి హోమ్ మినిస్టర్ మాధవరెడ్డిగారు సివిల్ సప్లయిస్ విజిలెన్స్ డిపార్ట్‌మెంట్‌కి ఆర్డర్స్ ఇస్తే, వారు పోస్టింగ్స్ కోసం వెళ్లినప్పుడు ఆ ఆర్డర్స్‌ని ఐ.జి, విజిలెన్స్‌కి ఇస్తే దాదాపు నవంబరు నెల వరకూ వారికి పోస్టింగ్స్ ఇవ్వని మాట వాస్తవమా? అందుకుగాను ట్రిబ్యునల్‌కి, హైకోర్ట్‌కి వెళ్లి హైకోర్ట్ ఆదేశాల మేరకు వారు పోస్టింగ్స్ తెచ్చుకున్న మాట వాస్తవమా? అసలిది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? బడ్జట్ స్పీచ్‌లో, ముఖ్యమంత్రిగారి స్పీచ్‌లో చెప్పడం జరిగింది. రాష్ట్ర రెవెన్యూ ప్రభుత్వ ఉద్యోగస్తుల జీతాలకు సరిపోతుందని అన్నారు. 10 నెలలు 5గురు ఉన్నతాధికారులకు పోస్టింగ్స్ ఇవ్వకుండా, కేవలం జీతాలు ఇవ్వడం ఎంత మాత్రం సబబుఅని తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ఇప్పటికయినా డిపార్ట్‌మెంట్‌లరో ఎన్ని పోస్టులు డి.ఎస్.పిలు, అడిషనల్ ఎస్.పిలు వేకెంట్‌గా ఉన్నాయి. ఉంటే అక్కడ అడిషనల్ ఛార్జెస్ ఎవరికి ఇవ్వడం జరిగింది. లేదా ఐ.జి. ఆఫీస్‌లో ఆ అధికారాలు కూడా ఉంచుకున్నారా?

DR. N. JANARDHAN REDDY: Madam Speaker, the question is that whether it is a fact that five top police officials who were posted to the Civil Supplies Vigilance Department in February, 1999 were not assigned any duties so far అని అన్నారు. కోర్ట్ ఆర్డర్స్ ప్రకారంగా శ్రీ పి.ఎన్. జేసుదాస్– నెల్లూరు,శ్రీ శంకరయ్య–అనంతపురం, శ్రీ రామచంద్రారావు–నిర్మల్, శ్రీ దుబేదార్–విజయనగరం ఈ విధంగా పోస్టింగ్స్ ఇచ్చాము. వారికి డ్యూటీస్ అసైన్ చేయకపోవడంఅనే సమస్య రాదు. They are at present with I.G., they are given duties regulalrly and they are doing the job.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః ఇఫ్ సో, అని అడిగితే, అందుకు నేను జవాబు చెప్పానని అన్నారు. ఈ ప్రశ్న అడిగే సమయంలో పోస్టింగ్స్ లేదు. ప్రశ్న అడిగి ఆరు మాసాలు అయ్యింది. తరువాత పోస్టింగ్స్ ఇచ్చారు. మంత్రిగారు సమాధానంలో చెప్పారు. 1999 ఫిబ్రవరిలో అప్పటి హోమ్ మినిస్టర్ మాధవరెడ్డిగారు ఈ ఆదేశాలు ఇస్తే, కోర్టుకి వెళ్లాక నవంబర్ వరకూ ఇవ్వలేదు. 10 మాసాలు ఐ.జి. ఆఫీస్‌లో పోస్టింగ్స్ లేకుండా కేవలం జీతాలిచ్చిన మాట మంత్రిగారు ఒప్పుకున్నారు. ఏ కారణాలవల్ల వారికి పోస్టింగ్స్ ఇవ్వలేదు. ఏ ఉద్దేశ్యంతో వారికి పోస్టింగ్స్ లేకుండా ఆపడం జరిగింది. ఈ విధంగా పోస్టింగ్స్ ఇవ్వని అధికారులు విజిలెన్స్ డిపార్ట్‌మెంట్‌లో ఎంత మంది ఉన్నారు. రెండు సంవత్సరాలకు పైబడి విజిలెన్స్ డిపార్ట్‌మెంట్‌లో ఏ అధికారులు ఉండడానికి వీలు లేదని ప్రభుత్వం గైడ్‌లైన్స్ ఉంది. జనార్ధన్‌అనే సర్కిల్ ఇన్స్‌పెక్టర్, విశాఖపట్టణంలో రెండు సంవత్సరాల పైన ఉండి కోట్లాది రూపాయలు సంపాదించి ఏ.సి.బిలో ఇరుక్కుపోయారు. రెండు సంవత్సరాలు పైబడి ఎవరయినా కంటిన్యూ అవుతూ ఉన్నారా, ఉన్నట్లయితే, వారి ట్రాక్ రికార్డ్ బాగా ఉందని ఉందని అక్కడే ఉంచారా, వీరు ఇచ్చిన గైడ్‌లైన్స్ ఐ.జి. విజిలెన్స్ పాటించడం లేదాఅనేది మంత్రిగారు స్పెసిఫిక్‌గా తెలపాలి......

మేడమ్ స్పీకర్ః వివేకానందరెడ్డిగారూ.....

డా. ఎన్. జనార్ధనరెడ్డిః హోమ్ డిపార్ట్‌మెంట్ మా డిపార్ట్‌మెంట్‌కి అధికారులను డెప్యూట్ చేసింది. వారు వచ్చినప్పుడు వారి రికార్డ్స్ చూడడం జరుగుతుంది. whether they are suitable to our Vigilance Cell Department అనేది వెరిఫై చెసిన తరువాత they are not suitable for this department అంటే they are repatriate తరువాత వారు ఏపిఏటికి వెళ్లారు. అక్కడ రీపాట్రియేట్‌చేయమని అంటే, హైకోర్టుకి వెళ్లారు. హైకోర్టు నుండి డైరెక్షన్స్ తీసుకున్నందుకు మేము వారికి పోస్టింగ్స్ ఇవ్వడం జరిగింది. అందులో ఒకరు పోస్టింగ్స్ ఇచ్చిన తరువాత రిటైర్ అయినారు. they were giving some assignment. దానిలో ఒకరు మాత్రం శంకరయ్య, అనంతపురంలో ఉన్నారు. మిగిలిన ఇద్దరు రిపాట్రియేట్ అయినారు. విశాఖపట్టణంలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్ గురించి అడిగారు. 6 నెలల కోసం వారిని తీసుకున్నారు. అదనంగా కొంత కాలం ఉండడం జరిగింది. దాని మీద నేను చర్య తీసుకోవడం జరిగింది......

మేడమ్ స్పీకర్ః మైసూరారెడ్డిగారూ.......

శ్రీ ఆనం రామనారాయణరెడ్డిః వారికి పోస్టింగ్ లేకుండా అసైన్‌మెంట్ ఎలా ఇస్తారు. వారి గురించి మంత్రిగారు స్పెసిఫిక్‌గా జవాబు చెప్పడం లేదు. ఒకరు పని చేస్తున్నారు. రెండు సంవత్సరాలు అయిన తరువాత వారి గైడ్‌లైన్స్ ప్రకారంగా రిపాట్రియేట్ చేయాలి. ఎందుకు చేయలేదు. స్పెసిఫిక్‌గా చెప్పాలి. అధ్యక్షా, మంత్రిగారితో స్పెసిఫిక్ జవాబు చెప్పించండి. ఎందుకంటే ఇది సివిల్ సప్లయిస్ డిపార్ట్‌మెంట్, ప్రశ్న చాలా ముఖ్యమయినది.

శ్రీ ఆనం వివేకానందరెడ్డిః మేడమ్, నేను యం .ఎల్.ఏ అయిన తరువాత నుండి దాదాపు 98 ప్రశ్నలు పంపించడం జరిగింది. ఆఖరికి ఇది వచ్చింది. ఇది కూడా తీసి వేస్తాను అంటే ఎలా? నా వెనక వారు మాట్లాడుతూ ఉన్నారు. వారికి సమాధానం రావాలి కదా?

ఉ. 8.40

అధ్యక్షా, 1977 నుండి సివిల్ సప్లయిస్ విజిలెన్స్ శాఖ తమకు అనుకూలమైన అధికారులను పెట్టుకొని, అధికార్లకు మౌఖిఖమైన ఆదేశాలిచ్చి దాదాపు 15 కేసులు బుక్ చేసి 10 లక్షల రూపాయల గూడ్స్‌ని సీజ్ చేయాలని టార్గెట్‌గా పెట్టుకొంది. ఇది

మామూలుగా వస్తున్న పద్ధతి. అనుకూలముగా లేని అధికార్లకు విధులు అప్పగించడం లేదు. డి.ఎస్.పి., సి.ఐ. మరియు అడీషనల్ ఎస్.పి. లకు టార్గెట్ ఏమైనా పెట్టారా అని అడిగితే మంత్రిగారు సమాధానము చేపుతు లేదన్నారు. కానీ, మీరు రికార్డులను చూస్తే ఖచ్చితంగా 15 కేసులు బుక్ అవుతున్నాయి. ఆ కేసులను హై కోర్టు కొట్టివేస్తోంది. దీని వల్ల ఎస్టాబ్లిష్మెంట్ ఛార్జీల భారం ప్రభుత్వం పై పడుతోంది. ఫైన్ వేయడం కానీ, ఫైన్ వేస్తే వారు ప్రభుత్వానికి కట్టడం కానీ అవేమీ చేయడం లేదని తెలియజేస్తున్నాను. 1998 లో ఇ.సి. యాక్ట్పై స్టే తెచ్చారు. దీని ప్రకారముగా కొన్ని ఫ్యాక్టరీలకు వెళ్లి తనిఖీ చేయడానికి వీలు లేదు. పప్పు ధాన్యాలు, దాల్ మిల్స్ వారిపైన టార్గెట్ పెట్టుకొని, చిన్న వ్యాపారస్థులైన వీరిపై రెయిడ్స్ చేస్తున్నారు. వీరు దెబ్బతినే పరిస్థితి ఉంది. వీరు కోర్టుకి వెళ్లే పరిస్థితిలో కుడా లేరు. చిన్న వ్యాపారస్థులను ఈ విధంగా పట్టి పీడించడాన్ని ఇకనైనా ఆపాలని కోరుతున్నాను.

డా.ఎన్. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, దీంట్లో టార్గెట్ ఉండదు. ఎక్కడైతే అవినీతి మరియు వాయిలెన్స్ ఆఫ్ ఇ.సి. యాక్ట్ జరుగుతుందో వారిపైన కేసులు పెట్టడం జరుగుతోంది. సుప్రీమ్ కోర్టు ఆర్డర్స్ని పరిగణలోకి తీసుకొని ఇ.సి. యాక్ట్ నుంచి ఆయిల్ తనిఖీ తీసివేశాము. They are not entering into the premises. సర్ప్లస్ రైస్ ప్రొడక్షన్ నేడు ఉంది. దీని గురించి ట్రాన్స్పోర్టుని కూడా ఫ్రీ చేశాము. గతములో లిమిటేషన్స్ ఉండేవి. అవి నేడు ఎత్తివేయడం జరిగింది. అందుకని విజిలెన్స్కి ఎక్కువగా పనిలెదు. కాబట్టి రెండు సంవత్సరాలు దాటిన సి.ఐ. లను,రిపాట్రియేట్ చేయడం జరిగింది కొంత మంది ఎస్. ఐ. లు, కానిస్టేబుల్స్ ఉన్నారు. జనార్ధన్ గారి కేసు తదితర సభ్యులు చెప్పిన అంశాలను అడీషనల్ డి.జి. తో మాట్లాడి సక్రమంగా పనిచేయడానికి అన్ని చర్యలు తీసుకొంటాము.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, ఈ సమస్య ఎంత దారుణంగా ఉందంటే కేవలం ఒక అధికారి తన ఇష్టం వచ్చినట్లు నడుచుకున్నా అడిగే పరిస్థితి లేదనే పరిస్థితి దాపురించిందంటే ఈ ప్రభుత్వంలో పరిపాలన వ్యవస్థ ఎట్లా ఉందో అర్థం చేసుకోవచ్చు. హోం డిపార్ట్మెంటు నుండి విజిలెన్స్ డిపార్ట్మెంట్కి డెప్యుటేషన్పై వెళ్లినప్పుడు విజిలెన్స్ శాఖ వారు జాయిన్ చేసుకోకపోతే కోర్టుకి వెళితే 'బెంచ్ ' అయ్యా ఎన్ని ప్రభుత్వాలు ఉన్నాయని అడ్వకేట్ జనరల్ని అడిగే పరిస్థితి ఉంది. ఈ విషయం మీ దృష్టికి వచ్చిందా? లేదా ? చెప్పాలి. విజిలెన్స్ శాఖలో డెప్యూటేషన్ పై వచ్చినప్పుడు కేవలం రెండు సంవత్సరాలు మాత్రమే పనిచేయాలని జి.ఓ. ఉంది. తరువాత వార్ని పేరంట్ డిపార్ట్మెంట్కి పంపించి వేయాలి. రెండు సంవత్సరాలు దాటిన డి.ఎస్.పి., సి.ఐ. అడీషనల్ ఎస్.పి. లు ఎంత మందిని మీరు అట్టే పెట్టారు. అధికారుల విమ్స్ అండ్ ఫ్యాన్సెస్ ఎట్లా ఉన్నాయో మంత్రి గారి దష్టికి తీసుకురావాలన్న ఉద్దేశ్యముతో ఈ ప్రశ్నను అడగడం జరిగింది. విజిలెన్స్ శాఖ రెవెన్యూ లీకేజస్ని అరికట్టడానికి ఉండగా ఈ డిపార్ట్మెంట్ క్రింద మరో శాఖ ఉండడం అవసరమా ? విజిలెన్స్ డిపార్ట్మెంట్కే అన్ని అధికారాలు ఇచ్చి ఈ శాఖను వైండప్ చేయాలని ఈ శాఖలో పనిచేస్తున్న ఉన్నతాధికారే రికమండ్ చేసిన మాట వాస్తమా ? కాదా ? అన్ని శాఖల విజిలెన్స్ని ఒకే గొడుగు క్రింద తీసుకువస్తామని ముఖ్యమంత్రి గారు అన్నారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ ఉంది కాబట్టి, ఈ డిపార్ట్మెంట్ క్రింద మరో శాఖ ఉండడం అవసరమా ? ఈ శాఖ రోజువారీ కార్యక్రమం ఏమంటే ఫేర్ ప్రైస్ షాప్స్ డీలర్స్ని, రైస్ మిల్లర్లను, కిరోసిన్ డీలర్లను హెరాస్ చేసి కేసులు బుక్ చేస్తామని బెదిరించి ప్రతి నెలా మామూళ్లు వసూలు చేసుకోవడం అని తెలియజేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగులకు ఇస్తున్న జీతమైనా ఒకరోజు ఆలస్యముగా వస్తుందేమో కానీ, వీరిచ్చే మామూళ్లు ఒక రోజు ముందుగానే వెళుతుంటాయి. ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు కాబట్టి ఈ విజిలెన్స్ డిపార్ట్మెంటు అవినీతికి నిలయాలుగా మారుతున్నందున వీటిని ఎత్తివేయడం చేస్తారా ? చెప్పాలి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, మైసూరారెడ్డి గారు చెప్పిన విషయమై ప్రభుత్వం సీరియస్గా ఆలోచిస్తుంది.

శ్రీ ఎన్.వరదరాజుల రెడ్డి (ప్రొద్దుటూరు) :- అన్ని ఆలోచిస్తూనే ఉంటారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- ఏదో అడ్డదిడ్డంగా మాట్లాడితే, రన్నింగ్ కామెంటరీతో ఓట్లు పడతాయని అనుకొంటున్నారు. అది మీరు చూడబోతున్నారు. ఇది శాసనసభ కాబట్టి నేను ఏదైనా మాట్లాడతానని అనుకొంటే టి.వి. ద్వారా ప్రసారమౌతోంది కాబట్టి ప్రజలే నిర్ణయిస్తారు.

అధ్యక్షా, మైసూరారెడ్డి గారు చెప్పిన దాంట్లో వాస్తవం ఉంది. అగ్రికల్చర్ కమాడిటీస్ ఎక్కువగా పండాయి. ఆయిల్, రైస్, పప్పుధాన్యాలు అధికంగా పండడం వల్ల, లేనిపోని ఇబ్బందులు వస్తున్నాయి. ప్రభుత్వం ఆలోచించి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖని స్ట్రెంథెన్ చేసి, ఆల్టర్నేటీవ్‌లు వర్కౌవుట్ చేసి తొందరలో నిర్ణయం తీసుకొంటాము. నిర్ణయం తీసుకొనే ముందు అపోజిషన్ పార్టీల వారితో చర్చించి ఏ విధంగా చేస్తే బాగుంటుందో, అవకతవకలు జరుగకుండా ఉండడానికి ఏమిచేయాలో ఆలోచించి చేస్తామని తెలియజేస్తున్నాను.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, మేము రెండు సంవత్సరాలు దాటిన తరువాత ఉన్న అధికార్ల గురించి ప్రశ్నించాము.

డా.ఎన్. జనార్ధనరెడ్డి :- రెండు సంవత్సరాల పై బడి పనిచేస్తున్న అధికార్లు సి.ఐ., డి.ఎస్.పి., అడీషనల్ ఎస్.పి.లు ఎవరూ లేరు. ఎస్. ఐ.లు 15 మంది, కానిస్టేబుల్స్ 40 మంది మాత్రమే ఉన్నారు. క్రొత్తగా గైడ్‌లైన్స్‌ని ఇష్యూ చేసుకొన్నాము. కౌన్సిలింగ్ కోసం జీ.ఓ. జారీ చేశాము. మెరిట్ ప్రాతిపదికనే పోస్టింగులు ఇవ్వాలని నిర్ణయించాము. ఈనాడు ముఖ్యమంత్రి గారు అపోజిషన్ పార్టీ లీడర్స్‌తో ఈ శాఖ గురించి మాట్లాడతానని అన్నారు కాబట్టి వారడుగుతున్న ప్రశ్నలు ఉత్పన్నము కావని తెలియజేస్తున్నాను.

ఉ.8.50

## రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలలో ప్రధానాధ్యాపకుల ఖాళీల భర్తీ

ప్రశ్న నెం . 52 (1278 )

సర్వశ్రీ జి.బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) , పల్లె. రఘునాథరెడ్డి (నల్లమడ), డి.శివరాం (కందుకూరు) , జి.నగేష్ (భోధ్) , కె.కోటేశ్వరరావు (మధిర) ,ఎన్.స్వామిదాసు (తిరువూరు) , డి. ఉమా మహేశ్వరరావు (నందిగామ) : గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ప్రభుత్వం రాష్ట్రమంతటా డిగ్రీ కళాశాలలో 110 ప్రిన్సిపాళ్ల ఖాళీలను భర్తీ చేయాల్సివున్న విషయం నిజమేనా?

ఆ) ఇన్‌చార్జి ప్రిన్సిపాళ్లతో నిర్వహిస్తున్న కళాశాలలో గత రెండు సంవత్సరాలుగా విద్యా ప్రయోజనాలు దెబ్బతిన్న విషయం కూడా నిజమేనా?

ఇ) అయితే, సదరు పోస్టులను ఇప్పటివరకు భర్తీ చేయకపోవడానికి ల కారణాలేమిటి?

ఉన్నత విద్యాశాఖా మంత్రి (శ్రీ కరణం రామచంద్రరావు ) ః-

అ,ఆ) అవునండీ, నేటి వరకు రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో 176 ప్రిన్సిపాళ్ల పోస్టులకు గాను 143 ప్రిన్సిపాళ్ల పోస్టులు ఖాళీగా వున్నాయి. కళాశాలలలోని అందరి కంటే సీనియరు లెక్చరర్లకు ప్రిన్సిపాలు పోస్టుకు పూర్తి అదనపు చార్జి ఇస్తూ, అదనపు చార్జి ఏర్పాట్లను చేయడం జరిగింది  కళాశాలల విద్యా ప్రయోజనాలకు భంగం కలుగకుండా, కళాశాలలు సాఫీగా పనిచేస్తున్నాయి.

ఇ)1998 లో కొంతమంది లెక్చరర్లు ఆంధ్రప్రదేశ్ పరిపాలక ట్రిబ్యునలుకు వెళ్లారు.  10.6.1987 తేదీగల ఎమ్.ఎస్.నెం.158 జి.ఓ.లో జారీ అయిన నియమాలను పాటించవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ పరిపాలక ట్రిబ్యునల్ ఆదేశాలను జారీ చేసింది.  ఈ ఆదేశాలను సవాలు చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ పరిపాలక ట్రిబ్యునల్, ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులో అనేక ఓ.ఏ.లు, డబ్ల్యు.పి.లు దాఖలయ్యాయి .  తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు ప్రిన్సిపాళ్ల పోస్టులకు ప్రమోషన్లను ఇవ్వరాదని పేర్కొంటూ ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ ఇటీవలే 31.1.2000 తేదీ తాత్కాలిక ఉత్తర్వులను జారీ చేసింది . అందువల్ల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోని ఖాళీగా వున్న ప్రిన్సిపల్స్ పోస్టులను భర్తీ చేయడానికి వీలు పడదు.

శ్రీ జి.బుచ్చయ్యచౌదరి :- అధ్యక్షా, రాష్ట్రంలోని వున్న 176 కళాశాలలో దాదాపు 143 కళాశాలలకు ప్రిన్సిపాల్స్ లేరు. అయితే మంత్రి గారి సమాధానంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్స్‌ను పెట్టాము అన్నారు.  అయితే ఇన్‌చార్జి ప్రిన్సిపాల్స్‌కు అడ్మినిస్ట్రేషన్ గ్రిప్ లేకుండా పోతున్నది. ఇప్పటికీ అక్కడ పోస్టు గ్రాడ్యుయేట్ , నాన్ పోస్టు గ్రాడ్యుయేట్‌లకు మధ్య వున్న విభేదాల వల్ల వారంతా కోర్టులకు వెళ్లిన మాట యథార్థమేనా? యు.జి.సి. వారు గైడ్‌లైన్స్ యిచ్చి, పోస్టు గ్రాడ్యుయేషన్ డిగ్రీ వున్న వారిని మాత్రమే తీసుకోవాలన్న మాట యథార్థమేనా? అలాంటపుడు యు.జి.సి చేసిన నిర్ణయాన్ని అమలు చేయడానికి ఏదైనా చట్టం తెస్తారా? ఈ సందర్భంగా యూనియన్స్ వారిని పిలచి వారి మధ్య వున్న విభేదాలను పరిష్కరించటానికి ఏవైనా చర్యలు తీసుకున్నారా? కోర్టులు ఈ విషయమై దాదాపు సంవత్సరం క్రితం స్టే యివ్వడం జరిగింది. దానిని వెకేట్ చేయించుటకు మీరు ఏమైనా కార్యాచరణ చర్యలు తీసుకున్నారా?  ఎప్పటిలోగా ఈ సమస్యను పరిష్కరించి, ప్రిన్సిపాల్స్‌ను నియమించి అడ్మినిస్ట్రేటర్స్‌ని అదుపులోకి తెస్తారో తెలియ జేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు :- అధ్యక్షా, 1962 సర్వీసు రూల్స్ ప్రకారం సీనియారిటీ ప్రకారం ప్రమోషన్స్ యివ్వాలి. దాని తదుపరి 10.6.87 న చేయబడిన జి.ఓ. 158  ఇష్యూ చేయబడింది. దానిలో ఎకడమిక్ ఎక్స్‌లెన్స్ తోబాటుగా ఎమ్.ఫిల్ డిగ్రీకి, పి.హెచ్‌డికి ప్రిఫరెన్స్ యివ్వాలని ప్రభుత్వ ఆదేశాలు వున్నాయి. అయినప్పటికీ, 31.7.1998 వరకు సీనియారిటీ ప్రకారమే అందరికీ ప్రమోషన్స్ యివ్వటం జరిగింది.  1987 తరువాత 1976లో యు.జి.సి. గైడ్‌లైన్స్ ఇష్యూ చేయటం జరిగింది. ప్రిన్సిపల్స్‌కు ప్రమోషన్ ఛానల్ లేదు. రిక్రూట్‌మెంట్ డైరెక్ట్‌గా తీసుకోవాలనే సూచనలు వున్నాయి. అందువల్ల ఆ అసోసియేషన్స్ వాళ్లు ప్రిన్సిపల్స్‌కు ఛానల్ కావాలంటూ,కోర్టుకు , ట్రిబ్యునల్‌కు పోవట జరిగింది. ట్రిబ్యునల్ వారు 158 వ జి.ఓ. ప్రకారం పర్మిషను యివ్వాలని ఆదేశించటం జరిగింది. దీని మీద అగ్రీవ్ అయిన కొందరు హైకోర్టుకు పోయారు. హైకోర్టు వారు తాత్కాలికంగా ' స్టే'ని 4.1.2000 నాడు యిచ్చారు. దాని తరువాత దానిని absolute చేస్తూ, 31.1.2000 నాడు ఫర్దర్‌గా ప్రభుత్వం అప్పాయింట్ చేయకూడదని , until judgment is given అనే డైరెక్షను యిచ్చారు.  1998 నుంచి ప్రభుత్వం పోస్టులు భర్తీ చేయడం లేదు. ఈ స్టే యిచ్చారు కాబట్టి, ప్రిన్సిపల్స్ లేకపోతే యిబ్బందులు పడవలసి వస్తుంది,కనుక ఈ 'స్టే'ను వెకేట్ చేయమని, ప్రభుత్వం తరఫున వెకేషన్ పిటిషన్‌ను ' హైకోర్టులో' వేయడం జరిగింది. అదే కాకుండా , వారిని పిలిచి అవుట్ ఆఫ్‌ది కోర్టు వాళ్లు కేసుని విత్ డ్రా చేసుకోమని , ప్రమోషన్స్ తొందరగా యిస్తామని అన్నాము.  యు.జి.సి గైడ్‌లైన్స్ వున్నాయి. కాబట్టి కొత్త రూల్స్ యివ్వవలసిన అవసరం వుంది. రూల్స్ సిద్ధం చేశారు. ' out of the court settlement ' కోసం 'యూనియన్ 'వారిని 10 పర్యాయాలు పిలిపించి మాట్లాడం జరిగింది. అయినా ఆ కేసులను వారు 'విత్ డ్రా 'చేసుకోవడానికి సిద్ధంగా లేరు.  అందువల్ల ప్రభుత్వం ఈ యు.జి.సి గైడ్‌లైన్స్ ప్రకారం కొత్త రూల్స్ ఫ్రేం చేస్తున్నది.  త్వరలోనే ఆ రూల్స్‌ని ఇష్యూచేసి దాని ప్రకారం చేయాలని, అర్హులైన వారికి ప్రమోషన్ యిచ్చి, వేకెన్సీస్‌ను ఫిలప్ చేయాలనుకుంటున్నాము.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి ః– మేడమ్ స్పీకర్ 1976 సంవత్సరంలో లెక్చరర్స్, అసిస్టెంట్ లెక్చరర్స్,ట్యూటర్స్ , డెమానిస్ట్రేటర్లు, జూనియర్ లెక్చరర్స్ అన్ని కేడర్లను కలిపి ఒకే కేడర్ లెక్చరర్స్‌గా తీసుకు వచ్చిన మాట వాస్తమా? అప్పటి నుంచి యిప్పటి వరకు దాదాపు 25 సంవత్సరాలుగా ఇన్‌టిగ్రేటెడ్ సీనియారిటీ లిస్ట్ వాళ్లు చేయక పోవడం వాస్తవమా? అదేవిధంగా కరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ క్రింద 6 సంవత్సరాలు పూర్తిచేసిన వారికి సీనియర్ స్కేలు , 11 సంవత్సరాలు పూర్తి చేసిన వారికి సెలక్షన్ గ్రేడు స్కేలు అమలు చేయాలన్న ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా వుందా? జి.సి.టి.ఎ. వాళ్లు క్వాలిఫికేషన్ ఆధారంగా కాకుండా సీనియారిటీని ఆధారం చేసుకుని చేయమని అడుగుతున్నారు. అంటే, జి.సి.టి.ఎ. లేకుండా గెజిటెడ్ లెక్చరర్స్ మాత్రమే సీనియారిటీ లేకుండా పి.హెచ్.డిలను తీసుకోవాలనే ప్రతిపాదన చేశారు. ప్రభుత్వం ఏ నిర్ణయానికి కట్టుబడి వుంటుందో చెప్పవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

డా.డి .శివరాం ః– మేడమ్, ప్రిన్సిపాల్స్‌ను రెగ్యులర్‌గా అప్పాయింట్‌మెంట్ చేయనందువల్ల కాలేజీ అడ్మినిస్ట్రేషన్, విద్యార్థుల బాగోగులు పూర్తి స్థాయి దెబ్బతిన్న విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా? దృష్టాంతం తీసుకున్నట్లయితే , ' కందుకూరులో రెండు గవర్నమెంటు కాలేజీలు వున్నాయి. ఒకటి డిగ్రీ కళాశాల,రెండవది జూనియర్ కళాశాల. వాటికి రమారమి 10 సంవత్సరాల నుంచి రెగ్యులర్ ప్రిన్సిపాల్స్ లేరు. 1998 నుంచి ఈ ప్రాబ్లెం వచ్చిందని , అంతకు ముందు లేదని మంత్రిగారు చెప్పారు. కానీ 10 ఏళ్ల నుంచి ప్రిన్సిపాల్స్ లేరు. అక్కడ డబ్బు వున్నప్పటికీ , కాలేజీ ఫంక్షన్స్ గానీ, యాన్యుయల్ డే గానీ చేసుకునేందుకు గాను ఇన్‌చార్జి ప్రిన్సిపల్ డబ్బు ఖర్చు పెట్టలేని స్థితి వుంది. ఎందుకంటే వారికి డబ్బు డ్రా చేసే అధికారం లేదు. ఈ విషయాలు తమకు తెలియనివి కావు. నిజానికి ఇనిస్టిట్యూషన్ బాగోగులన్నీ హెడ్ అఫ్ ది ఇన్‌స్టిట్యూషన్ మీద ఆధారపడి వుంటాయి. ఇన్‌చార్జి ప్రిన్సిపల్స్‌ని పెట్టినట్లయితే వారు సరైన దృష్టిని కేంద్రీకరించలేరు. అందరూ కోర్టు కేసులు అవీ , అదీ యిదీ అని చెపుతున్నారు. దీని మీద బాధ్యత తీసుకుని కేసులను విత్ డ్రా చేయించడమో ఏదో చేయక పోయినట్లయితే, ఆ కాలేజీలు 20 సంవత్సరాలు రన్ అయినా యిలాగే రన్ అవుతాయి తప్ప, ఎటువంటి ప్రయోజనం వుండదు. కాలేజ్ వ్యవస్థ పూర్తిగా నాశనం అయ్యే పరిస్థితి వుంది. కాబట్టి మంత్రి గారు తగు చర్యలు తీసుకుంటారా అని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ జి.నగేష్ ః– అధ్యక్షా, ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరులో ప్రత్యేకంగా గిరిజనుల కోసం డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అయితే ఇప్పుడు ప్రిన్సిపాల్స్ లేకపోవడం వల్ల కళాశాలలు పనిచేయక పోవడమే కాకుండా , ఉట్నూరులో పని చేస్తున్న కళాశాలలో ప్రిన్సిపాల్‌తో బాటు లెక్చరర్స్ కూడా లేకపోవడం వల్ల , ప్రతి సారీ దానిని షిఫ్ట్ చేయాలా, లేక ఎత్తివేయాలా అని యాజమాన్యం ఆలోచిస్తున్న విషయం తమకు తెలుసు. తమరు మినిష్టరుగా వున్నప్పుడు 2, 3 సార్లు కళాశాల గూర్చి తమ వద్దకు రావడం, తాము కళాశాలను అక్కడే పెట్టడం జరిగింది. అయితే అక్కడ ప్రిన్సిపాల్స్‌తో బాటు లెక్చరర్స్‌ని కూడా పోస్టుచేసి, విద్యార్థులకు కాలేజీని అక్కడే వుంచేట్లుగా చేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.కోటేశ్వరరావు ః– అధ్యక్షా, 4,5 సంవత్సరాలుగా ఈ ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ పోస్టులు భర్తీ చేయక పోవడం చాలా దురదృష్టం . ఈనాడు విద్యారంగం చాలా కాంపిటీటీవ్‌గా నడుస్తున్నది. ఈ విద్యారంగాన్ని ఎలాగైనా ప్రభుత్వం సబ్‌జుడిస్ అయినా ప్రభుత్వం తరఫున ఈ మాటర్ విషయమై తగు చర్యలు తీసుకుని , వాటిని వేగవంతంచేసి , విషయాన్ని సెటిల్ చేయాలి. అందుకు యూనియన్‌ను పిలిపించి అసోసియేషన్స్‌ను పిలిపించి, వారిద్దరిని కూర్చోబెట్టి సామరస్య పూర్వకంగా సమస్యను పరిష్కరించ వలసి వుంది. కోర్టుల విషయాలు యింకా స్పీడీగా సెటిల్ కావడానికిగాను ప్రత్యేకంగా చర్యలు తీసుకోవడం ద్వారా సమస్యలను పరిష్కరించవలసిన అవసరం ఎంతైనా వుంది. ఈనాడు విద్యలో అనేక కొత్త కోర్సులు వస్తున్నాయి. అవి చాలా కాంపిటీటీవ్‌గా వున్నాయి. కళాశాలలో పోస్టులు చాలా ఖాళీగా వున్నాయి. దయచేసి ప్రభుత్వం వెంటనే

డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్ పోస్టులతో బాటు లెక్చరర్స్ పోస్టులను కూడా భర్తీ చేసేందుకు తగు చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడకశిర) :- మేడమ్ , ప్రభుత్వం పని తీరు చూస్తూ వుంటే ఒక ప్రక్క143 డిగ్రీ కాలేజీలకు ఇన్‌చార్జి ప్రిన్సిపల్స్, టీచర్స్ ఇన్‌చార్జి, నియోజక వర్గాలకు ఇన్‌చార్జి, జిల్లాలకు ఇన్‌చార్జి, చివరకు డి.ఐ.జి పోస్టులు కూడా ఇన్‌చార్జిలే వున్నారు. అలాగే ఆర్ అండ్ బి లో ఎస్.ఇ.లు ఇన్‌చార్జిలు, అన్నిజిల్లాలకు ఇన్‌చార్జిలు వున్నారు.
ఉ.9.00

అన్ని డిపార్టుమెంటులలో ఇన్‌చార్జీలు అయిపోతున్నారు. ఈ ప్రభుత్వం మంచి పరిపాలన ఇవ్వాలని అనుకొంటున్నారు అది ఇవ్వలేకపోతున్నారు. ఇది మంచిది కాదు. ఈ ఇన్‌చార్జీల వ్యవస్థను ఆపుచేయండి. ముఖ్యమంత్రిగారు తప్పితే అన్నీ ఇన్‌చార్జీలే, దీనికి కార్యాచరణ తీసుకోండి. For your information, in more than 50% of the administrative posts in the Government, there are only incharge persons. ఇది మంచిది కాదు.

శ్రీగద్దె బాబురావు (చీపురుపల్లి) : అధ్యక్షా, రెండు యూనియన్నువల్ల జాప్యం అవుతుందని మంత్రిగారి సమాధానంవల్ల తెలుస్తుంది. ఒక యూనియన్ వాళ్లు సీనియారిటీ అంటున్నారు. మరొక యూనియన్ వాళ్లు క్వాలిఫికేషన్ అంటే పిహెచ్.డి. అంటున్నారు. రెండు యూనియన్నుతో మాట్లాడి పిహెచ్.డి.ని సడలించి సీనియారిటీ తీసుకుంటారా? వాళ్లు ట్రి బ్యునల్‌కు వెళ్లారు, హైకోర్టుకు వెళ్లారు. త్వరితిగతిని జడ్జిమెంటు వచ్చే దానికోసం శాఖా పరమైన చర్యలు ఎన్నిసార్లు తీసుకున్నారు. స్టే వేకెట్ చేయించడానికి ఏమి చర్యలు తీసుకున్నారు?

శ్రీ కరణం రామచంద్రరావు:అధ్యక్షా, 1-4-76న ట్యూటర్సు, డిమాన్ స్ట్రేటర్సు అందరును కలిపి లెక్చరర్ పోస్టులకు అడ్వర్‌టైజ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. అక్కడ నుంచి కామన్ సీనియారిటీ లిస్టు సిద్ధం చేయడం జరిగింది. లిస్టు సిద్ధంగా లేదు అనడం సరైనది కాదు. 1-4-96 నుంచి వివిధ రకాల పోస్టులు అన్నీ తీసివేసి లెక్చరర్సుగా కామన్ సీనియారిటీ లిస్టు ఏర్పాటు చేయడం జరిగింది. కెరీర్ అడ్వాన్సుమెంటు స్కీమ్ గురించి అడిగారు. దానికి వేరే ప్రశ్నవేస్తే వివరంగా చెబుతాను. మిగతా గౌరవ సభ్యులందరూ ఇన్‌చార్జీలు ఉండడంవల్ల ఇబ్బందులు వస్తున్నాయి ప్రిన్సిపాల్స్‌ను భర్తీ చేయాలని అన్నారు. ప్రభుత్వం కూడా అదే ఆలోచనలో ఉన్నది. అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌లో మనం జాప్యం చేయడం, దాని తరువాత హైకోర్టు స్టే ఇవ్వడం కొత్తగా యు.జి.సి. గైడ్ లైన్సు రావడం, వివిధ కారణాలవల్ల కొన్ని ఇబ్బందులవల్ల ప్రభుత్వం భర్తీ చేయలేదు. ప్రిన్సిపాల్సును త్వరగా భర్తీ చేయాలనేదే ప్రభుత్వంయొక్క ఆలోచన. జి.పి.గారికి చెప్పి హైకోర్టులో స్టే వేకేట్ చేయడానికి ఇప్పటికే కావలసిన పిటీషన్ వేశాము. త్వరగా వెకేట్ చేయించడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. ఔట్‌సైడ్ వారి అందరితో మాట్లాడి విత్‌డ్రా చేయించడానికి ప్రయత్నం చేస్తు న్నాము. మీన్‌వైల్ కొత్తగా యు.జి.సి.గైడ్‌లైన్సు రావడంవల్ల కొత్తగా రూల్సు ఫ్రేమ్ చేశాము. రూల్సు అన్ని పరిశీలించి నిర్ణయం తీసుకొని కోర్టు ఆమోదాన్ని పొంది స్టే వెకేట్ చేయించి త్వరగా అందరికి ప్రమోషన్ ఇవ్వాలని ప్రభుత్వం యొక్క ఆలోచన, వీలైనంత త్వరలో పూర్తి చేస్తాము. ఈ లెక్చరర్సు విషయంలో ఈసారి ఖాళీలు అంటూ లేసేలేవు. మొత్తం డిగ్రీ కళాశాలల్లో 800 పైచిలుకు రెగ్యులర్ లెక్చరర్సు, కాంట్రాక్ట్ బేసెస్‌లో భర్తీ చేయడం జరిగింది. లెక్చరర్సు లేరు అనే మాట సరైనది కాదు. డా. శివరామ్‌గారు స్పెసిఫిక్ డిగ్రీ, జూనియర్ కళాశాల గురించి చెప్పారు. అది నేను స్పెసిఫిక్‌గా ఎందువల్ల జరిగినదో వారికి తెలియచేస్తాను. బిల్డింగ్ విషయంలో ప్రభుత్వ పరంగా కావలసిన చర్యలు తీసుకుంటాము. భవన సముదాయం కట్టించడానికి ఏర్పాట్లు చేస్తున్నాము.

## ఇంజనీరింగ్ కాళాశాలలలో క్రీడాకారులకు ప్రవేశం

ప్రశ్న నెం . 53 (1643-డి.)

సర్వశ్రీ నోముల నరసింహయ్య (నకిరెకల్) , ఎస్.రాజయ్య (భద్రాచలం) : గౌరవనీయులైన సాంకేతిక విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేసారా?

అ. జాతీయస్థాయిలో ఆడిన ఆటగాళ్లు, ఉన్నత విద్యాశాఖ జారీచేసిన 26-8-1993 తేదీ గల ఎంఎస్‌నెం .195 జి.ఓ. ప్రకారం, స్పోర్ట్సు కోటా క్రింద ఇందనీరింగ్ కళాశాల లలోప్రవేశం పొందడానికి అర్హత కలిగివున్న విషయం నిజమేనా.,

ఆ. ఉన్నత విద్యాశాఖ పైన పేర్కొన్న జి.ఓ మార్పుచేసి, జాతీయ స్థాయిలో ఆడి, మొదటి, రెండు, మూడవ స్థానాలను పొందిన ఆటగాళ్లు మాత్రమే స్పోర్ట్సు కోటా క్రింద ఇంజనీరింగు కళాశాలలలో ప్రవేశం పొందడానికి అర్హులని నిబంధిస్తూ, 15-7-2000 తేదీగల ఎంఎస్.నెం .103 జి.ఓను జారీచేసినందున సదరు స్పోర్ట్సుకోటా ఖాళీగా వుండిపోతున్న విషయం కూడా నిజమేనా,

ఇ. ఎంఎస్.నెం .103 జి.ఓను రద్దుచేసి, ఎంఎస్.నెం .195 జి.ఓను పునరుద్దరించడానికి ప్రభుత్వం చర్యలను తీసుకుంటుందా?

సాంకేతిక విద్యాశాఖ మంత్రి (శ్రీ ఎ.రాజేంద్రప్రసాద్)

అ. అవునండి.

ఆ. అండ్ సి.: జి.ఒ. 103 జారీ చేసిన తరువాత స్పోర్ట్సు అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సిఫార్సుల మేరకు మరియు క్రీడా సంఘాల విజ్ఞాపల మేరకు కొన్ని క్రీడలను , సీనియర్ నేషనల్ చాంపియన్‌షిప్‌లో పాల్గొన్న పురుషులు, స్త్రీలు, బాలురు, బాలికలు క్రీడలు కోటా క్రింద ఇంజనీరింగ్ కళాశాలలలో ప్రవేశానికి అర్హత ఎమెండుమెంటు తీసుకురావడం అయినది. ఈ సందర్భంలో జి.ఒ.ఎం .ఎస్.నెం .103 సవాలు చేస్తూ కొంతమంది హైకోర్టులో రిట్ పిటీషన్ వేయడం జరిగింది. దీనిని హైకోర్టు జి.ఎం ఎస్‌నెం 103 అప్‌హెల్డ్ చేస్తూ రిట్ పిటీషన్ కొట్టివేయడం జరిగింది. హైకోర్టు తీర్పు వెలవడిన తరువాత స్పోర్ట్సు, గేమ్సు కోటా క్రింద కేటాయించబడిన ఇంజనీరింగ్ సీట్సు భర్తీ నిమిత్తం కౌన్సిలింగ్ కూడా చేయడం జరిగింది. ఇప్పుడు 196 దరఖాస్తులు రావడం జరిగింది. స్పోర్ట్సు అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ తనిఖీ నిమిత్తం వీటిని పంపడం జరిగింది. సర్టిఫికేట్లు సక్రమంగా వున్నాయని శాప్ కనుగొన్న 85 మంది విద్యార్థులలో69 మంది విద్యార్థులు ప్రవేశాన్ని పొందారు. మిగతా 81 మంది విద్యార్థుల సర్టిఫికేట్లు సక్రమంగా లేవని శాప్ చెప్పడం జరిగింది. ఈ సందర్భంలో మరల హైకోర్టులో సింగిల్ జడ్జిని క్వొశ్చన్ చేస్తూ రిట్ అపీలు వేయడం జరిగింది.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, స్పోర్ట్సుకు సంబంధించి అటువంటి మొదటి, రెండు, మూడు, బహుమతులు గెల్చుకున్న వాళ్లకి భర్తీ చేయడంవల్ల కొంతమంది అన్యాయం అయ్యారు. ఇంకా 79 సీట్లు ఖాళీగా ఉన్నాయి . ఆ సమాచారం అర్థం అవుతుంది. వీటిని దాదాపు అకడమిక్ ఇయర్లో సగానికి వచ్చాము . వీటిని భర్తీ చేస్తారా? చేయరా?
అసలు క్రీడలకు సంబంధించినంతవరకు మన వైపు నుంచి కానియండీ ఇతరత్రా ప్రోత్సాహమే తక్కువ. మొదటి, 2,3, స్థానాలు మనకు ఉండీవి చాలా తక్కువ. రియల్ పార్టిసిపేట్సు ఎంతమంది ఉంటున్నారు. కన్సొలేషన్ బహుమతి తీసుకున్న వాళ్లు ఉంటారు. అనేక రకాలుగా ప్రాధాన్యత కల్గిన క్రీడలు ఉంటాయి. వాళ్లను కూడా భర్తీ చేయకుండా ఉన్నటువంటి పరిస్థితులవల్ల క్రీడాకారులకు పార్టీస్పేట్ చేసే వాళ్లకి అన్యాయం జరుగుతోంది. అంతే కాకుండా వాటిని భర్తీ చేయడానికి

ఏమైన చర్యలు తీసుకుంటున్నారా? దగ్గరగా కట్టివేసి దూరంగా మేత వేసినట్లుగా ఉన్నది. కాంశ్య పథకం వస్తే మనం ఎంతో గర్వంగా చెప్పుకున్నాము వీళ్లకు తగిన ప్రోత్సాహం లేకపోవడం వల్ల అన్యాయం జరుగుతోంది. దీనికోసం తగిన చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను. ఈ మిగిలిన సీట్లు భర్తీ చేస్తారా? లేదా? మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎ. రాజేంద్రప్రసాద్: అధ్యక్షా, ఈ మ్యాటర్ హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నది. మ్యాటరీ ఈజ్ సబ్ జుడిస్.

శ్రీ జి. అప్పలసూర్యనారాయణ (శ్రీకాకుళం) : అధ్యక్షా, ఇప్పుడు జి.ఒ. కరెక్టు, జి.ఒ. క్వొశ్చన్‌లో అప్‌హెల్డు చేశారు. ప్రభుత్వం సూమోటో గ్రేడేషన్ ఫిక్సు చేసి సీట్లను సూ మోటోగా చేయవచ్చుకదా అని నా తాలుకా అభిప్రాయం . ఈ నాడు స్పోర్ట్సు గురించి ముఖ్యమంత్రిగారు 37 కోట్ల రూపాయలు ఇస్తున్నారు. అటువంటి పరిస్థితులలో గ్రేడేషన్‌లో మార్క్సు రాకపోయినా సీట్సు ఇవ్వకూడదని ఎక్కడాలేదు. అందుకోసం అప్‌హెల్డు చేస్తుంది అయినప్పటికి కూడా ఈ ప్రభుత్వం సూమోటో మేము గ్రేడేషన్ ఫిక్సు చేస్తున్నాము ఎక్కడైనాసరే తక్కువ మార్కులు వచ్చిన వాళ్లకు కూడా ఇస్తాము అన్న ప్రభుత్వం ఏమాత్రం ఇంటర్‌ఫియర్ కాదు అని నా తాలుకా అభిప్రాయం . ఆ డైరక్షన్‌లో ప్రభుత్వం ఏమైనా పరిశీలన చేద్దామని అనుకుంటున్నారా? దీని విషయంలో ముఖ్యమంత్రిగారుం స్పందిస్తే బాగుంటుందని నా తాలుకా అభిప్రాయం .

ఉ.9.10

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్) : మేడమ్ స్పీకర్, మంత్రిగారు మాట్లాడుతూ హైకోర్ట్‌లో కేసు పెండింగ్‌లో ఉంది కాబట్టి ఇక్కడ చర్చిస్తే సబ్‌జుడిస్ అవుతుందని అన్నారు. ఈ ప్రశ్న వేసినప్పుడే ఆ విషయం సభ్యుని దృష్టికి తీసుకువచ్చినట్లయితే ఆ సమస్య ఉత్పన్నమయ్యేది కాదు. ముఖ్యమంత్రిగారు, స్పోర్ట్స్ మంత్రిగారు ఎన్నో సందర్భాలలో మన రాష్ట్రంలో ఉన్నటువంటి క్రీడాకారుల అభివృద్ధి కొరకు ఎంతైనా డబ్బు ఖర్చుచేస్తామని చెప్పారు. కాని మన రాష్ట్రాన్ని నేషనల్ లెవెల్లో, ఇంటర్నేషనల్ లెవెల్లో రిప్రజెంట్ చేసినవారికి కనీసం మనం ఇక్కడ ఇవ్వవలసిన సదుపాయాలు ఇవ్వలేకపోతున్నాము. ఇంజనీరింగ్ కళాశాలలు, వేరే ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో వారికి రావలసిన అవకాశాలు రావటంలేదు. ఇప్పటివరకు మీరు ఎన్ని బోగస్ క్రీడాకారుల సర్టిఫికెట్స్ ఐడెంటిఫై చేశారని అడుగుతున్నాను. బోగస్‌వారిని తీసుకున్నందువల్ల నిజమైన క్రీడాకారులకు ఇన్‌స్టిట్యూషన్స్‌లో అడ్మిషన్స్ దొరకటంలేదు. బోగస్ సర్టిఫికెట్స్ ఉన్నాయని స్పోర్ట్స్ అథారిటీవారు ఎప్పటినుండో చెబుతూ వస్తున్నారు. ముఖ్యమంత్రిగారు ఇక్కడే ఉన్నారు. Chief Minister is keenly interested in promoting sports men and women. ఈ సంవత్సరంలో ఎంతమంది క్రీడాకారులను మీరు ప్రమోట్ చేయదలచుకున్నారు? ఎంత డబ్బు కేటాయించారు? ఎంతమంది క్రీడాకారులకు హాస్టల్ ఫెసిలిటి ఇస్తున్నారు? వారికి సదుపాయాలు కల్పించటానికి ఎంత ఖర్చుచేస్తున్నారు?

మేడమ్ స్పీకర్: ఈ వివరాలన్నీ కావాలంటే స్పోర్ట్స్ డిమాండ్స్ వచ్చినప్పుడు అడగండి.

శ్రీ ఎ. రాజేంద్రప్రసాద్: గౌరవసభ్యులు అప్పల సూర్యనారాయణగారు ఒక సమస్యను ప్రస్తావించారు. మేటర్ కోర్టులో ఉంది కాబట్టి, ఏమైనా మాట్లాడితే సబ్‌జుడిస్ అవుతుంది కాబట్టి, మనం ఇక్కడ ఏరకంగానూ మాట్లాడటానికి అవకాశం లేదు. వారు మానవతాదృక్పథంతో అడిగారు కాబట్టి కోర్టులో ఇది క్లియర్ అయిన తరువాత పరిశీలించగలమని చెబుతున్నాను.

## సాగునీటి డ్యామ్‌లకు డ్యామ్ సేఫ్టీ ప్యానల్

ప్రశ్న నెం.54 (1347)

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి (బాల్కొండ) : గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగునీటిశాఖా మంత్రిగారూ దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) భారీ సాగునీటి డ్యాములకోసం డ్యాము సేఫ్టీ ప్యానల్ కొన్ని భద్రతా చర్యలను సూచించిన విషయం వాస్తవమేనా?

ఆ) అజాగ్రత్త మూలంగా కూడా కొన్ని డ్యాములకు నష్టాలు వాటిల్లే ప్రమాదం ఏదైనా ఉన్నదా?

ఇ) అయితే, అట్టి డ్యాముల జాబితా డ్యాములు భద్రంగా ఉండేటట్లు చూసేందుకుగాను అవసరం కాగల నిధుల పరిమాణం ఎంత?

భారీ, మధ్యతరహా సాగునీటిశాఖా మంత్రి ( శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు):

అ) అవునండీ.

ఆ) లేదండీ.

ఇ) అజాగ్రత్త మూలంగా డ్యాములకు ఎట్టి నష్టం వాటిల్లలేదు. అయితే, శ్రీశైలం డ్యామును పటిష్ఠవంతం చేయడానికి, డ్యాముదిగువ ప్రవాహపు ప్లంజ్ పూల్ సంరక్షణకు ప్రభుత్వం దృష్టిని కేంద్రీకరిస్తుంది. డి.ఎస్.ఆర్.పి. ప్రతిపాదనలను అనుసరించి శ్రీరామ్‌సాగర్ దిగువ ప్రవాహం, లోయర్ మానేరు డ్యాములకు సుమారు రూ.18.47 కోట్లు ఖర్చుకాగల ఎ.పి.-3 క్రింద సంరక్షణ ఏర్పాట్లను చేపట్టాలని ఉద్దేశించడమయినది. వీటికి టెండర్లను పలవడం జరిగింది. ప్రకాశం బ్యారేజ్‌కి సంబంధించి కొన్ని ఇతర సంరక్షణ పనులు కూడా అమలులో ఉన్నాయి.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి: అధ్యక్షా, కొన్ని వేల కోట్లు ఖర్చుపెట్టి ఈ మేజర్ ఇరిగేషన్ డ్యామ్స్ మనం రాష్ట్రంలో నిర్మించుకున్న తరువాత ఈ రోజు ప్రధానమైన సమస్యలైన డ్యామ్స్ inadequate maintenance, సరైన నిధులు ఆ ప్రాజెక్ట్‌ల మెయింటెనెన్స్‌కు ఇవ్వలేని పరిస్థితులవల్ల, సరైన ప్లానింగ్ ప్లానింగ్ లేకపోవటంవల్ల ఈ డ్యామ్స్ అన్నింటికీ ప్రమాదం పొంచి ఉన్న మాట వాస్తవమేనా? ఈ రోజు మినిష్టర్‌గారు శ్రీశైలం ప్లంజ్ పూల్ డౌన్ స్ట్రీమ్ రిపెయిర్స్ విషయంగురించి చెప్పారు. గతంలో కూడా సేఫ్టీ ప్యానల్ సూచనలు ఇంప్లిమెంట్ చేయని కారణంగా, adequate precautions తీసుకోని కారణంగా పవర్ ప్లాంట్ సబ్‌మెర్జ్ అయినది. శ్రీశైలం డ్యామ్‌కు కూడా అటువంటి ప్రమాదకరమైన పరిస్థితి వచ్చే ప్రమాదం ఉన్నది. అసలు ప్లంజ్ పూల్ డౌన్ స్ట్రీమ్ మెయింటెనెన్స్‌కు మీరు కేటాయించిన నిధులు ఎన్ని? వాటిని ఎప్పటిలోగా దీనిని పూర్తిచేస్తారు? ఎస్.ఆర్.ఎస్.పి. ప్రాజెక్ట్ అప్‌లిఫ్ట్ ప్రెజర్‌ను కంట్రోల్ చేయటానికి మీరు చర్యలు తీసుకుంటున్నారు. అక్కడ ఉన్న అప్రాన్‌ను strengthen చేయటం అవసరం. దానికొరకు మీరు కేటాయించిన నిధులు ఎన్ని? దీనిని ఎప్పటిలోగా పూర్తిచేస్తారు? డ్యామ్ సేఫ్టీ ప్యానల్ రిపోర్ట్ గురించి చెప్పారు. ఈ ప్యానల్‌ను ఎవరు నియమించారు? అందులో సభ్యులు ఎవరు? వారు ఇచ్చిన నివేదికను ఈ హౌస్‌లో పెడతారా? రాబోయే రోజుల్లో ఆ డ్యామ్ సేఫ్టీ ప్యానల్ ఇచ్చిన రిపోర్ట్‌ను పరిశీలించటానికి మీరు ఏదైనా ఒక కమిటీని ఏర్పాటుచేస్తారా? ఈనాడు ఎస్.ఆర్.ఎస్.పి. వంటి మేజర్ కెనాల్స్‌కు బ్రీచస్ ఏర్పడితే అక్కడ రైతులే స్వయంగా రిపెయిర్స్ చేసుకుంటున్నారు. ప్రభుత్వం తరఫున, డిపార్ట్‌మెంట్ తరఫున వాటికి సరైన మెయింటెనెన్స్ లేదు. అందువల్ల ఆయా ప్రాంతాల్లో ఉండే రైతులు ఇబ్బందులుపడుతున్నారు. వీటిని నివారించటానికి మీరు తీసుకుంటున్న చర్యలు ఏమిటి? డ్యామ్‌లలో సిల్ట్ పెరిగిపోవటంవల్ల స్టోరేజ్ కెపాసిటీ తగ్గిపోతున్నది. స్టోరేజ్ కెపాసిటి ఎంత ఆశించారో అంత మెయింటైన్ చేయటానికి మీరేమి చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు: అధ్యక్షా, గౌరవసభ్యులకు మీ ద్వారా తెలియచేసేదేమంటే అన్ని ప్రాజెక్ట్‌లకు ప్రత్యేకంగా ఈనాడు ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ క్రింద నిధులు కేటాయిస్తున్నాము. 5, 6 సంవత్సరాల క్రిందట ఇటువంటి ప్రొవిజన్ లేదు. గతంలో వచ్చిన డబ్బు అంతా జీతాలకే సరిపోయేది. ఈనాడు ప్రభుత్వం ప్రత్యేకంగా ఇటువంటి చర్య తీసుకోవటంవలన డ్యామ్స్‌వద్ద, మెయిన్ కెనాల్స్ వద్ద ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్‌కు ఇబ్బందులులేని పరిస్థితులు ఏర్పడ్డాయి. డ్యామ్స్ సేఫ్టీ గురించి ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటోంది. మేజర్, మీడియమ్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లకు సంబంధించి 6 టీమ్స్ వేయటం జరిగింది. ప్రతి ప్రాజెక్ట్‌లో ప్రైమరి ఇన్‌స్పెక్షన్ చేసి ఎక్కడ ఏ ఇబ్బందులు ఉన్నాయో తెలుసుకుంటున్నాము. అదికాకుండా డ్యామ్ సేఫ్టీ కోసం ఒక కమిటీని కూడా వేయటం జరిగింది. ఈ కమిటీలో ప్రత్యేకించి చాలా సీనియర్ మెంబర్స్‌ను వేయటం జరిగింది. దీనికి డాక్టర్ వై.కె. మూర్తిని ఛైర్మన్‌గా నియమించాము. గతంలో వారు సి.డబ్ల్యు.సి.కి ఛైర్మన్‌గా ఉన్నారు. ప్రియతమ్‌సింగ్, ఎన్.కె. శర్మ, రమణస్వామి, ప్రకాష్, సి.హెచ్. చలపతిరావువంటి సీనియర్ సభ్యులు ఇందులో ఉన్నారు. వారు ఇచ్చిన సూచనలకు అనుగుణంగా మేజర్ ప్రాజెక్ట్‌లలో చర్యలు తీసుకుంటాము. గౌరవసభ్యులు సూచించిన ఎస్.ఆర్.ఎస్.పి. విషయంలో కూడా కమిటి చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకుంటాము. దీని క్రింద రూ.12.60 కోట్ల విలువగల పనులు చేపడుతున్నాము. టెండర్స్ పిలిచాము. వరల్డ్‌బ్యాంక్ అప్రూవల్ కొరకు పంపించటం జరిగింది. త్వరలో వారినుండి కూడా క్లియరెన్స్ వస్తుంది. అదేవిధంగా ప్లంజ్ పూల్‌వద్ద కూడా అన్ని చర్యలు తీసుకుంటున్నాము. శ్రీశైలం విషయం గురించి వారు ప్రస్తావించారు. గతంలో జరిగిన పవర్‌ప్లాంట్ సబ్‌మెర్జ్ అంశాన్ని వారు ప్రస్తావించారు. అక్కడ సేఫ్టీ వాల్ లేకపోవటంవల్ల ఆవిధంగా జరిగిందని మీ అందరకూ తెలుసు. హౌస్‌లో దీని విషయం డీటెయిల్డ్‌గా చర్చించాము. ఈనాడు ప్లంజ్ పూల్‌వలన డ్యామ్ సేఫ్టీకి ఎటువంటి ఇబ్బందిలేనప్పటికీ రాబోయే రోజులను దృష్టిలో పెట్టుకుని కమిటి సూచించిన చర్యలను మనం తీసుకోవటం జరుగుతుంది. దీనికి సంబంధించి అండర్‌వాటర్ వీడియోగ్రఫీ మొదలైన అన్ని చర్యలు తీసుకోవటం జరుగుతుంది. సి.డబ్ల్యు.సి.నుండి సూచనలు తీసుకుంటున్నాము. వరల్డ్ ఎక్స్‌పర్ట్ 'మైసన్'ను కన్‌సల్ట్ చేస్తున్నాము. సి.డబ్ల్యు.సి.కి అన్ని వివరాలు పంపించాము. అక్కడి నుండి క్లియరెన్స్ రాగానే అన్ని చర్యలు తీసుకుంటాము. ఇందుకొరకు సుమారు రూ.61 కోట్లు ఖర్చు కావచ్చు. వారి సూచనలు అందగానే, డిజైన్స్ అన్నీ అప్రూవ్ చేయగానే చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

ఉ.9.20

శ్రీ పి.వేణుగోపాల్ రెడ్డి (రాయదుర్గ) : అధ్యక్షా, ఇటీవల మంత్రివర్యులు అనంతపురం జిల్లాకు వచ్చినప్పుడు పి.ఎ.బి.ఆర్.ను సందర్శించడం జరిగింది.అక్కడ చాలా లీకేజీలున్నాయి.ఇంకా షట్టర్స్ బిగించవలసివుంది. దాదాపు 14 కోట్ల రూపాయలు శాంక్షన్ కోసం ప్రతిపాదనలున్నాయి. దానిపై ఏమి యాక్షన్ తీసుకున్నారో తెలుపవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.అదేవిధంగా నా నియోజకవర్గంలో పి.టి.పి.ప్రాజక్ట్ ఉంది. దానికి కూడా గత 15 సంవత్సరాలుగా షట్టర్స్ బిగించనందువల్ల నీరు లీకేజి అవుతున్నది. గతంలో 12 వేల ఎకరాల ఆయకట్టు సాగవుతుండగా లీకేజీల వల్ల 7 వేల ఆయకట్టే సాగవుతుంది. మిగతా 5 వేల ఎకరాల ఆయకట్టు కూడా సాగవాలంటే వాటికి షట్టర్స్ బిగించవలసిన అవసరముంది. వాటికి ఎస్టిమేట్స్ కూడా పంపించడం జరిగింది.దానిని శాంక్షన్ చేయిస్తానని ఇన్‌ఛార్జ్ మంత్రి గారైన శ్రీనివాసరెడ్డి గారు కూడా హామీ ఇవ్వడం జరిగింది. దయచేసి ఈ ప్రాజెక్టు విషయంలో ఈ సంవత్సరమైనా తప్పకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ జి.ఎస్.రావు (కొవ్వూరు) : అధ్యక్షా, ధవళేశ్వరం గోదావరి బ్యారేజి దగ్గర ఒక కిలోమీటర్ పరిధి లోపల ఇసుక త్రవ్వకాలు జరపడం వల్ల బ్యారేజికి నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. ఈ విషయాన్ని సంబంధిత ఎస్.ఇ.కి మరియు జిల్లా కలెక్టర్‌కు చెప్పడం జరిగింది. డిడిఆర్‌సిలో కూడా ప్రస్తావించడం జరిగింది. అయినప్పటికీ ఎటువంటి ఫలితం లేదు. సంబంధిత అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చాలా విచారకరం . కాబట్టి డ్యామ్ సేఫ్టీ మెజర్స్ క్రింద ఇసుక త్రవ్వకాలను క్రమబద్ధీకరించడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) : అధ్యక్షా, డ్యామ్ సేఫ్టీ విషయంలో మనం చాలా జాగ్ర త్తలు తీసుకోవాలి.మనం ఇప్పుడు జాగ్రత్తలు తీసుకోకపోతే భవిష్యత్తులో ఏమైనా ప్రమాదాలు జరిగినప్పుడు విచారించి లాభం లేదు. ఈ డ్యామ్ సేఫ్టీకి సంబంధించి కొన్ని పనులను కాంట్రాక్ట్స్‌కు ఇచ్చారు.6, 7 సంవత్సరాలు ఐనప్పటికీ ఆ పనులు పూర్తి కాలేదు. ఆ పనులు పూర్తి కాకపోవడానికి బాధ్యులెవరు? ఆ విషయంలో కాంట్రాక్టర్లు క్వాలిటేటివ్‌గా కాకుండా ఇన్ఫీరియర్ పనులు చేపడుతున్నారు. డ్యాముల్లో నీరు పంపవుట్ చేయడానికి మూడించుల హోల్ వేయాలంటే పైన మాత్రం మూడించులు చూపించి లోపల మాత్రం ఒకటిన్నర ఇంచులు వేసి సుబ్బరామిరెడ్డి గారి లాంటి వారు ఇన్స్పెక్షన్‌కు వెళ్లినప్పుడు చెక్ చేయడానికి కూడా వీల్లేకుండా చేస్తున్నారు. ఈ రకంగా ఎన్ని పనులు జరుగుతున్నాయో? ఇలాంటి అవకతవకలు జరిగిన తరువాత రేపు వాళ్ల మీద యాక్షన్ తీసుకోవాలంటే వాళ్లు రిటైర్ అయిపోతారు. కాబట్టి ఈ పనులు ఎన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయో, సక్రమంగా జరుగుతున్నాయో లేదో ముఖ్యంగా ఈ క్వాలిటీ కంట్రోల్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి.జీవన్ రెడ్డి (జగిత్యాల) : మేడమ్ స్పీకర్, భారీ నీటిపారుదల ప్రాజెక్టుల విషయంలో డ్యామ్ సేఫ్టీ చర్యల గురించి ఎంతైనా శ్రద్ధ తీసుకోవలసిన అవసరముంది.శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు నిర్ణయించిన కెపాసిటీ 112 టిఎంసీలు కాగా ప్రాజెక్టులో మట్టి పేరుకుపోయి నేడు అది 90 టిఎంసీలకు తగ్గిపోయింది. దానిని నిలువరింపచేయడానికి సిల్ట్ అరెస్టింగ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని1994-95 లో ప్రతిపాదనలు చేయడం జరిగింది. అయినా ఇంతవరకు చేపట్టలేదు. ప్రాజెక్టు కెపాసిటీ క్రమేపీ తగ్గిపోతున్నది. తెలంగాణాలో వున్న ఏకైక పెద్ద ప్రాజక్టయిన ఈ ప్రాజెక్టు కెపాసిటీ తగ్గకుండా ఉండడానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కే.ఆర్.సురేష్ రెడ్డిః అధ్యక్షా డ్యామ్ సేఫ్టీ మెజర్స్ గురించిడ్యామ్ సేఫ్టీ ప్యానెల్ ఒక నివేదికను తయారు చేశారని మంత్రి గారు చెప్పారు. ఆ నివేదికను సభలో పెడతారా? దానిని ఇంప్లిమెంట్ చేయడానికి కావలసిన బడ్జెట్ ఎంత? ఈ సంవత్సరం దాని కోసం ఎంత కేటాయించారు? వారు చేసిన రెకమెండేషన్లను ఎంత కాలంలో పూర్తి చేస్తారు?

శ్రీ ఎం .వెంకటేశ్వర రావుః అధ్యక్షా, సభ్యులు డ్యామ్ సేఫ్టీ ప్యానల్ రిపోర్ట్ కావాలని అన్నారు. దానిని సభ ముందుంచడానికి గానీ, సభ్యులకు అందజేయడానికి గానీ ఏవిధమైన ఇబ్బందీ లేదు.దానిపై వారిచ్చిన సూచనలను కూడా ఇంప్లిమెంట్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఎస్సారెస్పీ, లోయర్ మానేర్ డ్యామ్‌లకు కావలసిన బడ్జెట్ ప్రొవిజన్ ఉంది.శ్రీశైలం ప్రాజెక్టు ప్లంజ్‌పూల్‌కు రు.61.8 కోట్లతో అంచనాలున్నాయి. దానికి కూడా ప్రొవిజన్ ఉంది. ఏవిధమైన ఇబ్బందీ లేదు. ఇతర గౌ .సభ్యులు చెప్పినట్లు డ్యామ్ సేఫ్టీకి సంబంధించిన వర్క్స్ అన్నీ క్వాలిటేటివ్‌గా చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఏమైనా స్పెసిఫిక్‌గా కంప్లెయింట్స్ మాదృష్టికి తీసుకువస్తే ప్రత్యేకంగా వాటిపైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.
ఉ 9.30

అలాగే పిఏబిఆర్ డ్యాము గురించి చెప్పారు. ఇది కన్‌స్ట్రక్షన్ సమయం నుంచి......

**శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః** మేడమ్, నేను అడిగిన ప్రశ్నకు సమాధానం రాలేదు. అయిదారు సంవత్సరాలనుంచి కాంట్రాక్టులకు ఇచ్చిన పనులు పూర్తి కావడం లేదు. ఆపనులన్నీ కూడా పెండింగులో వున్నాయి.

**శ్రీ ఎం .వెంకటేశ్వరరావు:** కాంట్రాక్టుకు ఇచ్చిన పనులు పూర్తి కావడం లేదని సభ్యులు చెబుతున్నారు. మాదగ్గర అన్ని ప్రాజెక్టుల వివరాలున్నాయి. ఎక్కడెక్కడ పనులు జరుగలేదో గౌరవసభ్యులు స్పెసిఫిక్‌గా చెప్పినట్లయితే వాటికి సమాధానం చెప్పడానికి మేము సిద్ధంగా వున్నాం . పిఏబిఆర్ డ్యాము కన్‌స్ట్రక్షన్ విషయంలో కొంత ఇబ్బంది ఏర్పడిన మాట వాస్తవమే . కాని తర్వాత దాని గురించి ఇన్‌స్పెక్షన్ చేయడం జరుగుతోంది. ఈరోజు మొత్తం ప్రాజెక్టులకు సంబంధించి లీకేజీలను అరెస్ట్ చేయాలంటే టెక్నికల్‌గా చాలా సపోర్టు కావాలి కాబట్టి సిడబ్ల్యుసి వారి కామెంట్స్, రెకమెండేషన్స్ కోసం అభ్యర్థనలను పంపించడం జరిగింది. తొందరలోనే వారి నుంచి రెస్పాన్స్ వస్తుందని మేము ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాం . అలాగే వేణుగోపాల్‌రెడ్డిగారు పిఏబిఆర్‌కు సంబంధించి చెప్పిన షట్టర్స్‌ను త్వరగా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటాం . అదేవిధంగా రావుగారు చెప్పినట్లు ధవళేశ్వరం ప్రాజెక్టు , మిగతా ప్రాజెక్టుల వద్ద ఇసుక తీయడం వల్ల వాటికి ప్రమాదం ఏర్పడే పరిస్థితి వుందనే విషయం వాస్తవం . ప్రాజెక్టులకు అతి సమీపంలో ఇసుకను తీయకూడదనే నిబంధనలు వున్నాయి. ఇసుక తీయడమనే విషయం పంచాయితీరాజ్ శాఖకు సంబంధించినది. ఈవిషయం గురించి మరొకసారి పంచాయితీరాజ్ వారితో మాట్లాడి ధవళేశ్వరం ప్రాజెక్టుతోబాటు మిగతా ప్రాజెక్టుల విషయంలో కూడా ఎక్కడెక్కడ ఏవిధమైన చర్యలు అవసరమో ఆలోచించి తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. స్యాండ్ తీయడం వల్ల ప్రాజెక్టులు అఫెక్ట్ అవుతున్నాయనే సందర్భంలో ప్రత్యేకంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

సిల్ట్ అరెస్ట్ ట్యాంకుల విషయం గురించి చెప్పారు. ఇరభై ఏళ్ల నుంచి ఈ ప్రోగ్రాం వున్నప్పటికీ దాన్ని టేకప్ చేయలేకపోయినా, దాన్ని ఎఐబిపి, ఎపి-3 ప్రోగ్రాం క్రింద ఆన్ గోయింగ్ స్కీములో పెట్టడం జరిగింది. సుమారు 158 స్కీముల్లో ఇప్పటికే 50శాతం సిల్ట్ అరెస్ట్ ట్యాంక్స్ కట్టాము. మిగిలిన వాటిని వచ్చే రెండు సంవత్సరాల్లో క్యాచ్‌మెంట్ ఏరియాల్లో టేకప్ చేయడం జరుగుతుందని తెలియజేసుకుంటున్నాను.

MADAM SPEAKER: The time is 9.40. Now onwards, single supplementaries only.

## ప్రతి పోలీసు స్టేషనులోను మైత్రి స్నేహ సంఘాలను ప్రారంభించుట

**క్వశ్చన్ నెం .55(1093 )**

సర్వశ్రీ పల్లె రఘునాథరెడ్డి జి.బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి), కె.కోటేశ్వరరావు, ఎ.వి.సూర్యనారాయణరాజు(రాజోలు), రమేష్ రాథోడ్ (ఖానాపూర్) , ఎస్.చంద్రమోహన్‌రెడ్డి (సర్వేపల్లి) , సి.ముత్యంరెడ్డి (దొమ్మట) , శీతంసెట్టి వెంకటేశ్వరరావు (యల్లవరం) , గద్దె బాబూరావు, ఎ.వివేకానందరెడ్డి , ఎ.రాంనారాయణరెడ్డి శ్రీమతి పి .వరలక్ష్మి (విశాఖపట్నం) : గౌరవనీయులైన హోంశాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారాం తెలియజేస్తారా?

అ)  రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం శాంతిని నెలకొల్పడానికి శాంతిభద్రతలను నిర్వహించడానికి ''ప్రజలతో స్నేహం'', సమర్థవంతమైన పోలీసు వ్యవస్థను ఏర్పాటుచేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వుందా?

ఆ)  ప్రజల భాగస్వామ్యంతో మైత్రీ సంఘాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం యోచిస్తున్న మాట వాస్తవమేనా?

ఇ)  ప్రజల సమస్యలతో వ్యవహరించడంలో పోలీసులకు ప్రజలు సలహాలు అందించేటట్లు చేయడానికై రాష్ట్రంలోని ప్రతి పోలీసు స్టేషన్ హద్దులలో వున్న ప్రతి గ్రామంలోనూ మైత్రి సంఘం క్రింద ఫ్రెండ్‌షిప్ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్న మాట వాస్తవమేనా?

ఈ )  అయితే, దానిని ఎప్పుడు అమలు చేస్తారు?

శ్రీ టి.దేవేందర్‌గౌడ్(హోంశాఖా మంత్రి)

అ)  అవునండీ
ఆ)  అవునండీ
ఇ)  అవునండీ
ఈ)  అమలు చేయడం జరుగుతున్నది.

**శ్రీ పల్లె.రఘునాథరెడ్డిః** మేడమ్, రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించడానికి, పోలీసు వ్యవస్థ మరింత సమర్థవంతంగా పని చేయడానికి, విధి నిర్వహణ లో పోలీసులకు ఎంతో ఉపయోగపడుతున్న మైత్రీ సంఘాల సభ్యులను ఉత్తేజపరచడానికి, ప్రోత్సహించడానికి చారిత్రాత్మక దినాలైన ఆగస్టు 15గాని, జనవరి 26నాడు గాని వారి ప్రతిభను ఆధారంగా చేసుకుని వారికి మెరిట్ సర్టిఫికేట్స్ లేదా రోలింగ్ షీల్డ్స్ ప్రదానం చేసే ప్రతిపాదన ఏదైనా వుందా?

రెండవదేమంటే, అతి తక్కువ సమయంలో మైత్రీ సంఘాలను ఏర్పాటు చేయడం వల్ల వాటిల్లో కొన్ని అసాంఘిక శక్తులు సభ్యులుగా వున్న మాట వాస్తవమా? వారిని తొలగించడానికి ఎటువంటి చర్యలు ప్రభుత్వం తీసుకుంటోంది? సామాన్య ప్రజలకు న్యాయం అందుబాటులో వుండడానికి, వారి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించడానికి జిల్లాల వ్యాప్తంగా రెషప్షన్ సెల్స్ ఏర్పాటు చేసి రెషప్షన్ కౌంటర్లను ఏర్పాటు చేసిన మాట వాస్తవమా? పోలీసు వ్యవస్థపై అభిమానం కల్గించడానికి, ఈ వ్యవస్థలో పని చేస్తున్న వారి ఫిర్యాదులపై సత్వరమే స్పందించి తగు న్యాయం చేయడానికి రీట్రీట్ పథకాన్ని ఈ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందా? దయచేసి గౌరవ హోంమంత్రిగారు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

**శ్రీ టి.దేవేందర్‌గౌడ్ః** అధ్యక్షా, గౌరవసభ్యులు రఘునాథరెడ్డి మాట్లాడుతూ, ఈ మైత్రీ సంఘాల్లో బాగా పనిచేసే వారికి ఏదైనా గురింపు ఇస్తారా అని అడిగారు. అధ్యక్షా, ఈ కార్యక్రమం ఒక సంవత్సరం కాలంగా మన రాష్ట్రంలో జరుగుతోంది. పోలీసు వ్యవస్థకు, ప్రజలకు మధ్య సన్నిహిత సంబంధాలు వుండే విధంగా, ప్రజలు సూచించిన విధంగా వారికి ఉపయోగపడే విధంగా పోలీసు వ్యవస్థను మార్చుకోవాలనే ఉద్దేశ్యంతో, ప్రజల సహకారం తీసుకోవాలనే ఉద్దేశ్యంతో మైత్రీ సంఘాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మైత్రీ సంఘాల్లో బాగా పనిచేసే వారికి సహజంగానే గుర్తింపు వుంటుంది. బాగా పనిచేసిన వారికి అగస్టు 15 లేదా జనవరి 26 తేదీ నాడు షీల్డ్స్ లేదా ఇతర వాటిని ప్రదానం చేసే విషయాన్ని పరిశీలించడం జరుగుతుంది.

అదేవిధంగా ఈ మైత్రీ సంఘాల్లో అక్కడక్కడ యాంటీ సోషల్ ఎలిమెంట్స్ సభ్యులుగా వున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చింది. కొన్ని వేల సంఖ్యలో సభ్యులు చేరడం వల్ల వారితోబాటు కొన్ని అసాంఘిక శక్తులు కూడా చేరడానికి అవకాశం వుంటుంది. కనుక ఈవిషయంలో కేర్ తీసుకోమని ఇన్‌స్ట్రక్షన్స్ వున్నాయి. ఎక్కడైనా ఆవిధంగా అసాంఘిక శక్తులు సభ్యులు వున్నట్లు తెలిసిన వెంటనే అధికారులు వారిని సభ్యత్వం నుంచి తొలగించడం జరుగుతుంది. అదేవిధంగా కంప్లెయింట్ సెల్స్ ఓపెన్ చేశాం, కౌంటర్స్ కూడా ఓపెన్ చేయడం జరుగుతోంది. రీట్రీట్ అన్నది పోలీసు అధికారులు, వారి డిపార్టుమెంటు వారు కూర్చుని, వారి పనితీరును ఇంకా మెరుగుపరుచుకోవడానికి ఏవిధంగా యాక్ట్ చేయాలనే దానిపై చర్చించడానికి ఏర్పాటు చేసుకున్న సమావేశం తప్ప మరొకటి కాదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

### ఆంధ్రప్రదేశ్ – కర్నాటక సరిహద్దులలోని మిర్యానం – కొడంగల్ రోడ్డును వెడల్పు చేయుట

**క్వశ్చన్ నెం . 56 (1380)**

శ్రీ పి. మహేందర్‌రెడ్డి (తాండూరు) : గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా?

అ) తాండూరు మీదుగా మహబూబ్‌నగర్ జిల్లా కొడంగల్ నుండి కర్నాటక సరిహద్దులోని మిర్యానంకు వెళ్లే రోడ్డును వెడల్పు చేయడానికి మంజూరును ఇచ్చే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వుందా?

ఆ) ప్రస్తుతం సదరు ప్రతిపాదన ఏ దశలో వుంది?

ఇ) అంచనాలను తయారుచేసి సాంకేతిక మంజూరును పొందడమైందా?

ఈ ) అయితే, ఎప్పటిలోగా ఆ పనిని ప్రారంభించి, పూర్తి చేస్తారు?

**రోడ్లు, భవనాల శాఖా మంత్రి (శ్రీ కె.విజయరామారావు):**

అ) లేదండీ

ఆ,ఇ ,ఈ ) ఈ ప్రశ్నలకు తావు లేదు.

**శ్రీ పి.మహేందర్‌రెడ్డి:** అధ్యక్షా, చించోలు నుంచి మహబూబ్‌నగర్‌కు 92 కి.మీ . వుంటుంది. కొడంగల్ నుంచి కర్ణాటక సరిహద్దు వరకు ఈ రోడ్డు 40 కి.మీ .వుంటుంది. ఈప్రాంతంలో సిమెంటు ఫ్యాక్టరీలు వుండడం వల్ల ఈరోడ్డుమీద రోజుకు పదివేలకు పైగా వెహికిల్స్ తిరుగుతుంటాయి. గంటకు వంద కిలోమీటర్లకు పైన స్పీడుతో సిమెంటు లారీలు ఈరోడ్డుమీద ఎక్కువగా పోతుంటాయి. కావున ఈ రోడ్డును వెడల్పు చేయవలసిన అవసరం వుంది. దీన్ని ఎప్పటిలోగా పూర్తి చేస్తారో తెలియజేయవలసిందిగా మంత్రివర్యులను కోరుతున్నాను.

**శ్రీ కె.విజయరామారావు:** అధ్యక్షా, మహబూబ్‌నగర్ నుంచి కర్ణాటకలో వుండే చించోలు వరకు వున్న రోడ్డు 92 కి.మీ .వుంటుంది. ఈ 92 కి.మీ .లలో మొత్తం అయిదు కిలోమీటర్లు ఎస్.ఆర్. ప్రోగ్రాం ఇదివరకే వెడల్పు చేయడం జరిగింది. అదేగాకుండా ఎస్ఆర్ ప్రోగ్రాం క్రింద ఇంకా రెండు కిలోమీటర్లు వెడల్పు చేయడం జరిగింది. అయితే మహ బూబ్‌నగర్–చించోలు రోడ్డును ప్రైమరీ కోర్ నెట్‌వర్క్ క్రింద గుర్తించి స్ట్రేటజీ స్టడీ చేసి రిపోర్టు ఇచ్చారు. ఆ రిపోర్టు ప్రకారం 35 కి.మీ . వరకు సెంట్రల్ రోడ్ ఫండ్ క్రింద ఈ సంవత్సరం వెడల్పు చేయడానికి ఇన్‌క్లూడ్ చేయడం జరిగింది. కాబట్టి గౌరవసభ్యులు అడిగినటువంటి రోడ్డు ఏదైతే కొడంగల్ నుంచి చించోలు వరకు వుందో దానికి సంబంధించి దశల వారీ కార్యక్రమం

చేపట్టడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. వచ్చే సంవత్సరం బహుశా ఈ ప్రపోజల్‌ను టేకప్ చేయవలసిన అవసరం వుందని చెప్పి గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

## గుంటూరు రైతుల కిడ్నీలు అమ్మకం

**క్వశ్చన్ నెం .57 (1034)**

**డా. ఎం .వి.మైసూరారెడ్డి, శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి (తాడిపత్రి) , శ్రీమతి ఎస్.రాజ్యలక్ష్మి (వెంకటగిరి) , శ్రీమతి సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్) :** గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖా మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) గుంటూరు జిల్లాలో ముఖ్యంగా రెంటచింత గ్రామంలోని రైతులు వారి కుటుంబాలను ఆకలి బాధ నుండి రక్షించడానికై వారి కిడ్నీలను ఇచ్చివేసిన మాట వాస్తవమేనా?
ఆ) అయితే, అటువంటి కేసులు ఎన్ని జరిగాయి?
ఇ) ఈ ఆపరేషన్లు చేసిన డాక్టర్లపై తీసుకున్న చర్యలేమిటి?

**వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి (డా. ఎస్.అరుణ)**

అ) గుంటూరు జిల్లా, రెంటచింతల నుండి కొంతమంది ఢిల్లీలో కిడ్నీలను దానం చేసిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చింది.
ఆ) అలాంటివి ఏడు కేసులు కనుగొనడమైనది.
ఇ) ఈ కేసును సిబిసిఐడి కి ప్రభుత్వం అప్పగించింది. సిబిసిఐడి ఈ కేసు దర్యాప్తు చేసి, నివేదికను జాతీయ మానవ హక్కుల కమీషన్‌కు తగు చర్య నిమిత్తమై సమర్పించింది.

డా. ఎం .వి.మైసూరారెడ్డిః స్పీకర్ మేడమ్, ఈ రెంటచింతల సంఘటన a tip of iceberg.

ఉ.9.40

ఈ సంఘటన రైతులయొక్క దీనావస్థ మరియు రైతులయొక్క పరిస్థితి కి అద్దం పడుతుంది . అందువల్ల దీనికి ఒక నిముషం ఎక్కువ సమయం ఇవ్వండి? నకిలీ విత్తనాలు, నకిలీ మందులు రైతులకు సప్లయి కావడం వారు ప్రతీ సంవత్సరం పంటలు నష్టపోయి పతనావస్థకు చేరుకుని, అప్పులు తీర్చడానికి కిడ్నీలను అమ్ముకున్నారని మనవిచేస్తున్నాను . అంటే , చాలా ధారుణమైన పరిస్థితి వుంది . మంత్రిగారు ఏమో, సమాధానం చెప్పుతూ, కిడ్నీలను డొనెట్‌చేశారని, మంచి విత్తనాలు సరఫరా అవుతున్నాయని అన్నారు . ఇది నూటికి నూరుపాళ్లు అప్పులు చేసి, అప్పులు తీర్చలేక, రుణాల నుంచి తప్పించుకోలేమని, జీవితం గడపాలని, కిడ్నీలను అమ్ముకునే ధారుణమైన పరిస్థితి వుంది . కాని, డొనేషన్ ఇచ్చారని చెప్పడం చాలాధారుణంగా వుంది . అలాగే, మంత్రిగారిని అడిగేది ఏమిటంటె, డిసెంబరు నెల, 1997వ సంవత్సరంలో వరంగల్లులో ప్రత్తి రైతులు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భంలో ...

(అంతరాయం )

(శ్రీ కె. దయాకర్ రావు గారు మరియు అధికార పార్టీ సభ్యుల నుంచి అభ్యంతరం )

నేను ఏమీ స్పీచ్ ఇవ్వడం లేదు . ఈ సంఘటన చాలా దుర్భరమైన సంఘటన – దీనిని సింగిల్ సప్లిమెంటరీ ద్వారా అడుగుతున్నాను . శ్రీ దయాకరరావుగారు వినండి? వింటే అర్థం అవుతుంది . ఒక్క నిముషం ఓపిక పట్టండి? క్వశ్చన్‌కు సంబంధం లేకుంటె, నేను తప్పకుండా విత్‌డ్రాచేసుకుంటాను . టైమ్ ఎందుకు వృధాచేస్తారు? రూల్సు ఎట్లా ఉపయోగించి మాట్లాడో నాకు తెలుసు . కడవరకు వినండి? దాంట్లో సమంజసంగా లేకుంటె వదిలేయండి? స్పీకరుగారూ, డెసెంబరు 1997వ సంవత్సంలో , వరంగల్లులో ప్రత్తిరైతులు అత్మహత్యలు సందర్భంగా ముఖ్యమంత్రిగారు ఒక ఎస్యూరెన్సు ఇచ్చారు ఇక్కడ . వారికి ఒక లక్షరూపాయలు ఎక్సుగ్రేషియా ఇస్తామని, మరియు ఒక హౌసు – ఇందిరా ఆవాస్ యోజన కింద ఇస్తామని, చిల్డ్రన్ ఎవరు అయినా వ ంటె, వారిని రెసిడెన్షియల్ స్కూలులో చేరిపిస్తామని, ఓల్డు ఏజ్ వుంటె, పెన్షన్ ఇస్తామని, డిఆర్‌డిఏ కింద అప్పులు ఇస్తామని అటువంటి హామీ ఇచ్చారు . కాబట్టి, ఆ హామీని వీరికి కూడా వర్తింపచేస్తారా అనేది ప్రశ్న . ఇప్పుడు ఏమైనా తప్పు వుంటె చెప్పండి? సిబిసిఐడి కేసు ఇన్‌వెస్టిగేషన్ చేసింది అన్నారు . హ్యూమన్ రైట్స్ కమిషన్‌కు పంపించారు అని సమాధానంచెప్పారు . కాని, నేను అడిగేది ఏమిటంటె, కాని, హ్యూమన్ రైట్స్ కమిషన్‌కు పంపించింది వేరే సమస్య . బ్రోకర్లు లక్షలాది రూపాయలు సంపాధించుకుంటున్నారని చెప్పుతున్నాను . పత్రికల్లో వచ్చింది . ఈ దినం కూడా పత్రికల్లో వచ్చింది . అటువంటి బ్రోకర్లు మీద ఏమి చర్య తీసుకున్నారు . ఎవరు ఎవరు ఆత్మహత్యలు చేసుకున్నారో వారి పేర్లను సభాసమక్షంలో పెట్టాలి . ముఖ్యమంత్రిగారు సభలో వున్నారు . వారు తీసుకోవలసిన నిర్ణయం ఇది . ఇది హెల్తు మినిష్టరుగారు చెప్పాల్సిన సమాధానం కాదు . రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం, కిడ్నీలు అమ్ముకోవడం జరుగుతున్నది . ఎక్కడా జరుగనటువంటి సంఘటనలు రైతుల కుటుంబాల్లో జరుగుతున్నాయి . అటువంటివి పునరావృత్తం కాకుండా చూడాలి . మనం రైతుల యొక్క ఉత్పత్తుల మీద మార్కెట్ ఫీజు వసూలు చేస్తున్నాము . రూరల్ డెవలప్‌మెంటు సెస్సు వసూలు చేస్తున్నాము . సేల్సు టాక్సు ఎగ్రికల్చరు పొడక్టు మీద వసూలు చేస్తున్నారు . ఇన్‌పుట్స్, మందులు, ఎరువులు మీద కూడా సేల్స్ టాక్సు విధిస్తున్నాము . మీరు రైతులో కాదో నాకు తెలియదు (స్పీకరుగారినుద్దేశించి ) ప్రభుత్వం ఏమైనా రైతుల గురించి టాక్సు హాలిడే ఇస్తుందా? ప్రభుత్వం రైతులకు ఆదుకోవడానికి , వారిని బాధల నుండి విముక్తులనుచేయడానికి ప్రభుత్వం ఏమైనా సేల్సు టాక్సు , మార్కెట్ పీజు , రూరల్ డెవలప్‌మెంటు సెస్సు, వ్యవసాయ ఉత్పత్తులపై, ఇన్‌పుట్స్ మీలద, ఇంప్లిమెంట్సు మీద టాక్సు హాలిడే ఏమైనా ప్రకటిస్తారా?

మేడమ్ స్పీకర్ : రైతును అవునో కాదో నేను చెప్పాలి .... రైతుల యొక్క బాధ పూర్తిగా మీరు ఎట్లా చెప్పగలరు?

డా .ఎం వి . మైసూరారెడ్డి : మీరు కూడా రైతులే ....

మేడమ్ స్పీకర్ : నేను చెప్పాలి – రైతును అవును – కాదు అని .....

డా. ఎస్ . అరుణ : చెకప్‌చేయడం జరిగింది . వారు హెల్థీగా వున్నారు . ఆర్థిక సహాయం ఎవరూ కోరలేదు . శ్రీ మైసూరారెడ్డిగారు అడిగినదానికి వేరే ఫారమ్‌లో వస్తే ఆన్సర్ చేస్తాను . ఎవరు అయితే తప్పు చేశారో వారిని శిక్షించడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది .

డా . ఎం .వి . మైసూరారెడ్డి : నేను అడిగింది రిలవెంటు క్వశ్చన్ . రైతులు భూములను సేద్యం చేస్తున్నారు . ఆ రైతుల పేర్లను కూడా చెప్పమనండి? వారు రైతులు అవునో కాదో తెలుస్తుంది . కాంగ్రెసు పార్టీ తరఫున కూడా ఇతర

సంస్థలు వెళ్లి వారిని చూడడం జరిగింది. అప్పుడు వారు అప్పుల బాధలు భరించలేక కిడ్నీలు అమ్ముకున్నారని చెప్పారు. వారి పేర్లను చదవమనండి? అక్కడికి మంత్రిగారు వెళ్లినప్పుడు కూడా జనం కోపోద్రిక్తులు అయ్యారు. మంత్రిగారు ముఖం చాటు వేశారు.

డా. ఎస్. అరుణ : వెంకటరెడ్డి, దుర్గంపూడి పెద వెంకటర్డె, బొబ్బిలి వెంకటరెడ్డి, లచ్చిరెడ్డి, పోల్‌రెడ్డి,నర్సిరెడ్డి, గొర్రెల రామస్వామి, దుర్గంపూడి చిన వెంకటరెడ్డిగారితో మాట్లాడడం జరిగింది. వారు ఎటువంటి సహాయం కోరలేదు.

(అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు) : అధ్యక్షా ....

డా. ఎం.వి. మైసూరారెడ్డి : అధ్యక్షా ....

మేడమ్ స్పీకర్ : మైసూరారెడ్డిగారు కూర్చోండి .. ఐ విల్ పోస్టుపోన్ దిస్ క్వశ్చన్ ...

డా. ఎం.వి. మైసూరారెడ్డి : ముఖ్యమంత్రిగారు ఒక నిముషం స్పందించాలి. (ఈ సందర్భంలో కాంగ్రెసుపార్టీ సభ్యులందరు లేచి నిల్చున్నారు. )

మేడమ్ స్పీకర్: కావాలంటె పోస్టుపోన్ చేస్తాను.

డా. ఎం.వి. మైసూరారెడ్డి : ముఖ్యమంత్రిగారు స్పందించాలి.ఇది రైతుల సమస్య.

మేడిమ్ స్పీకర్: డీటేల్డుగా కావాలంటె, పోస్టుపోన్ చేస్తాను.

డా. ఎం.వి. మైసూరారెడ్డి : పోస్టుపోన్ చేస్తే మళ్లీ రాదు. ఇది రైతులకు సంబంధించిన సమస్య ప్రభుత్వం ఏం చర్య తీసుకుంటుందో చెప్పాలి కదా?

మేడమ్ స్పీకర్ : నేను చెప్పుతున్నా కదా, తప్పకుండా వస్తుంది. ఇంకా ఎక్కువ వివరణ కావాలంటె, పోస్టుపోన్ చేస్తాను.

మేడమ్ స్పీకర్ : పోస్టుపోన్ ఎందుకు అవసరం లేదు. 2 – 3 నిముషాలు అయితే సరిపోతుంది.

డా.ఎం వి. మైసూరారెడ్డి : నేను అడిగిన సప్లిమెంటరికి ఆనర్ రాలేదు. నేను సబ్జెక్టులోకి పోవడం లేదు.

మేడమ్ స్పీకర్ : ఐవిల్ పోస్టుపోన్ ఇట్ ....

ఉ.9.50

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః ఇప్పుడు నేను అడిగేది పోస్ట్‌పోన్‌మెంట్ కాదు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః ఇది మా జిల్లాలోని రెంటచింతలలో ఒకటే కాదు, ఇంకా మూడు గ్రామాలు ఉన్నాయి.

మేడమ్ స్పీకర్ః మీరు సిగ్నిటరీ కాదు. మైసూరా రెడ్డిగారికి అవకాశం ఇచ్చాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః కాకపోవచ్చు. కాకపోతే మాట్లాడకూడదా? క్వశ్చన్ సభలోక వస్తే, అది హౌస్ ప్రాపర్టీ అవుతుంది.

మేడమ్ స్పీకర్ః గం.9.30 తరువాత సింగిల్ సప్లిమెంటరీనే. ఇంకా వివరణ కావాలంటే పోస్ట్‌పోన్ చెయ్యమంటే చేస్తాను.

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః నా ప్రశ్నకు సంపూర్ణంగా సమాధానం రాలేదు.

( కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ స్థానాలలో నిలబడి అవకాశం కోసం వత్తిడి చెయ్యసాగారు.)

రైతుల సమస్యల మీద ట్యాక్స్ హాలిడే ఇస్తారా? నేను అడిగిన దానికి ముఖ్యమంత్రిగారిని సమాధానం చెప్పమనండి. పోస్ట్‌పోన్‌మెంట్ ఎందుకు?

మేడమ్ స్పీకర్ః గం.9.30 తరువాత సింగిల్ సప్లిమెంటరీనే.

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః నా ప్రశ్నకు అవునా, కాదా అనేది చెప్పమనండి.

మేడమ్ స్పీకర్ః లక్ష్మీనారాయణ గారు తమకూ అవకాశం ఇవ్వాలని అంటున్నారు. సింగిల్ సప్లిమెంటరి అనుకున్నాము. సాంప్రదాయాలను గౌరవించాలి కదా? ఈ రకంగా అయితే ఏం చెయ్యాలి?

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః నేను సాంప్రదాయాలను గౌరవించేవాడినే. నా ప్రశ్నకు సమాధానం రాలేదు అంటున్నాను.

మేడమ్ స్పీకర్ః మీ పార్టీకి సంబంధించిన సభ్యులు కూడా వినాలి. గం.9.30 తరువాత సింగిల్ సప్లిమెంటరీ అనుకున్నాము. ఇంకా వివరాలు కావాలంటే నేను వాయిదా వేస్తాను. కానీ ఇది పద్ధతి కాదు.

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః ముఖ్యమంత్రిగారిని అవునా, కాదా అనేది చెప్పమనండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః మేడమ్, నేను కూడా అడగాలి.

మేడమ్ స్పీకర్ః అయితే నేను ప్రశ్న వాయిదా వేస్తాను ఏం చెయ్యమంటారు?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః చెయ్యండి.

మేడమ్ స్పీకర్ః సిగ్నిటరీ చెప్పాలి. లేదా లీడర్ ఆఫ్ ది అపోజిషన్ చెప్పాలి. మీరు సిగ్నిటరీ కూడా కాదు. లీడర్ కూడా కాదు. మైసూరా రెడ్డిగారూ ప్రశ్న పోస్ట్‌పోన్ చెయ్యమంటారా? సిగ్నిటరీ అయినా చెప్పాలి. లీడర్ అయినా చెప్పాలి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి (పులివెందల)ః మేడమ్, మీరు, మేము, ముఖ్యమంత్రిగారూ అందరం ఒప్పుకోవాలి. రాష్ట్రంలో రైతాంగం ....

( అధికార పక్షం నుండి అంతరాయం)

మేడమ్ స్పీకర్ః రాజశేఖర రెడ్డిగారూ, దయచేసి వినండి. ఒక ప్రశ్న వచ్చింది. మైసూరా రెడ్డిగారు ఫస్ట్ సిగ్నిటరీ. గం.9.30 తరువాత సింగిల్ సప్లిమెంటరీ అని మనం అనుకున్నాము. అడిగారు. మంత్రిగారు చెప్పారు. ఇంకా వివరణ అడగాలి అంటే పోస్ట్‌పోన్ చెయ్యమంటే చేస్తాను. ఇంకో రోజున వస్తుంది అంటే వారు ఒప్పుకోలేదు. లక్ష్మీనారాయణ గారు సిగ్నిటరీ కాదు. వారు వాయిదా వెయ్యమంటే ఎట్లా? ఏ విధంగా న్యాయం అవుతుంది?

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః సమస్య మటుకు చాలా తీవ్రమయినదని అందరూ ఒప్పుకుంటున్నారు. వాయిదా వేసినా సమస్య తీరదు. రాష్ట్రం మొత్తం రైతాంగం ఇబ్బందులకు గురి అవుతున్నారు. 1,2 సజెషన్స్ వచ్చాయి. ట్యాక్స్ హాలిడే అయితే ఏ రకంగా ఉంటుంది? ఈ సమస్యను గురించి చర్చించాలి. వెనుకబడిన ప్రాంతాలలో ఏం చెయ్యాలనేది చర్చించడానికి మనం ఏ రకంగా ఒక రోజు డిస్కషన్ పెట్టుకున్నామో, దీని మీద కూడా గంటో, రెండు గంటలో మనం అనుకుని చర్చ పెట్టుకుంటే బాగుంటుంది. రాష్ట్ర రైతాంగం పడుతున్న సమస్యలను చర్చించడానికి సమయం ఏర్పాటు చేసుకుని, ఆలోచన చేసుకుని, ఏదో దారికి వచ్చే ప్రయత్నం చేస్తే బాగుంటుంది.

శ్రీ వై. రామకృష్ణుడుః బి.ఎ.సిలో ప్రతిపక్ష నాయకులు కూడా ఉన్నారు. చాలా స్పష్టంగా అనుకున్నాము. శాసన సభలో క్వశ్చన్ అవర్ వస్తే, గం. 9.30 తరువాత సింగిల్ సప్లిమెంటరీ ఎలవ్ చేస్తే బాగుంటుందని ప్రతిపక్ష నాయకులు, అన్ని పార్టీల నాయకులు అనుకోవడం జరిగింది. దానికి కట్టుబడి ఉంటే సమయం వృథా కాదు. గౌరవ సభ్యులు రాజశేఖర రెడ్డిగారు చెప్పిన రైతాంగ సమస్య వేరు. ఇది కిడ్నీలు అమ్ముకున్న సమస్య. దీని మీద రెండు, మూడు సార్లు సభలో ప్రస్తావన వచ్చినప్పుడు ప్రభుత్వం జవాబు చెప్పింది. ఇంకా సమాధానం కావాలంటే, వేరే విధంగా అవకాశం తీసుకోవచ్చును. అంతే కానీ క్వశ్చన్ః అవర్‌లో ప్రొలాంగ్ చెయ్యడం మంచిది కాదు. ఇంకా చాలా ముఖ్యమైన అంశాలు ఉన్నాయి. ఈ ప్రశ్నకు ఫుల్‌స్టాప్ పెట్టవలసిందిగా తమరిని కోరుతున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః బి.ఎ.సిలో దీని గురించి చర్చించి, గంటో, రెండు గంటలు సమయం కేటాయించుకుందాము.

మేడమ్ స్పీకర్ః బి.ఎ.సిలో నిర్ణయం తీసుకుందాము.

## టేకులపాలెం నుండి మదనపల్లి చెంగూరు రోడ్డు వరకుగల రోడ్డుపై తారురోడ్డు వేయుట

ప్రశ్న నెం.58 (1642-వి)

శ్రీమతి ఆర్. శోభ (మదనపల్లె): గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) టేకులపాలెం నుండి మదనపల్లి–చెంగూర్ రోడ్డు వరకు గల రోడ్డుకు తారు వేసే పనిని ప్రభుత్వం మంజూరు చేసిందన్న మాట వాస్తవమేనా?
ఆ) అయితే, ప్రస్తుతం ఆ విషయం ఏ దశలో ఉంది?

రోడ్లు, భవనాల శాఖ మంత్రి ( శ్రీ కె. విజయరామారావు)

అ) లేదండీ
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

SMT. R. SHOBHA: The Chengur village is in a hillock area. Around four years back, a deep cut was formed due to heavy cyclone and floods on the Katcha road nearer to the village thereby the villagers find it difficult to transport their farm produce by tractors or bullock-carts. Aged people and also pregnant ladies are also finding it difficult to travel in vehicles on that road and they are using the foot-path of 9 kms. to reach the town. Hence, I request the Hon'ble Minister for Roads & Buildings to ensure that immediate action is taken in this regard.

SRI K. VIJAYARAMA RAO: This is a Panchayat Raj road taken over by R&B in the year 1999. ఈ రోడ్డు పేరు చెంబకూరు టు ఆళ్లపాడు వయా సంబారెడ్డిపల్లి, 7 కి.మి దూరం ఉంటుంది, బాడ్ రోడ్. మినిమం మెయిన్‌టెనెన్స్‌కు రు. 90 వేలు ఈ సంవత్సరం పెట్టాము. పంచాయతీరాజ్ నుంచి టేకోవర్ చేసిన రోడ్స్ 19 వేల కి.మి రాష్ట్రమంతా ఉన్నాయి. వాటిని అభివృద్ధి చెయ్యడానికి ఒక ప్రణాళికను రూపొందించాము. మన ఆర్థిక మంత్రిగారు బడ్జెట్ స్పీచ్‌లో ఆ విషయం మెన్షన్ చేశారు. ఆ ప్రణాళిక క్రింద ఈ రోడ్డు కూడా తప్పకుండా ఇంక్లూడ్ చేయడం జరుగుతుంది.

## కేన్సర్ రోగుల గణాంక సమాచారం

ప్రశ్న నెం. 59 (2033)

సర్వశ్రీ డి. శివరాం, కె. శివప్రసాద రావు (నరసరావుపేట) : గౌరవ నీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలో ప్రతి సంవత్సరం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వారి సంఖ్య ఎంత?

ఆ) ఇందుకు సంబంధించిన ఏవయినా గణాంక వివరాలను నిర్వహించారా?

ఇ) రాష్ట్రంలో వ్యాధిగ్రస్థులకు చికిత్స చెయ్యడానికి సరిపడినన్ని సదుపాయాలు వున్నాయా?

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (డా. ఎస్. అరుణ)

అ) ప్రతి సంవత్సరం సుమారు 16 నుండి 17 వేల మంది రోగులు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు.

ఆ) అవునండీ.

ఇ) అవునండీ.

డా. డి. శివరాం : మేడమ్, ఈ ఆన్సర్ సరిగ్గా లేదని చెప్పడానికి నేను చాలా బాధపడుతున్నాను. నాకు తెలిసి 16, 17 వేలు అనే మాట కరెక్ట్ కాదు. కనీసం లక్షలలో సంఖ్య ఉంటుంది. మరొక విషయం. రెండవ ప్రశ్నకు గణాంక వివరాలు నిర్వహించారా అంటే, నాకు తెలిసి సైంటిఫిక్‌గా, స్టాటస్టికల్ సర్వే జరిగినట్లు లేదు. ఆన్సర్ చూస్తే జరగలేదనే అనిపిస్తోంది.

ఉ.10.00

నేను మీ ద్వారా గౌరవ మంత్రిగారిని ఒకటే కోరుతున్నాను. క్యాన్సర్ వ్యాధి గురించి మెడికల్ స్టాటిస్టిక్స్ ఇంతవరకు ఎప్పుడైనా తీసారా? లేకపోతే కనీసం ఇప్పుడైనా ఒక సైంటిఫిక్ పద్ధతిలో గణాంక వివరాలను తీస్తారా? మూడవ ప్రశ్నకు సమాధానం చెపుతూ, అవునండీ అని అన్నారు. ఇది చాల అబ్సర్డ్ . ఇది చాల అన్యాయమండీ. MNJ Hospital is a premier Regional Institute of Oncology. ఇక్కడ కూడ సరైన ట్రీట్‌మెంట్‌కు మెషిన్స్ లేవు. ఉన్న వాటిని సరిగ్గా వాడుకోవడం లేదు ఇవన్నీ చెప్పుకొంటూ పోతే, మీ టైమ్ కూడ వృధా అవుతుంది. నేను ఒకటే మీ ద్వారా మంత్రిగారిని రిక్వెస్టు చేస్తున్నాను. నిన్ననే మనం హాస్పిటల్స్ గురించి మాట్లాడుకొంటూ, ఎక్స్-రే ప్లాంట్లు లేవని చెప్పుకున్నాం . అయితే ఈ ఎం .ఎన్.జె. లో 1993లో ఎక్స్-రే ప్లాంట్ పెట్టారు. కాని అది రిపేర్‌కు వచ్చింది . దానికి కావలసిన ఒక చిన్న పార్ట్ లేకపోవడం వల్ల దానిని రిపేర్ చేయలేని పరిస్థితి ఉంది. రేపో, మాపో చచ్చిపోతాం, కాబట్టి కనీసం సరైన ట్రీట్‌మెంట్ అయినా దొరికితే, ఇంకొక సంవత్సరం అయినా బ్రతుకుతామనే చిన్న ఆశతో బ్రతికే క్యాన్సర్ రోగుల పరిస్థితి ఎంతో హృదయ విదారకంగా ఉంటుంది.అటువంటి వారికి కూడ సరైన పద్ధతిలో ట్రీట్‌మెంట్ ఇవ్వకపోవడం చాల విచారకరం . సరే మీ ఆన్సర్ అవునండి అని అంటే మాత్రం దానిని నేను డిస్‌ప్యూట్ చేయడం కష్టమవుతుందనుకోండి. ఎం.ఎన్.జె. లో certain instruments are required. Certain machinery is required. ఒకసారి మీరు ఆ హాస్పిటల్ వాళ్లతో స్టడీ చేయించినట్లయితే మీకు తెలుస్తుంది. I need not go into all these details. మా చుట్టు ప్రక్కల జిల్లాలకు చెందిన లక్షలాది క్యాన్సర్ రోగులందరికీ గుంటూరులో గల హాస్పిటలే శరణ్యం . అక్కడ ఒక్కొక్క ప్రయివేట్ నర్సింగ్‌హోమ్స్‌కు కూడ వేలాది మంది వస్తూంటారు. కాబట్టి గుంటూరు క్యాన్సర్ హాస్పిటల్‌కు సరైన పద్ధతిలో మెషినరీని సప్లయ్ చేయవలసిన అవసరం ఉంది. ఉన్న వాటిని కూడ సరిగ్గా యుటిలైజ్ చేసుకోవడం లేదు. మీ ద్వారా మంత్రిగారికి చిన్న సజేషన్. ఇక్కడ 23 మంది డాక్టర్లు ఎం.ఎల్.ఏ .లుగా ఉన్నారు, ఇన్‌క్లూడింగ్ అపోజిషన్ లీడర్. కాబట్టి మీరు వారందరితో ఒక మీటింగ్ పెట్టి వారి వారి ప్రాంతాల్లో మెడికల్ డిపార్టుమెంట్‌కు సంబంధించి ఏమేమి ప్రాబ్లమ్స్ ఉన్నాయో తెలుసుకొని, చర్చించి, పరిష్కారం చేయవలసిందిగా కోరుతున్నాను. There is nothing wrong in it. సరే వాటన్నింటిని ప్రక్కన పెట్టి, క్యాన్సర్ హాస్పిటల్‌కు కావలసిన మెషినరీని సరైన పద్ధతిలో సకాలంలో సప్లయ్ చేసే దానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందా? క్యాటగరికల్‌గా మాకు ఆన్సర్ కావాలి.

డా. ఎస్. అరుణ : రెస్పెక్టెడ్ మేడమ్ స్పీకర్, క్యాన్సర్ అనే వ్యాధి మానవాళికి ఒక సవాలుగా నిలిచిన మాట నిజమే. ప్రపంచ వ్యాప్తంగా సంభవించే మరణాల్లో 12శాతం క్యాన్సర్ వ్యాధి వల్లనే సంభవిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఏడు మిలియన్ల ప్రజలు ఈ వ్యాధికి గురవుతున్నారు. భారతదేశంలో 5 లక్షల మంది ప్రతి సంవత్సరం ఈ క్యాన్సర్ వ్యాధికి గురవుతున్నారు. మూడు లక్షల మంది ఈ వ్యాధికి గురై చనిపోవడం జరుగుతున్నది. మన రాష్ట్రంలో ఇనిస్టిట్యూట్ వైజ్ గణాంక వివరాలు తీసుకున్నట్లయితే, 1996లో 10,695, 1997లో10,025, 1998లో 12,346, 1999లో 12,082, 2000 నాటికి 16,235 మంది క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నట్లుగా వివరాలు తెలుపుతున్నాయి. అలాగే,1999లో డ్రెడెడ్ క్యాన్సర్‌కు గురైనవారు 1785 మంది, అంటే 24 శాతం ఉండగా, రెండు వేల సంవత్సరంలో అది 27 శాతంగా నమోదు అయింది. లంగ్ క్యాన్సర్ పేషెంట్స్ 301 మంది అంటే నాలుగు శాతం, అది ఇప్పుడు కూడ నాలుగు శాతంగానే ఉంది, బ్రెస్ట్ క్యాన్సర్ 563 మంది అంటే 8 శాతం నమోదు కాగా, అది ఇప్పుడు కూడ 8 శాతంగానే ఉంది. ఈ వివరాలన్నీ కూడ ఐ.సి.ఎం.ఆర్. వారు ఇవ్వడం జరుగుతుంది. భారతదేశంలోని ముంబాయి, చెన్నై, బెంగళూరులోని కిద్వాయ్ ఇన్‌స్టిట్యూట్ వాళ్లు ఐ.సి.ఎం.ఆర్ వాళ్లను అడిగితే హాస్పిటల్ బేస్డ్ డేటాను అందచేశారు. మన ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ వాళ్లు కూడ ఐ.సి.ఎం.ఆర్‌ను అడగడం జరిగింది. దానికి పర్మిషన్ వచ్చినట్లయితే మన రాష్ట్రంలో కూడ సరైన గణాంక వివరాలు తీసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. అట్లాగే, నేషనల్ క్యాన్సర్ కంట్రోల్ ప్రోగ్రామ్‌కు అనుసంధానంగా స్టేట్ క్యాన్సర్ కంట్రోలు బోర్డును రెండు జిల్లాల్లో ఏర్పాటు చేయడం జరిగింది. అటువంటివి మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా చేయాలని చెప్పి ఆ ప్రయత్నంలో ఉన్నామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

ఎం .ఎన్.జె. క్యాన్సర్ హాస్పిటల్‌లో మూడు కోబాల్ట్ మెషీన్స్ ఉన్నాయి. ప్రతి రో జు ఇక్కడ 200 మందికి ట్రీట్‌మెంట్ ఇవ్వడం జరుగుతున్నది. బ్రాకీ థెరపీ కొరకు రెండు అప్లికేటర్స్ ఉన్నాయి. అట్లాగే, సర్జరీ ఆఫ్ అంకాలజీ కొరకు 5 మంది సర్జెన్స్ ఉన్నారు. మెడికల్ అంకాలజీ కొరకు ఒక స్పెషలిస్ట్ ఉన్నారు. అదే విధంగా specialists are there for Pathology and Bio-chemistry. తరువాత ఇక్కడ గామా కెమెరా ఉంది. 1.5 కోట్ల రూ.ల వ్యయంతో ఆర్టీ స్టిమ్యూలేటర్‌ను కొనుగోలు చేయడానికి పూర్తి స్థాయి చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. దానిని అతి తొందరలోనే ఇన్‌స్టాల్ చేయడం జరుగుతుంది. దాని కొరకు ప్రభుత్వం తరఫున ప్రయత్నాలు జరుగుతున్నాయి. అదే విధంగా హెచ్.డి.ఆర్. బ్రాకీ థెరపీ కి కావలసిన మెషినరీని సెంట్రల్ గవర్నమెంట్ సహాయంతో కొనుగోలు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. గుంటూరులో కోబాల్ట్ థెరపీ ఉంది. బ్రాకీ థెరపీ అప్లీకేటర్స్ కొనుగోలు కొరకు రెండు లక్షలు రూ.ల ఎన్.ఆర్.ఐ. నిధులను డిపాజిట్ చేయడం జరిగింది. 'బార్క్ ' వారితో ఆర్డర్స్ ప్లేస్ చేయడం జరిగింది. ఆర్డర్ ఆఫ్ ప్రయార్టీ క్రింద ఇస్తామని వారు చెప్పడం జరిగింది. అది రాగానే గుంటూరులోని కాకాని క్యాన్సర్ హాస్పిటల్‌లో ఇన్‌స్టాల్ చేసి, పేషెంట్స్‌కు ట్రీట్‌మెంట్ ఇవ్వడం జరుగుతుంది . ఎక్కడ కూడ ఇన్‌అడిక్వేట్ ట్రీట్‌మెంట్ లేదు. క్యాన్సర్ పేషెంట్స్‌కు కావలసిన ట్రీట్‌మెంట్ ఇవ్వడం జరుగుతున్నది . దానితోపాటు, అన్ని టీచింగ్ ఇనిస్టిట్యూట్స్‌లో క్యాన్సర్‌కు సంబంధించి, క్రీమో థెరపీ, రేడియో థెరపీ, సర్జికల్ థెరపీ ఇస్తున్నాం . ఎక్కడ అయినా దేనిని అయినా అప్‌గ్రేడ్ చేసుకోవలసిన అవసరం ఉంటే తప్పకుండా చేస్తాం . గౌరవ సభ్యులు మాట్లాడుతూ, డాక్టర్లు నుండి ఎం.ఎల్.ఏ .లు అయిన వారితో సంప్రదింపులు జరపాలని మంచి సలహా ఇవ్వడం జరిగింది. తప్పకుండా వారి సహాయ సహకారాలు తీసుకొంటామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

## మలక్‌పేట శ్రీరామచంద్రస్వామి దేవాలయంలో సొమ్ము దుర్వినియోగం

ప్రశ్న నెంబరు 60(1640-జె)

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియచేస్తారా?

(అ) మలక్‌పేట ప్రభుత్వ కాలనీలో (ఎం .పిక్వార్టర్సు) ఉన్న శ్రీరామచంద్రస్వామి దేవాలయం (శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ) దేవాదాయ చట్టం క్రింద రిజిస్ట్రేషన్ నెం . 475గా ఉన్న మాట వాస్తవమేనా?

(ఆ) అయితే, వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తూ, సస్పెండయి, తనకు తానుగా ట్రస్టీనని చెప్పుకుంటున్న శ్రీ సి.లక్ష్మణ మూర్తి అనేక సంవత్సరాల నుండి శ్రీరామనవమి ఇతర పండుగలను జరిపే నెపంతో భక్తుల నుండి వసూలు చేసిన లక్షలాది రూపాయలు, దేవస్థాన మల్గీల నుండి ఆర్జిస్తున్న రాబడిని దుర్వినియోగం చేస్తున్న మాట వాస్తవమేనా?

(ఇ) సదరు వ్యక్తి, దేవాదాయ అధికారులతో లాలూచీపడి, ఏక ట్రస్టీగా నామినేటు చేయబడి, గత అనేక సంవత్సరాలుగా అకౌంట్లను ఆడిట్ చేయకుండా వ్యహారాలను చక్కబెట్టు కోగలిగాడన్న మాట కూడ వాస్తవమేనా?

(ఈ) అయితే, ఈ విషయంలో ఏదైన విచారణను జరిపి, అపరాధిని శిక్షించడం జరుగుతుందా?

దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ డి.శివరామరాజు):

(అ) అవునండీ.

(ఆ)లేదండీ. లక్ష్మణమూర్తి తనకు తానుగా ట్రస్టీ గా వ్యవహరించడం లేదు. కాని, ఆయనను సంబంధిత దేవాదాయ శాఖ సహాయ కమీషనర్ దేవాదాయ చట్టంలోని నిబంధనల క్రింద ఏకైక ట్రస్టీగా నియమించారు. ఈ అధికారి, వాణిజ్య పన్నుల శాఖ నుండి పదవీ విరమణ చేసిన సహాయ కమీషనరు 1994-1995, 1999-2000 వరకు ఉన్న సంవత్సరాలలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవాన్ని జరిపించడం కోసం రూ.1,83,355 ల మొత్తాన్ని ఆయన వసూలు చేశారు. అదే విధంగా ఆరు మల్గీల్లో 5 మల్గీలకు అద్దె క్రింద నెలకు రూ.2350 ల మొత్తాన్ని వసూలు చేయడం జరుగుతున్నది. వాటిలో ఒకమల్గీ ఖాళీగా ఉన్నది. నిధులు దుర్వినియోగం అయినట్లు తెలియరాలేదు.

(ఇ) లేదండీ . స్థానిక దేవాదాయ ఇన్స్‌పెక్టర్ క్షుణ్ణంగా సరిచూసిన చట్టబద్ధమైన రిటర్న్‌లను ఆయన శాఖకు సమర్పిస్తున్నారు.

(ఈ) లోకల్ ఫండ్ అండ్ ఆడిట్ డైరక్టర్ అకౌంట్లను సవివరంగా తనిఖీ చేయడం జరుగుతుంది. ఎవరైనా దోషి అని తెలిసినట్లయితే, వెంటనే తగిన చర్యను తీసుకోవడమవుతుంది.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఈ దేవాలయ ట్రస్టీ కాలపరిమితి ముగిసిన తరువాత, ఒకరినే ఏకైక ట్రస్టీగా నియమించడం వల్ల దేవస్థానానికి సంబంధించిన డబ్బులు మిస్‌యూజ్ అవుతున్నాయి. ప్రాపర్‌గా పూజలు కాని, ప్రోగ్రామ్స్ కాని జరగడం లేదు. కాబట్టి ఫుల్ ఫ్లెడ్జెడ్ కమిటీని ఎప్పటిలోగా వేస్తారు? అదే రకంగా రాష్ట్రంలోని మిగతా దేవాలయాలకు ఎప్పటిలోగా ట్రస్టీలను నియమిస్తారు?

శ్రీ డి.శివరామరాజు: అధ్యక్షా, ట్రస్టీలను ఎప్పటిలోగా వేస్తారని గౌరవ సభ్యులడిగారు. రేపటి నుండే మొదలు పెడతాం .

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: రేపు అంటే ఎప్పుడు ? గోడ మీద రేపా? స్పెసిఫిక్‌గా చెప్పండి.

శ్రీ డి.శివరామజు : రేపటి నుండే మొదలుపెడతాం అని చెప్పాను. ముందుగా నోటిఫికేషన్ జారీ చేసి, అప్లికేషన్స్ కాల్‌ఫర్ చేయడం జరుగుతుంది. వచ్చిన అప్లికేషన్స్ పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: డేట్ ఏదైనా చెప్పండి. రేపు అంటే 24,ఫిబ్రవరి,2001నే కదా.

శ్రీ డి.శివరామజు: ఇంద్రసేనారెడ్డిగారు, రేపు మీరు, నేను కలిసి ఆ టెంపుల్‌కు వెళ్దాం . పరిశీలిద్దాం . అవకతవకలకు పాల్పడినట్లు ఋజువు అయితే, వెంటనే ఆ ట్రస్టీని సస్పెండ్ చేసి, అక్కడికక్కడే కొత్తవారితో ఒక కమిటీని వేద్దాం సరేనా. మీరు రేపు రండి.
ఉ. 10.10

మేడమ్ స్పీకర్:- జీరో అవర్.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ మేడమ్.

మేడమ్ స్పీకర్:- మైసూరారెడ్డిగారు జీరో అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ వుంటుందా చెప్పండి. మీకు తెలియనిది ఏమి వున్నది.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:-జీరో అవర్ కన్నా ముందు మేడమ్. రూల్ 251 క్రింద షార్ట్ నోటీస్ క్వశ్చన్స్ తీసుకోవాలి. ఇప్పటికే సమావేశాలు ప్రారంభమై ఏడవ రోజు అవుతున్నది. ఇది సభ్యుల ప్రివిలేజ్‌కు సంబంధించినది.

మేడమ్ స్పీకర్:- షార్ట్ నోటీస్ క్వశ్చన్స్ రేపటి నుండి తీసుకోవడం జరుగుతుంది. శాసన సభా కార్యదర్శిగారికి ఆల్‌రడీ ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది.

## జీరో అవర్

డా. ఎం. తిప్పేస్వామి (పలమనేరు) :- మేడమ్, ఈ రోజు దళితులకు సంబంధించిన ఒక ప్రధాన సమస్యను ప్రస్తావిస్తున్నాను గనుక దయవుంచి కాస్తా ఎక్కువ సమయం ఇవ్వాలని కోరుతున్నాను. ఈ మధ్య కాలంలో దళితులకు రక్షణ, భద్రత రెండు కరువయ్యాయి. దళితుల పట్ల అన్యాయాలు, అక్రమాలు చాలా ఎక్కువయ్యాయి. దళితులకు పూర్తిగా సామాజిక న్యాయం లేకుండా పోయింది. దీనికి తాజా ఉదాహరణ చిత్తూరు జిల్లాలో మండల కేంద్రమైన మొలకల చెరువు గ్రామంలో పురాతన శివాలయం వున్నది. ఆ ఊరు పుట్టినప్పటి నుంచీ దళితులకు ఆ ఆలయంలోకి ప్రవేశం లేదు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని దళితులు గుడిలోకి వెళ్లి పూజలు చేయాలనే ఉద్దేశ్యంతో పోలీసుల సహాయంతో గుడిలోకి వెళ్లిన దానికి ప్రతిఫలంగా గ్రామంలోని పెత్తందారులందరు కలసి దళితులను గ్రామం నుంచి బహిష్కరించారు. వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆకలితో అలమటిస్తున్నారు. దళితులను గ్రామ బహిష్కరణ చేయించిన వాళ్లను శిక్షించాలి. ఇదొక్కటే కాదు, ఇలాంటివి చాలా జరుగుతున్నయి. విజయనగరం, విశాఖపట్టణం, చిత్తూరు, రాయలసీమ జిల్లాలలో చాలా చోట్ల

దళితులకు న్యాయం జరగడం లేదు. గత అసెంబ్లీ సమావేశాలలో ఇదే హౌస్‌లో చెప్పడం జరిగింది. కడప జిల్లా చిట్వేల్ మండలంలో దళితులకు అన్యాయం జరిగింది. ఇప్పటికి కూడా వాళ్లకు సామాజిక న్యాయం జరగలేదు. భూములు ఇవ్వలేదు. అక్కడ వుండే దళితులకు ప్రభుత్వం ఏమి చేస్తున్నదనే ప్రశ్న వస్తున్నది. ఈ ప్రభుత్వాన్ని తమరు ఆదేశించాలి. ముఖ్యమంత్రిగారి స్వంత జిల్లాలో కూడా చాలా అన్యాయాలు జరుగుతున్నాయి. దీని మీద ప్రభుత్వం వెంటనే
స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, సభ్యులు వెలిబుచ్చిన దానిని నోటు చేసుకున్నాను. తప్పనిసరిగా చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎం. ధర్మారావు (హన్మకొండ) :- అధ్యక్షా, నేను ప్రస్తావిస్తున్న విషయం ఆరోగ్యశాఖా మంత్రిగారికి సంబంధించినది. వారు సభలో వుంటే బాగుండేది. జీరో అవర్‌లో అడిగిన విషయానికి ప్రత్యక్షంగా సంబంధిత మంత్రిగారు సమాధానం చెబితే బాగుంటుంది. గత సమావేశాలలో కూడా ఈ ప్రశ్న వేయడం జరిగింది. సమధానం ఇచ్చారు. ఆచరణలో మటుకు ఈ రోజు వరకు నోచుకోలేదు. దురదృష్టం ఏమిటంటే మరల ఈ విషయాన్ని ఈ రోజు ప్రస్తావించే పరిస్థితికి వచ్చింది. రాష్ట్రంలో సి.టి. స్కాన్ ఏర్పాటుకు ప్రభుత్వం మూడు టీచింగ్ హాస్పటల్స్‌ను సెలెక్ట్ చేసినట్లుగా, అందులో వరంగల్ హాస్పటల్ చోటు చేసుకోకపోవడం దురదృష్టకరం. వరంగల్ ఎం.జె.ఎం. హాస్పటల్‌లో సి.టి.స్కాన్ పెట్టిస్తానని స్వయాన ముఖ్యమంత్రిగారు హామీ ఇవ్వడం జరిగింది. ఆ హామీని మరల ఇప్పుడు గుర్తు చేస్తున్నాను. ఆ హామీని ఆచరణలోకి తీసుకురావడానికి ఇంకా ఎంత కాలం పడుతుంది? లేక ఈ సి.టి. స్కాన్ అనేది వరంగల్ ప్రజలకు కేవలం కలల మాదిరిగానే మిగిలిపోతుందా? మిగతా హాస్పటల్స్‌లో కూడా దీనిని ఎక్స్‌టెండ్ చేసే విషయం మీద రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన సమధానం ఇచ్చినట్లయితే బాగుంటుంది. కె.జి.హెచ్., ఉస్మానియా హాస్పటల్, కర్నూలులోని హాస్పటల్, ఎం.జె.ఎం. హాస్పటల్స్‌లో సి.టి.స్కాన్ లేనందున ఈ నాలుగు హాస్పటల్స్‌లో ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారు?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- గౌరవ సభ్యులు చెప్పిన నానిని నోటు చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారికి తెలియజేసి చర్య తీసుకోవడం జరుగుతుంది.

جناب سید سجاد - محترمہ اسپیکر صاحبہ آپ کے ذریعہ وزیر سیول سپلائیز کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ شہر حیدر آباد میں غریب لوگوں کو راشن کارڈ نہیں دیا جارہا ہے - اس کے بعد اقلیتی لوگوں کے ساتھ جو تعصب سیول سپلائیز والے کرر ہے ہیں - کیا یہ حکومت کا اشارہ ہے؟ سیول سپلائیز کے سرکل نمبر 5 کا A.S.O مسٹر شنکر راؤ مسلم اقلیتی لوگوں کے سفید کارڈ کو پنک کارڈ میں نامیں پوچھ پوچھ کر تبدیل کر رہا ہے - شہر حیدر آباد میں اس طرح سے تعصب برتا جارہا ہے - سفید کارڈ سے پنک کارڈ میں تبدیلی کیوں کی جارہی ہے؟ غریب لوگوں کے کھانے کا مسئلہ ہے - اس تعلق سے میں نے منسٹر صاحب سے بالمشافہ توجہ دلایا تھا - اقلیتی لوگوں کے ساتھ حکومت بہت کچھ کرنے کا وعدہ کرتی ہے لیکن یہاں پر نامیں پوچھ پوچھ کر مسلم اقلیتی لوگوں کے سفید کارڈ کو پنک کارڈ میں تبدیل کردے رہے ہیں - میں حکومت سے مطالبہ کرتا ہوں کہ فوری اس A.S.O. کو معطل کریں اور اس کی تحقیقات کروائی جائے - اور اس کی اطلاع ہمیں دی جائے - غریب لوگوں کو کارڈ دینا جو بند کردیئے ہیں اس کو پھر سے جاری کیا جائے -

SRI N. JANARDHAN REDY: I have noted down what the Hon'ble Member told just now and I will take necessary action.

ఉ.10. 20

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో జరిగిన స్టేషనరీ కుంభకోణంలో రు. 80 లక్షలు దుర్వినియోగం అయినాయని అప్పుడున్న ఏసిబి డైరెక్టర్ రాములు గారు నివేదిక కూడా యిచ్చారు. కానీ దీని మీద ఏ రకమైన చర్య లేదు. గురుకుల విద్యాలయం డైరెక్టర్ గారు మాత్రం యూనియన్‌కు సంబంధించిన ముగ్గురిని దీనికి సంబంధించి సస్పెండ్ చేశారు. మొత్తానికి మొత్తం అవినీతిమయమైన చర్యల వల్ల అందరికందరు సమ్మెకు దిగుతున్నారు. ఈ డబ్బు పూర్తిగా దళిత విద్యార్థులకు సంబంధించినది. అందులో రు. 80 లక్షలు దుర్వినియోగం అయిందని చెప్పినందుకు సస్పెండ్ చేయడం జరిగింది. ఈ సస్పెన్షన్ సరి కాదని మంత్రిగారు చెప్పినప్పటికీ అధికారి అయిన రంజిత ఠాకూర్ ఆచార్య పట్టించుకోకపోవడం బాధాకరమైన విషయం . పత్రికల్లో వచ్చినా ఎందుకు మౌనం వహిస్తున్నారు? '' గురుకుల విద్యార్థుల డయట్ ఛార్జెస్‌కు సంబంధించి భారీ కోత'' , '' విద్యార్థుల సొమ్ము స్వాహా'' అని పత్రికల్లో వచ్చింది. దీనికి సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా సిబ్బంది సమ్మెకు దిగుతున్నారు. దళిత విద్యార్థులు పరీక్షలు వ్రాసే సమయం వచ్చింది. దీన్ని సానుకూలంగా పరిష్కరించవలసిన అవసరం వుంది. ప్రత్యేకించి రంజిత ఠాకూర్ ఆచార్య ఉద్యోగులను వేధిస్తోంది. '' భర్త కొట్టినందుకు కాదు గానీ సవితి నవ్వినందుకు బాధగా వుంది '' అన్నట్లుగా అవినీతిని బయట పెట్టినందుకు ఈ అధికారికి కోపం వస్తే ఎలా అధ్యక్షా?

శ్రీమతి కె. పుష్పలీల: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. పూర్తి వివరాలు సేకరించి వారిపై యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ బి. జనార్దన్ (చిన్నూరు) : అధ్యక్షా, ముందు చిన్న విన్నపం . తరువాత జీరో అవర్ మెన్షన్ చేస్తాను. ఈనాడు మన రాష్ట్రంలో రెండు బై ఎలక్షన్స్ అవుతూ వున్నాయి. కౌంటింగ్ జరుగుతోంది. మేము ఉదయం ఎనిమిదిన్నర గంటలకే హౌస్‌లో వచ్చి కూర్చుంటున్నాము. కౌంటింగ్ సమాచారం కొరకు, అటువైపు వారు, ఇటువైపు మేము టెన్షన్‌తో వున్నాము. దయచేసి సమాచారం వుంటే సభముందు పెట్టండి. జీరో అవర్‌లో గత శాసనలో కూడా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేశాను. ఇది సింగరేణి కాలరీస్‌కు సంబంధించిన యిస్యూ.

(ఇంటరప్షన్స్)

శ్రీ డి. నాగేందర్: మేడమ్ స్పీకర్, ఈ హౌస్‌లో ఈ విలువైన సమయాన్ని వృథా చేయడానికి వీలు లేదు. ఎన్నికల ఫలితాలు వేరేగా తెలుసుకోమనండి.

శ్రీ బి. జనార్దన్: మేడమ్ స్పీకర్, నాగేందర్ గారు నన్ను డిస్టర్బ్ చేస్తున్నారు. సింగరేణి కాలరీస్ సౌత్ ఇండియాలోనే పెద్ద యిండస్ట్రీ . లక్షా పదివేల పై చిలుకు కార్మికులు పనిచేస్తున్నారు. రెండు నెలల క్రితం వేజెస్ అగ్రిమెంట్ జరిగింది. అయినప్పటికీ రెండు నెలల వేజెస్ వారికి యింకా చెల్లించలేదు. వేజెస్ కొరకు కార్మికులు ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకొని , కార్మికులకు చెల్లించవలసిన వేజెస్ చెల్లించాలని కోరుతున్నాను.

శ్రీ సి. కృష్ణయాదవ్: గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. సత్వర చర్యలు తీసుకుంటాము.

శ్రీ యన్. ఆంజనేయులు (యల్లారెడ్డి) : అధ్యక్షా, ఇది ఆర్ అండ్ బి మంత్రిగారికి సంబంధించిన అంశం . మంత్రిగారు సభలో లేరు. మన రాష్ట్రంలో వున్న ప్రధానమైన హైవేస్‌లో కెకెపై ( కరీంనగర్, కామారెడ్డి, ఎల్లారెడ్డి) ఒకటి. 140 కిలోమీటర్లలో 117 కిలోమీటర్లు పూర్తి స్థాయిలో అభివృద్ధి అయింది. 23 కిలోమీటర్లు నా నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో వున్న రోడ్డు పరిస్థితి అధ్వాన్నంగా వుంది. మోకాలిలోతు గుంతలు వున్నాయి. విఐపిస్ అక్కడకు రావడంలేదు. ఆరోడ్డుకు బిటి లేదు. 1995లో సైక్లోన్ వర్క్సులో యిన్‌క్లూడ్ అయినా యింకా టేకప్ చేయలేదు. చెరుకు బండ్లు రు. 30 ఎక్కువ యిస్తే గానీ రావడం లేదు. వాహనాలు కూడా చెడిపోతున్నాయి. హైవే మీద వున్న మూడు బ్రిడ్జెస్‌లో ఒకటి కూలిపోయింది. మరొక రెండు కూలిపోవడానికి సిద్ధంగా వున్నాయి. ఆ రోడ్డును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయవలసిందిగా కోరుతున్నాను. మంత్రిగారు, ఇంజనీర్ ఇన్ ఛీఫ్ దీన్ని పరిశీలించి తగు చర్యలు చేపట్టవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్ అయ్యన్నపాత్రుడు: సంబంధిత మంత్రిగారికి చెప్పి వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ గుమ్మడి నరసయ్య (ఎల్లందు) : మేడం స్పీకర్, తూర్పు గోదావరి జిల్లాలోని ముస్కపల్లి ప్రాంతంలో గోదావరి నది లోతట్టు ప్రాంతంలో రొయ్యల చెరువులు త్రవ్వుతున్నారు. అక్కడ దళిత సొసైటీ వారికి కొంత భూమి యిచ్చాము. ఈ చెరువుల వల్ల ఆ భూములకు నష్టం వాటిల్లుతోంది. అంతేకాకుండా ఈ చెరువుల కారణంగా గోదావరిలో అలలు ఎక్కువగా వచ్చినప్పుడు ఆ అలలు చెరువుల గట్లకు తగిలి ఆ దిగువ గ్రామాలకు నష్టం వాటిల్లుతోంది. నష్టం, ప్రమాదం రెండూ వున్నాయి. ఎన్నోసార్లు అధికారులకు, మంత్రులకు వినతిపత్రాలు యిచ్చాము. చెరువుల పని స్పీడ్‌గా జరుగుతున్నందున ఆపు చేయించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె.ఇ. ప్రభాకర్: సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము. తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ డి. నాగేందర్: మేడమ్ స్పీకర్, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

మేడమ్ స్పీకర్: నేను ఎలౌ చేయడం లేదు.

శ్రీ డి. నాగేందర్: మేడమ్, మైక్ యివ్వండి.

మేడమ్ స్పీకర్: అండర్ విఛ్ రూల్?

శ్రీ డి. నాగేందర్: నేను రూల్ కోట్ చేస్తాను. హైదరాబాద్ డ్రింకింగ్ వాటర్ ప్రాబ్లంకు సంబంధించి . . .

మేడమ్ స్పీకర్: నేను ఎలౌ చేయడం లేదు.

శ్రీ డి. నాగేందర్: నేను రూల్ కూడా మెన్షన్ చేస్తాను మేడమ్ . హైదరాబాద్ డ్రింకింగ్ వాటర్‌కి సంబంధించి మేము యిచ్చిన 304 నోటీసు గత రెండు రోజులుగా డిస్కషన్‌కు రాలేదు. ఇంత నెగ్లిజెన్స్ ఎందుకు?

మేడమ్ స్పీకర్: సంతాప ప్రతిపాదన .....

శ్రీ డి. నాగేందర్: వాట్ ఈజ్ దిస్?

మేడ మ్ స్పీకర్: మరొక రెండు 304 నోటీసులు కూడా తీసుకోవడం జరుగుతుంది. కృష్ణా జలాలకు సంబంధించి ఓవైసి గారు 304 క్రింద నోటీసు యిచ్చారు. దానిలోని సిగ్నటరీస్ అందరికీ యిచ్చాము. గవర్నర్ గారి ప్రసంగం గురించి ముఖ్యమంత్రి గారు జవాబు చెబుతూ వన్ వీక్‌లో మీటింగ్ పెడతామని చెప్పారు. తరువాత 304 నిబంధన తీసుకుంటామంటే సభ్యులందరూ అంగీకరించారు. మీటింగ్ తరువాత 304 తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ డి. నాగేందర్: ఒక్క దాని మీద కూడా యాక్షన్ తీసుకోవడం లేదు. రు. 10 కోట్లు యిస్తామన్నారు, ఒక్క పైస యివ్వలేదు.

మేడమ్ స్పీకర్: బడ్జెట్ సందర్భంగా మాట్లాడండి .

శ్రీ డి. నాగేందర్: డేట్ చెప్పండి. మెంబర్స్‌తో మీటింగ్ పెట్టలేదు. ఏమి చేసింది ఈ ప్రభుత్వం? రు. 10 కోట్లు ఈ హౌస్‌లో ముఖ్యమంత్రి ఎనౌన్స్ చేసి, ఇప్పటి వరకు ఒక్క పైసా యివ్వలేదు.

మేడమ్ స్పీకర్: మీ బిహేవియర్ నాకు అర్థం కావడం లేదు. కూర్చోండి. హౌస్ సక్రమంగా జరగడానికి కోఆపరేట్ చేయరా? ఇది టూ మచ్.

( ఇంటరప్షన్స్)

ఉ.10.30

## సంతాప ప్రతిపాదన

## మాజీ సభ్యులు శ్రీ ఎమ్. నాగభూషణం గారి మృతి పట్ల

మేడమ్ స్పీకర్:- ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాసన సభా సభ్యులు శ్రీ ఎమ్. నాగభూషణం గారి మృతి పట్ల ఈసభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ ఎమ్. నాగభూషణం గారు 1983-85 సంవత్సరములలో గుంటూరు జిల్లా కూచినపూడి నియోజక వర్గమునకు శాసన సభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు మత్స్యకారుల మరియు పేద వర్గాల అభ్యున్నతికై ఎంతో కృషి చేశారు. వీరు కొంత కాలంగా పక్షవాతంతో బాధపడుతూ 2000, డిసెంబరు 29 వ తేదీన మరణించారు. వీరి వయస్సు 57 సంవత్సరాలు.

వీరి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిముషముల పాటు మౌనం పాటిద్దాము.

## ప్రభుత్వ బిల్లులు

## 1. 2001 హైదరాబాదు నగరపాలక సంస్థల (సవరణ) బిల్లు

SRI Y.RAMAKRISHNUDU,(Deputising the Minister for Municipal Administration and Urban Development): Madam Speaker, I beg to move:

"That leave be granted to introduce the Hyderabad Municipal Corporations (Amendment) Bill, 2001."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Hyderabad Municipal Corporations (Amendment) Bill, 2001."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## 2. 2001 ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (సవరణ) బిల్లు

SRI Y.RAMAKRISHNUDU, (Deputising the Minister for Municipal Administration and Urban Development): Madam Speaker, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2001."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2001."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## 3. 2001 ఆంధ్రప్రదేశ్ పట్టణప్రాంతాల (అభివృద్ధి) (సవరణ) బిల్లు

SRI Y.RAMAKRISHNUDU, (Deputising the Minister for Municipal Administration and Urban Development): Madam Speaker, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Urban Areas (Development)(Amendment) Bill, 2001.

MADAM SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Urban Areas (Development)(Amendment) Bill, 2001.

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## 304 నిబంధన క్రింద ప్రస్తావించబడిన అంశము

## నల్గొండ జిల్లా, సంస్థా నారాయణపురం కార్లగడ్డ తండాకు చెందిన గిరిజన మహిళపై సి.ఆర్.పి.ఎఫ్. జవాన్లు జరిపిన అత్యాచారాన్ని గురించి

నల్గొండ జిల్లా, సంస్థా నారాయణపురం మండలానికి చెందిన ఎ. లక్ష్మి అనే గిరిజన మహిళను సామూహిక మాన భంగం చేశారనే విషయానికి సంబంధించి :

SRI P.GOVARDHAN REDDY (Munugode) : This belongs to my Constituency. Let me tell the facts first.

MADAM SPEAKER: I will allow to speak later. I will give you the opportunity.

శ్రీ గద్దె బాబూ రావు:- అధ్యక్షా, మేము కూడా దానికి మొదటనే 304 నోటీసు ఇచ్చాము.

శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి:- మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చిన దాని మీద వారికి ముందు అవకాశం ఇస్తున్నారు. ఇది ఎక్కడి న్యాయం?

మేడమ్ స్పీకర్:- వారు అప్పటికే 304 ఇచ్చారు.

శ్రీ గద్దె బాబూ రావు:- మేడమ్, మేము కూడా దీనికి మొదటనే 304 ఇవ్వడం జరిగింది. 16 మధ్యాహ్నం 3 గంటలకు ప్రజలకు రక్షణ కల్పించవలసిన జవానులే పట్టపగలు ఈ మాదిరిగా అత్యాచారం, మాన భంగం చేయడం ఇది సభ్య సమాజమే సిగ్గుతో తల వంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. దీనిని అందరమూ కుడా ముక్త కంఠంతో ఏకగ్రీవంగా ఖండించవలసిన అవసరం ఉంది.

అధ్యక్షా, నల్గొండ జిల్లా సంస్థాన నారాయణపూర్ మండలం,, వాయిల్లపల్లి గ్రామం, పోర్లిగడ్డ తండాకు చెందిన లంబాడీ కులానికి చెందిన అంబోతు లక్ష్మి అనే ఆమె 16 మధ్యాహ్నం మూడు గంటలకు చౌటుప్పల్‌లో పని చేస్తున్న ఆమె భర్త దగ్గరకు బయలుదేరి వెళుతున్నది. అయితే ఆమెతోబాటు ఒక చిన్న పిల్ల 5, 6 సంవత్సరాలు ఉన్న సుజాత అనే ఆమె మేనకోడలును తోడుగా తీసుకు వెళుతున్నది. గుడిమల్కాపూర్ దగ్గర వెహికల్స్‌ను చెక్ చేస్తూ ఉన్న సమయంలో ఆమె ఒక జీపులో ప్రయాణం చేస్తుంటే ఆ జీపును చెక్ చేస్తూ దానిలో ఉన్న ఆమెను చెక్ చేస్తూ, ఆమె దగ్గర 5 లీటర్ల సారా ఉంది అనే ఉద్దేశ్యంతో సిఆర్‌పిఎఫ్ జవానులు ఆమెను క్రిందకు దించడం జరిగింది. దించిన తరువాత ఆవిడను వెంటనే పంపించలేదు. ఆమె ఎంత మొత్తుకున్నా వినలేదు. రోడ్ పక్కనే ఒక కమ్యూనిటీ హాల్ ఉంటే దానిలో ఆవిడను భయపెట్టి సారా తీసుకు వెళుతున్నావు అని చెప్పి అక్కడే కూర్చోవలసిందిగా చెప్పారు. ఆ చిన్న పిల్లను వెంట తీసుకుని వెళ్లనివ్వకుండా చెట్టు క్రింద కూర్చోబెట్టి లక్ష్మి అనే ఆమెను మాత్రం కమ్యూనిటీ హాలులోకి పంపించడం జరిగింది. ఆ తరువాత కొంతసేపటికి ఆమెను తనిఖీ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ బాధితురాల దగ్గరకు మొదట ఒక జవాను వెళ్లి నీ దగ్గర సారా ఉంది నీ మీద కేసు పెట్టాలి అని బెదిరించి ఆవిడపై అత్యాచారం చేయడం జరిగింది. ఈ సంఘటన ఆ జవానుతో పోకురా మిగిలన నలుగురు ఒకరి తరువాత ఒకరు ఆమె పై అత్యాచారం చేయడం జరిగింది. ఇది చాలా దారుణమైన విషయం. సహించరాని, క్షమించరాని విషయం అని మీకు మనవి చేస్తున్నాను. అయితే ఈ సంఘటన జరిగిన తరువాత ఆమె తిన్నగా చౌటుప్పల్‌కు పోకుండా తండాకు తిరిగి వెళ్లడం జరిగింది. వెళ్లిన తరువాత ఆవిడ ఆరోగ్యం బాగోక, ఈ విషయం బయటకు చెప్పుకోలేని పరిస్థితిలో ఆవిడ అత్తగారికి, కుటుంబ యజమానికి ఒకరోజు ఆలస్యంగా ఇది చెప్పడం జరిగింది. 19 వ తేదీన ఆవిడ పోలీసు స్టేషన్‌లో ఒక రిపోర్టు కూడా ఇవ్వడం జరిగింది. అయితే ఈ లోపుల సంస్థనారాయణపూర్‌లో ప్రజలు, సంఘాలు అందరూ కలసి రాస్తా రోకో చేసి ఆవిడకు ధైర్యం చెప్పి ఈ రిపోర్టు పోలీసు స్టేషన్‌లో

ఇప్పించడం జరిగింది. కేసు రిజిస్టర్ చేసుకున్నారు. చేసుకున్న తరువాత పరీక్ష నిమిత్తం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. హాస్పిటల్‌కు పంపించిన తరువాత ఆవిడ దగ్గర ఉన్న సాక్ష్యానికి పనికి వచ్చే బట్టలను పరీక్ష నిమిత్తం పంపించడం జరిగింది. అలాగే ఈ సిఆర్‌పిఎఫ్ ఎవరైతే అత్యాచారం చేశారో వారి దగ్గర నుంచి కూడా బ్లడ్ సాంపుల్స్ తీసి వారి దగ్గర కూడా సాక్ష్యానికి సరిపోయే వస్తువులను తీసి వాటినీ ఫింగర్ ప్రింట్స్‌ను లాబరేటరీస్‌కు పంపించడం జరిగింది. అయితే ఈ జాప్యాన్ని నివారించడం కోసం నేను మనవి చేసేది ఏ వస్తువులు అయితే లభ్యం అయ్యాయో ఆ వస్తువులను అన్నిటిని వెంటనే పరీక్ష చేసి ఎక్కువ కాలం తీసుకోకుండా దీని మీద రిజల్టు తీసుకు రావాలని మీకు నేను మనవి చేస్తున్నాను. అయితే ఆ తరువాత ఉన్నతాధికారులు కూడా ఆ జరిగిన స్థలానికి వెంటనే వెళ్లి వీక్షించడం జరిగింది. దాని పైన వెంటనే చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ జరిగిన సంఘటన అన్నది చాలా విపరీతమైనది. దుర్మార్గమైనది. దీనిని ఎవరూ కాదనడం లేదు.

(డా. ఎమ్.వి. కృష్ణారావు అధ్యక్షస్థానంలో ఉన్నారు)

ఆవిడ పైన అతి దారుణంగా అత్యాచారం చేసిన తరువాత ఆవిడ స్పృహ కోల్పోతే ఆ పిల్ల ఏడుస్తుంటే అప్పుడు ఆవిడ స్పృహలోకి వచ్చిన సంఘటన మీకు తెలియజేస్తున్నాను.

ఉ.10.40

అయితే దీనిపైన వెంటనే చర్యలు తీసుకుని దీనికి సంబంధించిన వారిని వెంటనే అరెస్టు చేయాలని కోరుతున్నాను. అరెస్టు కాదు ముందుగా సస్పెండు చేయాలని హోం మినిస్టరు గారిని కోరుతున్నాను. బాధితులకు అన్ని రకాలుగా రక్షణ కల్పించాలి. ఎక్స్‌గ్రేషియా కూడా ఇంత అని కాకుండా ఎంతయితే న్యాయబద్ధంగా ఉంటుందో అంత ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతున్నాను.

( అంతరాయం)

( కాంగ్రెసు పక్ష సభ్యుల నుద్దేశించి) ఐదు లక్షలని, పది లక్షలనీ మీరు నిర్ధారిస్తారా? మీరు చెప్పడమే కాదు మేమూ చెబుతున్నాం. దీనికి మీరు చెప్పాల్సిన అవసరం లేదు. మీరు చెప్పేది మీరు చెప్పండి. జరిగిన వాస్తవం చెబుతున్నాను. ఎక్కడా దాయలేదు. మొత్తం అంతా చెబుతున్నాము. మా అభిప్రాయం స్పీకరు గారి ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాము.

అధ్యక్షా, ఈ ప్రభుత్వానికి దళితులన్నా, వీకర్ సెక్షన్సు అన్నా, వారికి జరిగే అన్యాయాలన్నా ఏవి జరిగినా వారిని ఆదుకోడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకుంటుంది. బాధితురాలికి ఎక్స్‌గ్రేషియాయే కాకుండా, ఒక ఇంటి స్థలాన్ని గాని, ఇల్లును గాని వారి గ్రామంలో గాని, ఎక్కడైనా గాని ఇవ్వాలని మంత్రి గారిని కోరుతున్నాను. తర్వాత, వారి పిల్లలకు విద్య, వైద్య సదుపాయాలు కల్పించాలి. ఇటువంటి సందర్భాలలో కేసులు పెట్టడం, సస్పెండు చేయడం, అరెస్టు చేయడం అని కాదు. చట్టాన్ని మార్చి అయినా సరే, చట్టంలో మార్పులు తెచ్చి అయినాసరే, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు, సభ్యసమాజం సిగ్గు పడే ఇటువంటి చర్యలు జరగకుండా వారిని కఠినంగా శిక్షించాలి. అవసరమైతే ఉరి వేసినా తప్పు లేదు. ఇది నా వ్యక్తిగత అభిప్రాయ మని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి:- అధ్యక్షా, నారాయణపూర్ పోలీస్ స్టేషన్‌లో ట్రైబల్సు పైన, హరిజనులపైన, ఇతర పేదవారి పైన ఎన్నో ఇబ్బందులు పెట్టి, రోజూ పోలీస్ స్టేషనుకు తీసుకువచ్చి, దెబ్బలు కొట్టి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా she is a girijan woman about 22 years of age. ఆమె భర్త చౌటుప్పల్‌లో హొటల్లో పని చేస్తున్నాడు. ఒకనాడు 7

సెంటీమీటర్సు వర్షం వచ్చిందని, అందరూ గట్టుపల్లి వెళ్లి కూలి పని చేసుకుంటున్నారు. మిర్చి ఏరుకుంటున్నారు. ఎవరూ లేరు. ఆమె భర్తని చౌటుప్పల్‌లో కలవడానికి జీపులో అందరితో వెడుతోంది. జీపులో ఆడవాళ్లను ఆపి, వారి వద్ద సారా ఉందని వాళ్ల దగ్గర రూ.400 లేక రూ.500 పోలీసులు వసూలు చేసుకుని, వారిని వదిలిపెట్టి, ఈ అమ్మాయిని మాత్రం దింపేశారు. అక్కడొక కమ్యూనిటీ హాలు రోడ్డుకు 10 అడుగుల దూరంలో ఉంది. రోడ్డుకు కమ్యూనిటీ హాలుకి మధ్య సబ్ ఇన్స్‌పెక్టరు కుర్చీ వేసుకుని కూర్చున్నాడు. ఇదెంత దుర్మార్గమైన విషయమో వినండి. రోడ్డు మీద వాహనాల ఇన్స్‌పెక్షను పేరు మీద కూర్చుని, ఈ అమ్మాయిని ఒక చెట్టుకింద కూర్చోబెట్టారు. ఈమెతో ఈమె మేనకోడలు కూడా ఉంది. ఈమెను చెట్టుకింద కూర్చోబెట్టి సబ్‌ఇన్స్‌పెక్టరుకి 10 అడుగుల దూరంలోని కమ్యూనిటీ హాలులోనికి తీసుకువచ్చారు. తర్వాత ఒకరి తర్వాత ఒకరు మొత్తం ఐదుగురు CRPF కానిస్టేబుల్సు ఆమెను దారుణంగా రేప్ చేశారు. సబ్ ఇన్స్‌పెక్టరు అక్కడ కూర్చుని, సివిల్ కానిస్టేబుల్స్ ప్రక్కన ఉండగా, 10 అడుగుల దూరంలో జరిగిన దాని విషయంలో ఇప్పుడు గుర్తు పట్టలేమంటున్నారు. సబ్‌ఇన్స్‌పెక్టరుతో సంబంధం లేకుండా ఏ విధంగా రేప్ జరిగింది? ఇదే కాదు దీనికి పూర్వం యువకులను ఎంతోమందిని తీసుకువచ్చి సారా కేసుల్లో నానా ఇబ్బందులూ పెట్టి, వేలాది రూపాయలు వసూలు చేయడం వంటివి ఈ పోలీసు స్టేషనులో జరుగుతున్నాయి. ప్రభుత్వం ఒక నోట్ ఇచ్చింది. ఈ నోట్ ప్రకారం చూస్తే ఆమెకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం మాకు లేదు. నేనూ, పురుషోత్తమరెడ్డి గారు కలిసి విజిట్ చేశాము. ఆ హాల్ అతి దగ్గరలో సబ్ ఇన్స్‌పెక్టర్ కూర్చున్న స్థలానికి సమీపంలో ఉంది. ఆ హాల్‌లో మానభంగం జరిగితే నాకు తెలియదని అతడంటే ఎవరైనా నమ్ముతారా? మొత్తం నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో నిన్న బంద్ జరిగింది. ప్రదర్శనలు జరిగాయి. పెద్ద ఎత్తున నిరశనలు చేశారు. తర్వాత మేము నల్గొండ ఆసుపత్రికి పోయాము. పాపం, ఆమె పరిస్థితి చూస్తే, లేవలేకుండా ఉంది. ఆమెను రేప్ చేయడమే కాదు, బూట్సుతో గట్టిగా తన్నేరు. మర్మాంగం మీద తన్నేరు. ఇంత దుర్మార్గమైన కార్యక్రమాలు చేస్తూవుంటే, ఈ రోజు వరకూ ఆ ఎస్.ఐ. మీద చర్య తీసుకోలేదు. He has not been suspended. పోలీసు స్టేషనులో దరఖాస్తు ఇస్తే, పోలీసులు ఈ విధంగా చేయలేదని ఎస్.ఐ. అన్నాడు. సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌కి చెబితే ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోమని అన్నాడు. దేవరకొండ, భోన్‌గిర్ డిఎస్‌పికి ఫోన్ చేస్తే he has gone there and he has taken immediate action. అప్పుడు కేసు మొదలైంది. నేను మీతో మనవి చేసేది, ప్రజలను రక్షించవలసిన రక్షకభటులే ప్రజలను భక్షించడానికి తయారైతే ప్రభుత్వం ఏం చేస్తోంది? హోం మినిస్టరు గారు ఆ సబ్ ఇన్స్‌పెక్టరును ఎందుకు సస్పెండు చేయలేదు. ఎంత దుర్మార్గమైన కార్యక్రమాలు జరిగినా ఎస్.ఐ. చర్యలు తీసుకోడు. సి.ఐ. మీ ఇష్టం వచ్చిన వారికి చెప్పుకోమంటున్నాడు. హోం మినిస్టరు గారు ఎంక్వయిరీ చేయిస్తే, నిజాలు తెలుస్తాయి.

ఒకటి, రోడ్డుకు హాలు ఎంత దూరంలో ఉంది? రోడ్డుకి, హాలుకి మధ్య ఎస్.ఐ. కూర్చునాడంటే అతనికి ఎంత దూరం ఉంటుంది? ఎస్.ఐ. గమనించలేడా అని అడుగుతున్నాను. కంటి తుడుపుకి మాత్రమే చర్యలు చేపడుతున్నామని అంటున్నారు. ఇది అన్యాయం, అక్రమం. ప్రభుత్వం ఉపేక్షించదగ్గ విషయం కాదు. సిగ్గుచేటైన విషయం. ప్రభుత్వము, హోం మినిస్టరూ ఈపాటికే విజిట్ చేసి ఉండాల్సింది. He has not done this. He has failed in his duty. He should also take the responsibility with regard to this issue. తర్వాత ఇంకొకటి. అక్కడ ప్రోపర్ ట్రీట్‌మెంటు లేదు. మందులు గాని, ఆసుపత్రి గాని చాలా అధ్వాన్న స్థితిలో ఉన్నాయి. డాక్టర్సుని అడిగితే వారిలో పొంతన లేదు. ఒకటే అడుగుతున్నాను. ఆ అమ్మాయిని 'నిమ్సు' కి తీసుకువచ్చి చికిత్స చేయించాలి. రెండవది, నిర్లక్ష్య వైఖరి వహించిన సబ్ ఇన్స్‌పెక్టరు, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ల మీద యాక్షను తీసుకోవాలి. అంతే కాకుండా ఎక్స్‌గ్రేషియా రూ.5 లక్షలు ఆ కుటుంబానికి ఇవ్వాలి. భర్త ఏలుకోను అంటున్నాడు. అలా అయితే ఆమె జీవితం ఏమికావాలి? అత్తమామలు ఆందోళనకరమైన పరిస్థితులలో ఉన్నారు, ఏమి చేయాలో తెలియడం లేదు. ఈ విషయంలో ప్రభుత్వం ఏమి చేస్తోంది? ప్రభుత్వం సంబంధిత అధికారులపై ఏమి చర్య తీసుకుంటుంది? బాధితురాలికి ఉద్యోగం ఇవ్వాలని కోరుతున్నాను. లేకపోతే ఆమె జీవితం దుర్భరమవుతుంది. మొగుడు విడిచిపెట్టే పరిస్థితిలో ఉన్నాడు. కాబట్టి ప్రభుత్వం ఆలోచన చేసి, రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆ అమ్మాయిని ఆదుకోవాలని కోరుతున్నాను.

ఉ. 10 . 50

శ్రీ అయ్యాజి వేమ మానేపల్లి (నగరం) ః అధ్యక్షా, సంస్థాన్ నారాయ ణపూర్ మండలంలో గిరిజన మహిళ లక్ష్మిపై జరిగిన అన్యాయానికి మన రాష్ట్రం సిగ్గుతో తలవంచుకోవలసిన పరిస్థితి . మన రాష్ట్రప్రభుత్వం గతంలో మహిళా జన్మభూమి జరిపింది . త్వరలో మరో జన్మభూమి జరపబోతున్నది . ఈ మధ్య కాలంలో గిరిజన మహిళలపై జరిగిన అకృత్యాలు, దేశాన్ని రక్షించవలసిన రక్షకభటులు, దేశంలో మనం వారిని వీరజవాన్లుగా గౌరవిస్తున్నాం అలాంటి ఈ సిఆర్‌పిఎఫ్ రక్షకభటులు గిరిజన మహిళ మీద అత్యాచారం చేయడం చాలా దురదృష్టకరమైన సంఘటన . పోలీసులే రాష్ట్రంలో ఇటువంటి అకృత్యాలు చేస్తే , బయట ప్రపంచంలో, గ్రామీణ ప్రాంతాలలో మనకు తెలియకుండా ఇటువంటి సంఘటనలు ఎన్ని చోటు చేసుకుంటున్నాయో అనే అనుమానం కలుగుతోంది . గిరిజన మహిళ మీద 5 మంది కానిస్టేబుల్స్ ఇటువంటి అత్యాచారం చేస్తే దానిపై అధికారులు సరిగా స్పందించకపోవడం చాలా దురదృష్టకరం . ఈ సంఘటనకు సంబంధించి ఎస్‌సి ఎస్‌టి యాట్రాసిటీస్ క్రింద కేసుపెట్టి దర్యాప్తు చేయించేదానికి కూడా ఇప్పుడు అక్కడున్న అధికారులు సరిగా దర్యాప్తు చేస్తారనే నమ్మకం ఎవరికీ లేనందున చట్టప్ర కారం కూడా ఎస్‌సి ఎస్‌టి ల కేసులు దర్యాప్తు చేయవలసి వచ్చినపుడు ప్రత్యేకంగా ఇతర అధికారులతో చేయించాలనే నిబంధన వుంది . ఈ విషయంలో ఆ విధంగా ప్రత్యేకమయిన అధికారులను నియమించి ఎందుకు దర్యాప్తు చేయించడంలేదనే అనుమానం కూడా ప్రజలలో కలుగుతోంది . ప్రస్తుతం ఆ మహిళకు సహాయంగా రు 25 వేలు ఇవ్వడం జరిగింది . దళిత, గిరిజనులకు సంబంధించి కేసులు నమోదు చేసినపుడు చట్టప్రకారం ఇవ్వవలసిన తక్షణసహాయం ఇప్పటివరకు ఇవ్వడం జరిగింది . జడ్జిమెంటు వచ్చిన తరువాత ప్రభుత్వం ఇవ్వాల్సిన రాయితీలు ఆ మహిలకు ఇవ్వడం జరుగుతుంది . దానికి భిన్నంగా ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ తీసుకుని, గిరిజనప్రాంతంలో గిరిజన మహిళపై అత్యాచారం జరిగినందున ప్రభుత్వం ఇచ్చే రు 5 లక్షలు మాత్రమే కాకుండా ప్రభుత్వ మిగులుభూమి 2 ఎకరాలు కూడా ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నాను . ప్రైవేటు వాహనాలు గిరిజన ప్రాంతాలలో తిరుగుతునప్పుడు వాటిని నడిపేవ్యక్తులు బాధ్యతారహితంగా వ్యవహరించడరం వలన ఇటువంటి సంఘటనలు చాలావరకు బయటకు రాకుండా పోతున్నాయి . ఆవిధంగా కాకుండా ప్రభుత్వవాహనాలయితే కొంతవరకు బాధ్యతాయుతంగా వుండి ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉండడానికి అవకాశం ఉంటుంది . ఇంతేకాక కొంత చెకింగ్ ఉండడానికి కూడా అవకాశం ఉంటుంది . ప్రైవేటు జీపులలో వెళ్లేవారు ఎక్కడకు వెళుతున్నారో తెలియని పరిస్థితి వుంటుంది కాబట్టి కేసులు కూడా కొట్టివేసే పరిస్థితి వుంటుంది . అందువలన ప్రైవేటు వాహనాలపై ప్రత్యేకమయిన నిఘా వేసి, కేసులో రక్షకభటులు ఇన్‌వాల్వ్ అయినందున కేసు పక్కదారి పట్టకుండా ప్రత్యేకమయిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను . ఆ గిరిజన మహిళ 5 మంది కానిస్టేబుల్స్ కాళ్లు పట్టుకుని బ్రతిమిలాడినా వాళ్లు దయతలచలేదు . ఆమె ఇక్కడకు వచ్చి ప్రభుత్వం కాళ్లు పట్టుకునే పరిస్థితి లేదు కాబట్టి మీపరిధిలో చట్టపరంగా వారిపై తగు చర్యలు తీసుకోవాలి . శిక్ష పడే విధంగా ఇన్వెస్టిగేషన్ చేయించి, వారు డాక్టర్ల వద్దకు వెళ్లి రిపోర్టులు తారుమారు చే సే పరిస్థితి కాకుండా ల్యాబ్‌లో ఎవరికి సంబంధించి రిపోర్టు వారికే వచ్చేవిధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ, భవిష్యత్తులో ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఈ విధమయిన మానభంగ కేసులు గిరిజన మహిళల్లో జరిగినపుడు కేసులు బయటకు రాకుండా చేస్తున్న పరిస్థితి కూడా ఉందని తెలియజేస్తున్నాను . ఆ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా కాకుండా 2 ఎకరాల భూమి, పోలీసు శాఖలో చిన్న ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నాను .

శ్రీ సున్నం రాజయ్య ః గిరిజన మహిళ అంబోతు లక్ష్మిపై మొన్న జరిగిన సామూహిక అత్యాచారం ఆంధ్ర రాష్ట్రంలోని మహిళా లోకానికే అవమానకరం . హేయమైన చర్య . ఇం తకంటే అడివిలో తిరిగే మృగాలు కూడా వారితో కలిసి మెలిసి బ్రతికే గిరిజనులు తిరగబడితే వెనక్కు తగ్గుతాయి గాని రక్షక భటులుగా ఉండాల్సిన వారు భక్షిసున్నారు అంటే రాష్ట్రంలోని గిరిజన మహిళలకు మహిళాలోకం ఏమి సమాధానం చెబుతుందని అడుగుతున్నాను . మైత్రీ సంఘాలని

ప్రతి గ్రామంలోనూ, మండలాల్లోను, ప్రతి పోలీసుస్టేషన్‌లోనూ పెట్టడం జరుగుతోంది . స్నేహసంబంధాలను కొనసాగించాల్సిన పోలీసులు ఒక ఆడపడుచు తన భర్త దగ్గరకు చౌటుప్పల్ ప్రైవేటు జీపులో వెళుతోంది . వారిదగ్గర సారా ఉందనే నెపంతో మహిళను పిలిపించి అత్యాచారం చేయడం ఎంత దయనీయమైన పరిస్థితి ? చంటిబిడ్డ తల్లి, నీ కాళ్లు పట్టుకుంటాను, నన్ను అన్యాయం చేయకండి, అని కాళ్లు పట్టి వేడుకున్నా కనికరించని దుర్మార్గమైన చర్య, క్రూరమైన చర్య జరిగితే ఇంతవరకు ఎవరినీ నిర్బంధించలేదు . నిందితులు 5 గురు ప్రక్కనే వున్న కమ్యూనిటీ భవన్‌లోకి తీసుకొని వెళ్లి మూకుమ్మడి అత్యాచారం చేసిన పరిస్థితి ఉంటే, ఎస్ ఐ ప్రక్కనే వుండి ప్రేక్షకుడి పాత్ర వహించారు అంటే ఎక్కడ శాంతిభద్రతలని మీద్వారా అడుగుతున్నాను . అంబోతు లక్ష్మికి జరిగిన సంఘటన భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఎటువంటి చర్యలు చేపడుతున్నారో చెప్పాలని విజ్ఞప్తి చేస్తున్నాను . అక్కడ గుడి మల్కాపూర్ వద్ద వున్న కమ్యూనిటి హాలులోకి తీసుకొని వెళ్లి ప్రక్కనే వున మేనగోడలు సుజాతను అక్కడ వున్న చెట్టుక్రింద కూర్చోబెట్టి క్రూరంగా అత్యాచారం జరిపారంటే 16 వ తేది జరిగితే ఇప్పుడు 23వ తేది, ఆమె రెండు రోజులు ఆలస్యంగా తన బంధువుల ద్వారా , సంఘాల ద్వా రా పోలీసుస్టేషన్లో కేసు రిపోర్టు చేసింది . నడవలేని పరిస్థితిలో రక్తస్రావం అయి, నల్గొండ ప్రభుత్వ హాస్పిటల్లో దిక్కుమొక్కు లేని పరిస్థితిలో ఉంది . ప్రభుత్వదృష్టికి తెచ్చి కూడా ఇప్పటికి మూడు రోజులయింది . దేశం మొత్తం మీద జరుగుతున్న అత్యాచారాలలో ఆంధ్రప్రదేశ్‌దే అగ్రస్థానం . భారతదేశంలో 7 వేల అత్యాచారాలు నమోదయితే, ఆంధ్రదేశంలో 500 కేసులు నమోదు కావడం రిగింది .

అక్షరాలు నేర్పమని ఆశ్రమ పాఠశాలల్లో తల్లిదండ్రులు వదిలిపెడితే, భవిష్యత్తులో మంచి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన వార్డెను భర్తలే అత్యాచారం చేసున్న పరిస్థితి వింటున్నాము . మన్యంలో చూశాము, రంపచోడవరంలో జరిగింది . 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని మీద అత్యాచారం చేస్తున్నారు అంటే ఎక్కడ ఉంది ? విశాఖపట్టణంలోని జానుగూడ, ఇంకొకచోట ఎక్కడ చూసినా, గిరిజన మహిళల మీద, గిరిజన బాలికల మీద విద్యనేర్పి, తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులే ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారు . ఇటువంటి వాటికి సంబంధించి ప్రభుత్వం ఏమాత్రం న్యాయం చేయడంలేదు, వీటన్నింటిపై సరైన న్యాయం జరగాలని డిమాండ్ చేస్తున్నాను .

అత్యాచారానికి గురయిన అంబోతు లక్ష్మికి ప్రత్యేక వైద్య సహాయం అందించేందుకు హైదరాబాదు తరలించాలి . నల్గొండ ఆసుపత్రిలో ఏమాత్రం వైద్యసహాయం అందడంలేదు . తక్షణమే రాజధానికి తరలించి వైద్యసహాయం అందించడమే కాక, ఆ కుటుంబానికి రు 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా , 5 ఎకరాల ప్రభుత్వభూమి, ఆ కుటుంబంలోని వారికి ఉద్యోగం ఇవ్వాలి . ఇవన్నీ కాక ఆమె చంటిబిడ్డకు భవిష్యత్తులో చదువుకున్నంతవరకు పూర్తి ఉచితంగా విద్య చెప్పించాల్సిన బాధ్యత ఉంది .
ఉ.11.00

తక్షణమే ప్రభుత్వం ఈ చర్యలను తీసుకోవాలని కోరుతున్నాను. ముద్దాయిలైన సి.ఆర్.పి.ఎఫ్. జవానులపై ఎస్.సి./ఎస్.టి.లపై అత్యాచారాల నిరోధక చట్టం క్రింద కేసులను నమోదు చేయాలని, ఇటువంటి హేయమైన చర్యలు మహిళా లోకంలో ఇకపై జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే, మనం పత్రికలలో చూసాము, మన శాసన సభ నియమించిన అనేక కమిటీలు వున్నాయి. అటువంటి కమిటీలలో సభ్యులుగా వెళ్లిన మహిళా శాసన సభ్యులపైననే జిల్లా కేంద్రాలు, పట్టణాలలో దౌర్జన్యం జరుగుతోంది, వారికి అవమానం జరుగుతోంది. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలను తీసుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి.రాగ్యానాయక్ (దేవరకొండ) : అధ్యక్షా, అంబోత్ లక్ష్మి అనే గిరిజన మహిళ, వాయిల్లపల్లి గ్రామ శివారులోని పొర్లిగడ్డ తండాలో వుంటున్నది. ఆమె తన భర్త వద్దకు వెళ్లాలనే ఉద్దేశ్యంతో ఒక జీపులో ప్రయాణిస్తుండగా, రక్షక భటులైన వారే భక్షకులుగా మారిన సంఘటన జరిగింది. సి.ఆర్.పి.ఎఫ్. జవాన్లు జీపులో వుండే మహిళలను దింపి, నీ వద్ద సారాయి క్యాన్స్ వున్నాయని చెప్పి, ఆమెను మానభంగం చేసిన విషయాన్ని నాకంటె ముందు మాట్లాడిన శాసన సభ్యులందరూ వివరించారు.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో గిరిజనులుగా, లంబాడీ తెగలో పుట్టడం తప్పా అని అడుగుతున్నాను. ఎర్రగా, బుర్రగా వుండే లంబాడీ స్త్రీల మీద పెద్దఎత్తున అఘాయిత్యాలు జరుగుతున్నాయి. నల్గొండ జిల్లాలో, మొన్న 16వ తారీఖున ఈ సంఘటన జరిగితే ఈనాటి వరకు ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదు. 16వ తారీఖు నాడు సంఘటన జరగగా, ఆమె సిగ్గుతో తండాలోనే వుండి, 20వ తారీఖున పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ, ఈ నాటి వరకూ ఎటువంటి చర్యా తీసుకోలేదు. అక్కడ వున్న పోలీసు అధికారులందరూ కూడా అధికార పార్టీ నాయకుల అండదండలతో ఈ కేసును మాఫీ చేయాలనే ఉద్దేశ్యంతో వున్నారు.

ఒకసారి బాగా ఆలోచించండి. ఇంతకు రెండు సంవత్సరాల క్రితం మిర్యాలగూడాలో వెంకటేశ్వర్లు అనే యువకుడిని లాకప్‌లో వేసి అతి దారుణంగా కొట్టి చంపారు. అచ్చంపేటలో, అదే విధంగా అన్ని జిల్లాలలో కూడా ఈ విధమైన అత్యాచారాలు జరుగుతున్నాయి. పేదవాడు, బడుగు, బలహీన వర్గానికి చెందినవాడు, గిరిజనుడు తినడానికి తిండి లేక కేవలం పొట్ట కూటి కోసం సారా బట్టీ పెట్టుకుంటే అది నేరం. కాని పెద్దపెద్దవారు, డబ్బులున్న వారు లారీలలో దొంగ సారా, విస్కీ, ఇతర మత్తు పదార్థాలను రవాణా చేస్తే అది తప్పు కాదా అని అడుగుతున్నాను. లంబాడీలు బయటకు ఏదైనా పని పడి వెళ్లినా, బజారుకు వెళ్లినా, లేక పెళ్లిళ్లకు వెళ్లినా, వారు లంబాడీ డ్రెస్ వేసుకోవడం పాపమైపోయింది. పోలీసులు కాని, ఎక్సైజు సిబ్బంది కాని లంబాడీలు కనపడితే చాలు, సూట్‌కేసులు సోదా చేస్తారు, సంచులు సోదా చేస్తారు. ఇది అందరికీ తెలిసిన నగ్న సత్యం. పోలీసు అధికారులు, ఎక్సైజు అధికారులు ఒక గోనెసంచీలో పటిక బెల్లాన్ని పెట్టి, దానిని అమాయకంగా వుండే లంబాడీ స్త్రీల దగ్గర పెట్టి , పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లి, వారిని బెదిరించి, ముక్కు పుడకలు, చెవి కమ్మలు దోచుకున్న సంఘటనలు అనేకం వున్నాయి.

ప్రొహిబిషన్ పీరియడ్‌లో ఎక్సైజు జవాన్లు, పోలీసులు, పనిగట్టుకుని 4, 5 జీపులను ఏర్పాటు చేసుకుని, ప్రయాణీకులను దింపి, నానా భీభత్సం సృష్టించి, ఎన్నో లక్షల రూపాయలను దండుకున్న సంఘటనలు అనేకం వున్నాయి. ఈ విషయాలన్నీ కూడా తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. బస్సులలో ప్రయాణించినా, మరే విధంగా ప్రయాణించినా లంబాడీ వాళ్లకు ఈ రకంగా అన్యాయం జరుగుతోంది. మన ఆంధ్ర రాష్ట్రంలో 52.00 లక్షల మంది లంబాడీలు వున్నారు. లంబాడీలను ఈ పాలక పక్షం వారు చిన్న చూపు చూస్తే సహించడానికి సిద్ధంగా లేము. ఈనాడు మనం నడిచే రోడ్లు, ప్రయాణించే రైలు మార్గాలు అన్నీ ఆనాడు లంబాడీ వాళ్లే వేసారు. వారిని కించపరిచే విధంగా చేయడం మంచి పద్ధతి కాదు.

మొన్న సంస్థ నారాయణపూర్ మండలంలో జరిగిన సంఘటనకు సంబంధించి బాధితురాలికి 5 ఎకరాల పొలం, ఉద్యోగం ఇచ్చినా, వారు పోగొట్టుకున్న మానాభిమానాలు తిరిగి రావు. అవమానానికి గురై, లోలోపలే దిగ్గుల్లిపోయే అక్కలూ, చెల్లెళ్లూ ఎంతోమంది వున్నారు. అందువల్ల మన అసెంబ్లీలో వున్న అన్ని పక్షాల వారితో ఒక కమిటీని వేసి, గిరిజనులపై అత్యాచారాలు జరగకుండా నిరోధించవలసిన అవసరం వుంది. 52.00 లక్షల మంది లంబాడీ గిరిజనుల తరపున దేవర కొండ నియోజకవర్గం నుంచి ఎన్నికైన వాడిని. లంబాడీ భాషలో రెండు నిమిషాలు మాట్లాడేందుకు అనుమతించవలసిందిగా అధ్యక్షుల వారిని కోరుతున్నాను.

(సభ్యులు లంబాడీ భాషలో మాట్లాడడం మొదలు పెట్టారు)
(అధికార పక్ష సభ్యుల నుంచి అంతరాయం)

అయ్యా మీకేమైనా ఇబ్బంది వుంటే, ఇక్కడ నగేష్ గారు వున్నారు, రమేష్ రాథోడ్ గారున్నారు. వారికి లంబాడీ భాష పెర్‌ఫెక్ట్‌గా తెలుసు. లంబాడీలకు జరిగే అన్యాయాలు, అక్రమాల గురించి తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తాను.

ఛైర్మన్ : ప్లీజ్ క్లోజ్ దిస్

శ్రీ డి.రాగ్యానాయక్ : అధ్యక్షా, బాధితులకు తక్షణ సహాయాన్ని అందించాలి, నిందితులైన సి.ఐ., ఎస్.ఐ.లను, జవానులను తక్షణమే సస్పెండ్ చేయాలి. ఒక హౌజ్ కమిటీని వేసి, తద్వారా ఈ సంఘటనపై విచారణను జరిపించి, బాధితులకు న్యాయం జరిగేటట్లు చూడాలి. మంత్రులందరూ చూస్తున్నారు, నేను ఏమి మాట్లాడతానోనని. నేను లంబాడీ భాషలో మాట్లాడినా, ఎవరినీ తిట్టడానికి సిద్ధంగా లేను. జరిగిన అన్యాయంపై ప్రభుత్వం తీసుకోబోయే చర్యల గురించి ఆంధ్ర రాష్ట్రంలోని గిరిజనులందరూ ఎదురుచూస్తున్నారు. గిరిజనుడు చిన్నవాడు కాదు, గిరిజనుడికి కోపం వచ్చిననాడు ఎవరూ నిలబడలేరని ఆంధ్ర రాష్ట్రానికి తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి.వెంకటేశ్వర్లు (బూర్గంపహడ్) : అధ్యక్షా, మన ఆంధ్ర రాష్ట్రంలో అత్యధిక శాతంలో వున్న మహిళలందరూ సిగ్గుతో తలవంచుకునే సంఘటన ఇది. ప్రజలకు రక్షణ కల్పించవలసిన సి.ఆర్.పి.ఎఫ్.జవాన్లు, అణగారిన వర్గాలలోని ఒక గిరిజన సోదరీమణిపై అత్యాచారం జరిపిన విషయం గురించి మన సభలో చర్చించుకోవడం చాలా విచారించదగ్గ విషయం.
ఉ.11.10

నిందితుల మీద ఎటువంటి చర్య తీసుకున్నా ముందుగా ఏది జరిగినప్పటికీ ప్రభుత్వానికే నష్టం జరుగుతుంది. ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ఉండాలంటే ఒక చట్టం తీసుకురావాలి. తద్వారా కఠినమయిన చ ర్యలు గైకొనవచ్చును. ఇటువంటి సంఘటనల్లో మా గిరిజన సోదరీమణులకు ఎక్కువ మొత్తంలో నష్టపరిహారం చెల్లించాలనీ, వారికి తగు వసతులు కల్పించాలనీ, ముఖ్యంగా భూ వసతి కల్పించాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. నేను కొండప్రాంతంలో ఉన్న గిరిజన వ్యక్తిని. నాకు ఒక నిమిషం మా కొండ భాషలో మాట్లాడే అవకశాం కల్పించవలసిందిగా కోరుతున్నాను. మా కొండ జాతివారం అంతా కొండలలో, కోనలలో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నాము. మా కుల ఆచారం ప్రకరం సంప్రదాయ జీవనం గడుపుతూ పోడు వ్యవసాయం చేసుకొని బ్రతుకుతున్నాము. ప్రభుత్వ పరంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చెపట్టినప్పటికీ, మా సాంప్రదాయ పద్ధతులు వదులుకోలేక ఇప్పుడిప్పుడే జనజీవనంలోకి అడుగిడుతుంటే, మా కోయ జాతిపై అత్యాచారాలు చేయడం చాలా బాధాకరమయిన విషయం .

కాబట్టి దీని కోసం ఒక ప్రత్యేక చట్టం తీసుకురావాలని ప్రభుత్వానికి తమ ద్వారా విన్నవించుకుంటున్నాను. దేశంలో ఎక్కడయినా మా జాతిపై ఇటువంటి ఆగత్యాలు జరిగితే ఆ ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చి మా జాతికి న్యాయం చేయాలని మా కోయ జాతి తరపున కోరుతున్నాను. అంతేగాక దేశంలో ఏ కులానికి చెందిన వారిపైన అయినా ఇటువంటి సంఘటనలు జరిగితే నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కోయ జాతికి మొత్తం న్యాయం చేకూరాలి. నానియోజకవర్గంలో ఎక్కువగా అటవీ ప్రాంతం ఉంది. అందరూ పోడువ్యవసాయం చేసుకుని బ్రతికేవారు. కాబట్టి ప్రభుత్వం కోయలపై ఎక్కువ దృష్టి సారించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయాలని ఈ సభాముఖంగా తమ ద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి శోభా హైమవతిదేవి (శృంగవరపుకోట) : ఈ నెల 17వ తేదీన నల్గొండ జిల్లాలో సంస్థాన్ నారాయణపురం మండలం గుడిమల్కాపూర్ వద్ద జరిగినది. ఈ తాండాకు చెందిన ఒక మహిళ మీద ఐదుగురు సి.ఆర్.పి.ఎఫ్ జవాన్లు ఈ దౌర్జన్యానికి పాల్పడడం నిజంగా ఈ రోజు అందరం సిగ్గుతో తల దించుకోవలసిన పరిస్థితి కల్పించింది. ఎందుకంటే ప్రజలకు ఒక నీడను కల్పించవలసినవారే, రక్షకులుగా ఉండవలసినవారే భక్షకులుగా మారితే ఇక మహిళలకు రక్షణ ఎక్కడ దొరుకుతుంది? మనకు స్వాతంత్ర్యం వచ్చి 53 సంవత్సరాలు అయ్యింది. అర్ధరాత్రి మహిళ ఒంటరిగా రోడ్డు మీద నడిచిన రోజే మనకు నిజమయిన స్వాతంత్ర్యం వచ్చేదిఅని ఆనాడే పెద్దలు అన్నారు. కాని ఈ నాటికీ పట్టపగలు ఒక మహిళ 10 మందిలో వెళ్లినా పరిస్థితి ఇలా ఉంది.

ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో చేసింది. మహిళా పోలీస్ స్టేషన్లు మొదలయినవి ఏర్పాటు చేసినప్పటికీ ఇటువంటి అరాచకాలు జరగడం నిజంగా దురదృష్టకరం. ఈ రోజు 23 సంవత్సరాల వయస్సులో పెళ్లయి భర్త దగ్గరకు వెళుతున్న సమయంలో ఇటువంటి సంఘటన జరగడం దురదృష్టకరము. పేపర్లో చదివాము. అత్త కోడలిని నువ్వు ఇక ఏలుకోడానికి పనికి రావని చెప్పడం జరిగింది. ఇప్పుడు ఎటువంటి చర్య తీసుకున్నప్పటికీ ఆమె లైఫ్ స్పాయిల్ అయినట్లే. ప్రభుత్వం తరపునగానీ, ఏ విధంగా అయినాగాని ఎన్ని చేసినప్పటికీ ఆమెకు జరిగిన అన్యాయానికి సరయిన న్యాయం చేసే అవకాశం లేదు. ఇటువంటి చర్యలకు పాల్పడినవారికి ఎటువంటి శిక్ష వేసినా అది తక్కువే అవుతుంది. వారిని సస్పెండ్ చేయడం అనేది సరయిన శిక్ష కాదు. ఆరు మాసాల వరకూ వారు ఇళ్లలో కూర్చుంటారు, తరువాత వారికి రావలసినవి అన్ని చెల్లించడం జరుగుతుంది. కాబట్టి అది కాదు. ఇటువంటి వారికి ఉరి శిక్ష వేసినా అది కూడా సరయిన శిక్ష కాదనేది నా అభిప్రాయము.

ముఖ్యంగా ఒక విషయంలో ఆలోచించవలసిన అవసరం ఉంది. అన్యాయం జరిగింది ఒక మహిళకుఅని కాదు. గిరిజన మహిళ. గిరిజనుల కోసం బడుగు,బలహీనవర్గాల కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపడుతోంది. ఇటీవల మొన్న జరిగిన బై ఎలక్షన్స్ చూసినట్లయితే, అక్కడ తిరువెంగళాపురంలో ఒక పార్టీలో గౌరవప్రదమయిన పదవిలో ఉంటూనే ఒకరు బలహీన వర్గాలకు చెందిన ఒక మహిళ మీద దౌర్జన్యం చేయడం జరిగింది. ఆ విషయం మీద ఆ నాడు మాట్లాడే అవకాశం రాలేదు. ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపడుతోంది. అందరూ, ముఖ్యంగా ఇక్కడున్న ప్రజాప్రతినిధులు మహిళలకు ఇవ్వవలసిన రక్షణ ఇస్తేనే తప్పక మహిళలకు రక్షణ చేకూరుతుంది.

ఈ సంఘటన మీద పూర్తి ఎంక్వయిరీ జరిపి ఆమెను ఆదుకునేందుకు ఎన్ని అవకాశాలు ఉంటే అన్ని విధాలా ఆమెను ఆదుకోవాలనీ, ప్రభుత్వ తరపు నుండి ఆమెను అన్ని విధాలా ఆదుకొని సహాయసహకారాలను అందచేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. నిందితులను డిస్‌మిస్ చేయాలని సభా పూర్వకంగా తమ ద్వారా హోమ్ శాఖామాత్యులను కోరుతూ, ఈ అవకాశం కల్పించినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. జానారెడ్డి (చలకుర్తి) : అధ్యక్షా, సోదరి లక్ష్మి మీద జరిగిన అత్యాచారము చాలా అమానుషమయినది. సభ్య సమాజం తలదించుకునే నీతి భాహ్యమయిన చర్య. ఈ అంశం మీద సోదరసభ్యులందరూ వివరించారు. వారందరితో ఏకీభవిస్తున్నాను. గిరిజన సభ్యుడిని కానప్పటికి నాకు మాట్లాడడానికి అవకాశం ఇస్తున్నారు. నా నియోజక వర్గంలో షుమారు 60,000, 70,000 జనాభాలో మధ్యనున్న గిరిజనులు, నిత్యం వారి మధ్యన అభిమానిగా ఉన్న నేను వారికి జరిగిన ఈ సంఘటన

మీద వెంటనే స్పందించవలసిన అవసరం ఉంది. ఈ విషయంలో ప్రభుత్వానికి కూడా కొంత తెలియపరచాలనేభావించి నేను తమ ద్వారా వివరించదలచాను. మొట్టమొదటగా ప్రభుత్వం వైపు నుండి చాలా ఆత్మ పరిశీలన, ఆత్మ విమర్శ చేసుకోవలసిన అవసరం ఉంది.

1990లో చలకుర్తి నియోజక వర్గంలో, బడాయిగడ్డలో గిరిజనులు, గిరిజనులు పోట్లాడుకుని మహిళ మీద అత్యాచారం జరిగిందనే తప్పుడు కెసు బనాయిస్తే, అప్పుడు ఇక్కడున్న సభలో చాలా మంది కనీసం 5 సంవత్సరాలుబయటి ప్రపంచంలో, అసెంబ్లీలో గగ్గోలు పెట్టడమే కాదు, గందరగోళం చేసారు. వారు ఆ నాడు ప్రతిపక్షంలో ఉన్న ఈనాటి ప్రభుత్వపక్షం . ఆనాడు ఎన్ని విధాలుగా గందరగోళం చేశారనేది ఒక్కసారి ఈనాడు ఆత్మ విమర్శ, ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఈనాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు ఆనాడు స్వయంగా ఆ తాండాకు వెళ్లి చూశారు. అదంతా ఈనాడు ఆత్మపరిశీలన చేసుకోవాలి. గిరిజనులకు ఆత్మ విశ్వాసం కల్పించాలని కేవలం ప్రచారం కోసం చెప్పిందే కాదు. ప్రభుత్వంలో ఉన్న వారు వెంటనే తగిన చర్యలు తీసుకొని ప్రజలకు, ముఖ్యంగా ఆ గిరిజనులకు విశ్వాసం కల్పించాలి. ఇంతవరకూ ఆ అంశం మీద ఏమీ వివరించ లేదు. నిజామాబాద్, గుంటూరు, తూర్పు గోదావరి, విజయవాడ మొదలయిన చోట్ల ఎక్కడ పోలీస్ స్టేషన్లో వెళ్లినా అనేక మంది మహిళల మీద అత్యాచారాలు జరగడమే కాదు, ప్రత్యేకంగా గిరిజన మహిళల మీద అత్యాచారాలు జరిగిన సంఘటనలు కోకొల్లలు. పగడ్బందీగా చర్యలు తీసుకోకపోవడమే ఇందుకు కారణం . దోషుల మీద చాలా వరకు కఠినమయిన శిక్ష విధించకపోవడంవల్ల ఈనాడు ఇటువంటి సంఘటనలు పునరావృత్తం అవుతున్నాయని తెలయచేస్తున్నాను.

ఉ.11.20

వారు బయట వారు కాదు. ప్రభుత్వాన్ని , ప్రజలను రక్షించాల్సిన జవానులు వారు. కంచే చేనుమేస్తున్నదన్న చందంగా వారు ఆ విధంగా చేసినప్పుడు ఎస్.సి. ఎస్.టి. అట్రాసిటీస్ యాక్ట్ ప్రకారముగా వారిని వెంటనే అరెస్ట్ చేయాల్సి ఉంది. కానీ ప్రభుత్వం దోషులను అరెస్ట్ చేయకపోవడమన్నది ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తెలియజేస్తోంది. జరిగిన సంఘటనతో సంబంధం ఉన్న వారిని అరెస్ట్ చేయడం తోబాటు, బాధితులైన వారి కుటుంబానికి శాశ్వతమైన భృతి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. దోషులను తగు విధంగా శిక్షిస్తుందన్న చందంగా వీరికి శిక్షలు వేయాలి. ఇప్పటికే వారిని శిక్షించడంలో తగు జాప్యం జరిగింది. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. సత్యనారాయణ (సంగారెడ్డి) :- అధ్యక్షా, సోదరీమణి, గిరిజన మహిళ అయిన లక్ష్మి పై జరిగిన అత్యాచారం సభ్య సమాజాన్ని తల దించుకొనే విధంగానూ, 53 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో ఎవరూ ఊహించని, ఆలోచించని విధంగా ఈ కిరాతక చర్య జరిగిందని తెలియజేస్తున్నాను. ఈవిధంగా చేసిన వ్యక్తులకు ఏ రకమైన శిక్ష వేసినా తక్కువే. సి.ఆర్.పి.ఎఫ్. చీఫ్ మాట్లాడుతూ, ఈ సంఘటనపై విచారణ జరిపి, అత్యాచారం జరిగినట్లు ఋజువైతే దోషులను శిక్షిస్తామని అనడం శోచనీయమైనవిషయం. ఒక మహిళ తనపై అత్యాచారం జరిగిందని ఋజువులతో చూపించడం జరిగింది. అక్కడున్న ప్రజలు, పోలీసులు దీనిని ఆక్సెప్ట్ చేశారు. అయినా, సి.ఆర్.పి.ఎఫ్. చీఫ్ ఆవిధంగా మాట్లాడడం సబబుగా లేదు. వెంటనే సంబంధిత పోలీసులను సర్వీసు నుండి డిస్మిస్ చేసి వారిపై క్రిమినల్ కేసులు పెట్టి శిక్షించాలని కోరుతున్నాను. గిరిజన శాఖ మంత్రి గారు అత్యాచారానికి గురైన లక్ష్మి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మీ కోసం ఈ ప్రభుత్వం ఉన్నదనీ, సమాజమంతా మీకు అండగా ఉన్నదనే విశ్వాసాన్ని కల్పించాలని కోరుతున్నాను. ప్రభుత్వం తరఫున భూమి ఇవ్వడమే కాకుండా ఎక్స్‌గ్రేషియా కుడా ప్రకటించి ఆమెకు ఉద్యోగం కూడా ఇప్పించాలని కోరుతున్నాను. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నాను.

అధ్యక్షా, పడమట సోమవారం, సంగారెడ్డి లో కిషన్‌సింగ్ పూజారి అనే అతను చనిపోవడం జరిగింది. అక్కడ గిరిజనులు 50 సంవత్సరాలుగా పూజలు నిర్వహిస్తున్నారు. అక్కడ ఉన్న సర్పంచ్ వారిని అడ్డుకొంటూ కులం పేరుతో దూషిస్తున్నారు. ఎస్.పి. కి కంప్లయింట్ ఇచ్చినా వారికి న్యాయం జరగలేదు. అక్కడ ఉన్న సర్పంచి గిరిజనులను నిర్బంధించి చంపారనే ఆరోపణ ఉంది. దీనిపై ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలి.

అధ్యక్షా, నేను అనుసూచిత జాతుల సంక్షేమ సమితిలో సభ్యునిగా ఉండి పాడేరు, అరకు ప్రాంతాలను సందర్శించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల విషయమై ఆలోచన చేస్తే అక్కడ ఉన్న మూడు వందల గ్రామాలలోని రెండు వందల గ్రామాల్లో కరెంటు లేదు. ప్రభుత్వం గిరిజన తండాలపై , గిరిజన ప్రాంతాలపై దృష్టి సారించి వారిని ఆదుకోవాలని కోరుతున్నాను. ప్రభుత్వం విడుదల చేస్తున్న సొమ్ము మిస్‌యూజ్ అవుతోంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను సమగ్రంగా అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్) :- అధ్యక్షా, నల్గొండ జిల్లాలోని సంస్థా నారాయణపూర్ మండలం, వాయిల్లపల్లి గ్రామ శివారు పొర్లిగడ్డ తండా నివాసి, లంబాడి కులానికి చెందిన శ్రీమతి ఆంబోత్ లక్ష్మి 16వ తేదీన తన భర్త చౌటుప్పల్‌లో కూలీ పని చేసుకొంటుంటే అక్కడికి వెళదామని జీపులో బయలుదేరితే, సి.ఆర్.పి.ఎఫ్. కి చెందిన 5గురు పోలీసులు జీపు తినిఖీ పేరుతో దించేసి ప్రక్కనే ఉన్న కమ్యునిటీ హాలుకి తీసుకువెళ్లి ఒకరి తరువాత ఒకరు మానభంగం చేసిన విషయం సభ్య సమాజానికి సిగ్గు చేటైన విషయం. ఇక్కడ కూర్చొన్న వారంతా తల దించుకోవాల్సిన విషయం అని తెలియజేస్తున్నాను. స్వయంగా హోం శాఖ మంత్రి గారు వెనుకబడ్డ కులాలకి చెందినవారు. ఆయన ఆధీనములో ఉన్న పోలీసులు ఇలా చేస్తుంటే దీనికి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాల్సింది పోయి ఈ రోజు వరకు చర్యలు చేపట్టలేదు. ఆమె, తనను ఒకరి తరువత ఒకరు మానభంగం చేశారని ధరఖాస్తు చేసినా ఇంతవరకు చర్యలు గైకొనలేదు. మహిళ చెప్పిందన్నదే తడవుగా చర్యలు గైకొని శిక్ష వేసే పరిస్థితి చట్టములో ఉన్నప్పటికీ, ప్రాణం కంటే మిన్నగా మహిళ తన శీలాన్ని చూసుకొనే ఈ దేశంలో, ఆమె తనను మానభంగం చేశారని చెప్పినా మీరు వెంటనే స్పందించక ఆమె ధరించిన వస్త్రాలను ఫోరెన్‌సిక్ లేబరెటరీకి పంపించి కేసుని ఇంకా ఆలస్యం చేస్తున్నారు. నేటి వరకు దోషులను అరెస్ట్ చేసి సస్పండ్ చేయకుండా ఉన్నందుకు హోం శాఖ మంత్రి గారు నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని కోరుతున్నాను. ఈ విషయంలో ఇంకా తాత్సారము చేస్తున్నారంటే పోలీసులను తప్పించే ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తున్నది. సంఘటన ఎప్పుడైతే జరిగిందో అప్పుడే వారిపైన కేసులు పెట్టి జైలుకి పంపించాల్సిన అవసరం ఉంది. ఒక ప్రతిపక్ష నాయకుడు ఒక గ్రామానికి ప్రచారానికి వెళితే అతనిపై ఎస్.సి. ఎస్.టి యాక్ట్ క్రింద చర్యలు తీసుకొని అరెస్ట్ చేశారు. పోలీసు కానిస్టేబుల్స్ తనను ఒకరి తరువాత ఒకరు మానభంగం చేసిన చెప్పినా అరెస్ట్ చేయకపోతే ఈ ప్రభుత్వ ఉద్దేశ్యమేమిటి? మహిళలకు ఈ ప్రభుత్వం రక్షణ కల్పిస్తుందా ? లేదా ? చెప్పాలి. సంఘటనతో సంబంధమున్నట్లుగా ఆరోపించబడినట్టి పోలీసులందరినీ వేరే చోటకి మార్చడమైనదని చెప్పుకోవడం సిగ్గు చేటైన విషయం. ఈ అంశమై శాసనసభలో చర్చకి వచ్చేప్పటికైనా వారిని సస్పెండ్ చేయాలి. సోదరీమణి హైమవతి చెప్పిన విషయాలతో నేను ఏకీభవిస్తున్నాను. వెంటనే మీరు పోలీసులను డిస్మిస్ చేయండి. ఆ రోజు ఆ చట్టం పేరుతో తనిఖీని నిర్వహించిన ఎస్. ఐ. మిగతా పోలీసులను కూడా సస్పెండ్ చేయాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.
ఉ.11.30

సమాజంలో ఇప్పటికి కూడా గిరిజనులకు ఇటువంటి అన్యాయం జరిగితే జరుగుతూనే వుంటుంది. ఇప్పుడు సరైన చర్యలు తీసుకోక పోయినట్లయితే వారికి ఎటువంటి రక్షణా వుండదు. దయచేసి ప్రభుత్వం ముందుకు వచ్చి దీని గూర్చి తగు చర్యలు తీసుకోమని డిమాండు చేయవలసి వస్తున్నది. ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటే గిరిజనులకు, హరిజనులకు, వెనుకబడిన తరగతుల వారికి తగిన విధంగా రక్షణ యిస్తున్నామనే విధంగా చేయాలి. ప్రభుత్వం యింతవరకూ ఎలాంటి చర్యా

తీసుకోలేదంటే ఏవిధంగా ఆలోచిస్తున్నదో తెలుస్తోంది. ఆమె కూలి చేసుకునే మనిషి . ఆమె భర్త కూడా కూలీయే. దయచేసి వారి పరిస్థితిని గమనించండి. ఆమెకు తగిన విధంగా సదుపాయాలు కల్పించాలి. గోవర్ధన రెడ్డిగారు చెప్పినట్లు రూ. 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా వెంటనే యివ్వవలసిన అవసరం వుంది. అలాగే ఆమె వుండేందుకు ఐ.ఏ.వై. స్కీము క్రింద ఇల్లు మంజూరు చేయాలి. అలాగే వెంటనే ఆమెకు జీవనోపాధి నిమిత్తం గిరిజన హాస్టల్‌లో తగిన ఉద్యోగం , కనీసం అటెండరుగా అయినా యివ్వాలని తమ ద్వారా కోరుతున్నాను. ఆవిధంగా చేసినట్లయితే ఈ రాష్ట్రంలోని గిరిజనులకు ప్రభుత్వపరంగా న్యాయం జరుగుతుంది. హోమ్ మంత్రిగారు ఈ విధంగా చేయవలసిన అవసరం వుందని కోరుతున్నాను. పోలీసు అధికారులు ఈ కేసును ప్రక్కదారి ని పట్టించడానికి ప్రయత్నిస్తున్నట్లుగా , మీ రిప్లైలోనూ, మీ స్టేట్‌మెంట్‌లోనూ కనిపిస్తున్నది. కనుక ఆమెకు ఎక్స్‌గ్రేషియా, ఉద్యోగం, ఇల్లు వెంటనే యివ్వాలనీ, ఆమెకు అన్యాయం జరగడానికి బాధ్యులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవలసిందిగానూ కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ :- అధ్యక్షా, ఈరోజు శాసన సభలో పార్టీలకు అతీతంగా ఈ సంఘటనపై సభ్యులు తమ అభిప్రాయాలను ఒకే విధంగా వ్యక్తం చేశారు. ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన. అతి తీవ్రమైన సంఘటనగా నేను తెలియజేస్తున్నాను. పోలీసులు ప్రజల యొక్క మాన ప్రాణాలను కాపాడవలసిన వారు. అటువంటి వ్యవస్థలో వారే ఈ విధంగా చేయడం , ఆ వ్యవస్థకే పెద్ద మచ్చగా తెలియజేస్తున్నాను.

ఇది రాజకీయం చేయడానికో, ఎవరినో ఒకరిని , ఒక గౌరవ సభ్యుని కాపాడేందుకు ఒత్తిడి తెస్తున్నారని గౌరవ సభ్యులు కొందరు మాట్లాడటం చాలా బాధాకరమైన విషయం . ఇటువంటి చర్యకు బాధ్యులైన వారు ఎవరైనా సరే, ఏ రాజకీయ నాయకుడైనా సరే తప్పు చేసిన వ్యక్తి అయితే వారిని తప్పక శిక్షించడం జరుగుతుంది.

వారు ఎవరు అన్న పేరు మెంక్షన్ చేయలేదు. మనం విమర్శలు చేయడంలో తప్పులేదు. కానీ ఈలాంటి సంఘటన జరిగినప్పుడు , మనం ఏమిచేస్తే బాగుంటుందో చూడాలి తప్ప, వారిని తప్పించడానికి తప్పు త్రోవ పట్టిస్తున్నారనడం మంచిది కాదు. అది బాధగా వుంటుంది. ఈ సంఘటన యొక్క వివరాలను చూసినట్లయితే ,23 సంవత్సరాల వయసు గల గిరిజన మహిళ, పార్లగడ్డ తాండాకు సంబంధించిన వ్యక్తి. ఆమె నారాయణపురం మండలంలో పోలీసు స్టేషనులో తనకు అన్యాయం జరిగినట్లుగా ఫిర్యాదు చేశారు. ఆమె ఆ పోలీసు స్టేషనులో 20 వ తారీకు, మ.3.15 నిమిషములకు ఫిర్యాదు చేశారు. అందులో వారిచ్చిన స్టేట్‌మెంట్‌లో, తాను 16 వ తారీకున , 6 సంవత్సరాల వయసుగల తన మేనకోడలితో ఒక జీపులో వెళుతున్నట్లూ, చౌటుప్పల్ ప్రాంతంలో వెళుతున్న సందర్భంలో పోలీసులు అక్కడ చెకింగ్ చేస్తున్నారనీ, వారు ఈ జీపును కూడా ఆపారనీ, ఆపిన తరువాత అందులో దొంగసారాయి వుందన్న నెపంతో, జీపులోని వారిని దించి ప్రక్కన కూర్చోబెట్టారని చెప్పడం జరిగింది. ఆ తరువాత ప్రక్కన వున్న కమ్యూనిటీ హాలులోకి తీసుకుపోయి తనపైన అత్యాచారం చేశారని తెలపడం జరిగింది. సంఘటన 16 వ తేదీన జరిగినప్పటికీ, తండాకు చేరిన ఆమె రెండు మూడు రోజుల వరకు ఈ సంఘటనను గూర్చి ఎవరికీ తెలుపలేకపోయారు. సహజంగా మహిళలు అత్యాచారం తమపైన జరిగినట్లు చెప్పుకుంటే సంఘంలో కలిగే మార్పులను తట్టుకోవడం అత్యంత బాధాకరం . ఈ విషయం అందరికీ తెలిసిందే . అయితే ఆమె భర్త 19 వ తారీకున ఇంటికి రావడం జరిగింది. అతను వచ్చిన తరువాత పోలీసు స్టేషనుకు వెళ్లి 20 వ తారీకున ఫిర్యాదు చేశారని తెలియజేస్తున్నాను.

20 వ తారీకున మ.3.15 నిమిషాలకు కంప్లైంటు రావడం జరిగింది . ఆరోజు సాయంత్రం ఎస్.పి . నోటీసు రాగానే స్వయంగా ఆ తాండాకు వెళ్లడం జరిగిందని తెలియజేస్తున్నాను. అలాగే ఎస్.పి.గారు తాండాలో 3 గంటల పాటు సంఘటనకు సంబంధించిన వివరాలను కనుక్కోవడం జరిగింది. 21 వ తారీకున డి.ఐ.జి. గారు కూడా అక్కడికి వెళ్లారు. పేపరును చూడగానే నేను వారితో మాట్లాడాను. వెంటనే ఎస్.పి.తో కూడా మాట్లాడాను . వారు పర్సనల్‌గా అక్కడికి వెళ్లడం

జరిగిందాని కూడా ప్రశ్నించాను. వారు వెళ్లానన్నారు. కంప్లైంటు గూర్చిన ఎవిడెన్స్‌ను అక్కడి వారి దగ్గర తీసుకున్నారాని కూడా అడిగాను. వారు ఎవిడెన్స్ కలెక్ట్ చేశామని చెప్పారు. అక్కడ గుడ్డలు దొరకడం జరిగిందనీ, వాటిని ప్యాక్ చేసి తెచ్చి, వెంటనే డి.ఎన్.ఏ. టెస్టుకు పంపడం జరిగిందన్నారు. సి.సి.ఎమ్.బి. కి దానిని పంపించారని కూడా తెలియజేస్తున్నాను.

డి.ఐ.జి. కూడా అక్కడికి వెళ్లారు. ఆవిధంగా మనం శాంపిల్స్ కలెక్టు చేయడం జరిగింది. ఆమెను నల్గొండ హాస్పటల్‌కు మార్చడం జరిగింది. 21 వ తారీకున అక్కడికి ఎమ్.పి, మినిస్టరు గారలు కూడా వెళ్లడం జరిగింది. నేను ' ఇంద్రజిత్ గుప్తా ' గారి దహన సంస్కారానికి ' కలకత్తా ' వెళ్లాను. అందువలన పర్సనల్‌గా అక్కడికి వెళ్లలేకపోయాను. ఎమ్.పి. గారు, మినిస్టరు గారు అక్కడికి వెళ్లడం జరిగిందని మీ ద్వారా మరోసారితెలియజేస్తున్నాను.

ఎందుకంటే ఈనాడు మనకు వున్న టెక్నాలజీ ప్రకారం డి.ఎన్.ఏ .టెస్టులో ఖచ్చితంగా నిందింతులు ఎవరన్నది తెలుస్తుంది. ఆ సందర్భంలో ఎస్.ఐ . దగ్గర నుంచీ కానిస్టేబుల్స్ వరకు అక్కడ వున్నవారందరి బ్లడ్ శాంపిల్స్ తీసుకుని, టెస్ట్‌కు పంపించడం జరిగింది. రెండు, మూడు రోజులలో రిపోర్టు వస్తుంది. నిందితులెవరినీ వదిలే ప్రసక్తిలేదు. వారిని అరెస్టు చేయడమేగాక, ప్రాసిక్యూట్ చేసి, ఖచ్చితంగా హైయ్యెస్ట్ పనిష్మెంట్ యిప్పించడం జరుగుతుంది. ఇది ఏదో ఆషామాషీగా తీసివేసే సమస్య కాదు. ఎవరినీ వదిలే ప్రసక్తిలేదని తెలియజేస్తున్నాను.

ఏదో రాజకీయంగా మాట్లాడటం కాదు. I am not going to leave anybody. అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ కేసుకు సంబంధించి రెడ్యానాయక్ గారు చాలా బాగా మాట్లాడానని , ఏదో రాజకీయంగా మాట్లాడానని అనుకోవడం కాదు. నేను ఈ విషయమై ఖచ్చితంగా, పర్సనల్‌గా మానిటర్ చేస్తున్నాను. ఈ శాసన సభలోనే మీకు తెలియచెపుతాను. ఈ సభ ముగియక ముందే మీకు రిపోర్టులు తెప్పించి , ఏమి యాక్షను తీసుకున్నామో తెలియజేస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మీరు సజషన్స్ యివ్వండి . నిజంగా ఇలాంటి సందర్భంలో, ఇలా మహిళలు అత్యాచారానికి గురయినప్పుడు సమాజంలో చాలా యిబ్బందులను ఎదుర్కోవలసి వస్తుంది. ఆ విషయం మనందరికి తెలుసు. కనుక వారికి ఎక్స్‌గ్రేషియా యివ్వాలని, హౌస్ సైట్ యివ్వాలని తెలియజేస్తున్నాను.

ఉ.11.40

అదే విధంగా ఇల్లు కట్టి ఇవ్వడం . అమ్మాయి తనయొక్క కూతురికి పూర్తిగా ఎడ్యుకేషన్ చెప్పించడం . నేను జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఆ ప్రాంతంలో ప్రభుత్వ భూమి ఏమైనా ఉంటే ల్యాండ్ ఇవ్వడానికి ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన. అందరికి సమాజానికి ఒక మచ్చ తెచ్చే సంఘటన కనుక ఎట్టి పరిస్థితులలోను వదిలిపెట్ట ము చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ కె.వెంకటరెడ్డి (నల్గొండ) : అధ్యక్షా, మంత్రిగారు వదిలి పెట్టేది లేదు అంటున్నారు. వీరుకాక ఇంకా 5గురు సిఆర్‌పిఎఫ్ జవాన్లు ఉన్నట్టు తెలుస్తుంది. ఇప్పటికి వారు దొరకలేదని చెబుతున్నారు. వారిని సస్పెండు చేస్తున్నట్టు ప్రకటించలేదు. ఎక్స్‌గ్రేషియా ప్రకటించకుండా హౌస్ ఇస్తామని అంటున్నారు. నిన్న సాయంత్రం నేను ఆసుపత్రికి వెళ్లడం జరిగింది. ఆసుపత్రిలో పరిస్థితి చూస్తే మందులు లేవు. నిమ్స్‌కి షిప్టు చేయమని వారు ఖచ్చితంగా చెప్పారు. ఎక్స్‌గ్రేషియో 5 లక్షల రూపాయలు డిమాండ్ చేస్తున్నాము. అది మీరు ఎనౌన్సు చేయాలి. నేను భర్తను కన్విన్సు చేశాను కూడా ''నేను వదిలి పెట్టి వేస్తాను '' అని నాతోనే చెప్పడం జరిగింది. ఆ కుటుంబం పొజిషన్ చూస్తే మీకే అర్థం అవుతుంది. ఆదివారం రోజున హోం మంత్రిగారు సైట్‌ను విజిట్‌చేసి బాదితురాలిని పరామర్శించాలి. దీనికి నైతిక బాధ్యత వహించి హోం మంత్రిగారు రాజీనామా చేయాలి. ఎందుకంటే గిరిజన యువతి రేప్ చేయబడితే , ఈ ప్రభుత్వంలో ఎవరికీ నైతిక విలువలు లేవు, ఏదైనా స్పెసిఫిక్‌కా చెబితే రెడ్యానాయక్‌గారిని కామెంట్ చేయడం జరుగుతోంది. స్థా నికంగా ఉన్న సబ్‌ఇన్‌స్పెక్టర్‌ను సస్పెండు చేస్తామని ప్రకటించాలి.

ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి. మీకు నైతిక విలువలు వుంటే రాజినామా చేయండి. వెంటనే నిమ్ ఆసుపత్రికి డైరక్షన్ ఇచ్చి షిఫ్టు చేయాలి. ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు లేవు. మేమే కొద్దిగా డబ్బులు ఇచ్చి మందులు తెప్పించడం జరిగింది. వెంటనే యాక్షన్ తీసుకోవాలి.

శ్రీ ప్రేమసింగ్ రాథోర్ (మహరాజ్‌గంజ్) : అధ్యక్షా, హోం మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంటు వెరీ క్లియర్‌గా ఉన్నది. ఇంతకు ముందుం మనం చాలా పెద్దగా మాట్లాడుకున్నాము. ఏ మహిళ మీద అయినా అత్యాచారం జరిగితే దానికి డెత్ పెనాల్టీ వేయాలని అనుకున్నాము. ఇప్పుడు ఇన్‌వెస్టుగేషన్‌లో క్లియరగా వచ్చింది. అక్కడ ఉన్నటువంటి విట్‌నెసెస్‌ను ఎగ్జామిన్ చేశారు. ఈ 5 మంది సిఆర్‌పిఎఫ్ పోలీసు వాళ్లను అరెస్టు చేసి ఎందుకు జైలుకు పంపించలేదు. అట్రాసిటీస్ ఆన్ ఎస్.సి., ఎస్.టి. ఏమి ఉన్నదో ఆ రూల్సును పాటించాలి. వాళ్లను ట్రాన్సఫర్ చేసి ఎంక్వైరీ చేస్తే ఎంతవరకు న్యాయమో చెప్పండి. వాళ్ల అందరిని అరెస్టు చేయాలి సర్వీస్ నుంచి డిస్‌మిస్ చేయాలి. డి.ఎన్.ఎ. టెస్టుకు పంపించామని అంటున్నారు, సాక్ష్యాధారాలు సరిపోవడం లేదా, 5 మందిని ఇంటరాగేషన్ ఏమైనా చేశారా? సాధారణ పౌరుడు ఎవరైనా అత్యాచారం చేస్తే జైల్లో పెడతారు, వాళ్ల మీద థర్డు గ్రేడ్ చేస్తారు. ఈ 5 మంది మీద ఏమి చర్య తీసుకున్నారు? ఎందుకు అరెస్టు చేసి, జైలుకు ఎందుకు పంపలేదు ఫర్దర్ ఇన్‌వెస్టుగేషన్.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: అధ్యక్షా, ''యత్ర నార్యంతు పూజ్యంతే రమంతే తత్ర దేవతా'', ఈ శ్లోకాన్ని ధర్మరాజుగారు విరాటపర్వంలో ఏ దేశంలో స్త్రీ పూజింప బడుతుందో, గౌరవింప బడుతుందో, ఆరాధింప బడుతుందో , ఆదరింప బడుతుందో అక్కడ శాంతి సౌభాగ్యాలతో , సిరిసంపదలతో వర్ధిల్లుతుందని చెప్పారు. ఈ 20 శతాబ్దంలో ఒక దళిత, పీడిత, తాడిత ప్రజానీకానికి దళిత వర్గానికి చెందిన ఒక మహిళ మీద దారుణం జరగడం చాలా హీనాతీ హీనం, నీచాతి నీచం, హేయాతి హేయం, భారతీయ శిక్షా స్మృతిలో ఎన్ని చట్టాలు అమలు చేసినా కూడా ఆమెకు జరిగిన అన్యాయం గురించి హోం మంత్రిగారు చాలా చక్కగా సూటిగా స్పష్టంగా న్యాయం చేస్తామని చెప్పారు. ఇలు కట్టిస్తామని చెప్పారు, ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తామని చెప్పారు. విద్యా సౌకర్యాలు కల్గిస్తామని చెప్పారు. దానితోబాటు చిన్న సూచన చేస్తున్నాను. వీలు పడితే క్లాస్ ఫోర్ ఎంప్లాయి ఉద్యోగం ఇచ్చే అవకాశం ఉంటే పరిశీలించమని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.గోవర్ధనరెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు ఒకటి అర్ధం చేసుకోవడం లేదు. సబ్‌ఇన్‌స్పెక్టర్ కానీయండీ, అందరు పోలీసులు కమ్యూనిటీ హాలుకు 50 అడుగుల దూరంలో ఉన్నారు. ఇట్ ఈజ్ ఫార్ ఎవే. ఈ రోజు గుర్తించలేదని అంటున్నారు. వైద్యాధికారి భద్రపరచిన వస్తువులను పరిక్ష నిమిత్తం ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబరేటరీకి పంపించామని మంత్రిగారు చెప్పారు. The S.I. might have been suspended on the spot, because the entire spot was in his cusdoty. కమ్యూనిటీ హాలుకు 10 అడుగుల దూరంలోనే ఉన్నాడు. అక్కడ చెట్లు చేమలు ఉన్నాయా అంటే అక్కడ ఒక్క చెట్టు కూడా లేదు. మీరు నాకు ఎంత దూరంలో ఉన్నారో అంత దూరంలో ఇన్సడెంట్ జరిగింది. సివిల్ పోలీసులు వాళ్ల వెంటనే ఉన్నారు. తరువాతే వాళ్లుపోయి అత్యాచారం చేశారు. తరువాత ఎవరు చేశారో మాకు తెలియడం లేదు అంటే అంత కంటే దారుణం ఇంకా ఏమైనా ఉన్నదా? Why S.I. was not suspended immediately and why immediate action was not taken. ఇది అయిన తరువాత 19వ తారీఖు రాత్రి ధరఖాస్తు ఇచ్చారు. సబ్‌ఇన్‌స్పెక్టర్‌గారు ఏమి చెప్పారు '' నేను అక్కడే ఉన్నాను'' Nothing has happened. Then they came to me and I immediately reported to to the DSP at Bhuvangiri and he has taken very prompt action. సర్కిల్ ఇన్‌స్పెక్టరుకు చెప్పాము, ఎస్.పి.కి రిపోర్టు ఇస్తాము మీరు కేసు రిజిస్టర్ చేయమంటే చెప్పుకోపొమ్మనాడు. Let the Home Minister come along with me, I will show him as to where the S.I. and others were sitting and where molestation of that tribal woman took place. పోలీస్ స్టేషన్‌లో ఉండే సబ్‌ఇన్‌స్పెక్టర్ మీద అతన్ని పర్యవేక్షణ చేసేటటువంటి సి.ఐ. మీద ఏమి యాక్షన్ తీసుకున్నారు. తరువాత సిఆర్‌పిఎఫ్ వాళ్లను ఏమి చేశారు?

వాళ్లను అరెస్టు చేశారా? కాబట్టి ఈ పోలీస్ డిపార్టుమెంటులో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి దానిపైన హోం మంత్రిగారు ఏమి చేయబోతున్నారో అని నేను అడుగుతున్నాను. మొత్తం 20 అడుగుల దూరం లోపల అది ఉన్నది. మెలాస్టిన్ ఎక్కడ తీశారు,సబ్ఇన్‌స్పెక్టర్ ఎక్కడ కూర్చొన్నారు? ఇది అంతా ఎక్కడ జరిగింది ? మొత్తం పోలీసులు అందురు కూడా 50 అడుగుల దూరం లోపలే ఉన్నారు. మాకు దొరకలేదు ఇంకా ఇన్‌వెస్టుగేషన్ చేస్తున్నాము అంటే ఇంత కంటే అన్యాయం ఇంకొటి లేదు. ఎక్స్‌గ్రేషియా ఇస్తామని అన్నారు, ఎంత ఇస్తారు? మానం పోయిన తరువాత డబ్బు ఇస్తాము ఏమైనా అవుతుందా? నేను పబ్లిక్ మీటింగ్‌లో మాట్లాడతావుంటే ఒక 16 ఏళ్ల పడుచు లేచి మీరు మానాన్ని ధనంతో లెక్కకడుతున్నారా? మీరు రాజకీయ నాయకులు, మీకు ఎట్లా బుద్ధి లేదు అని మాట్లాడింది. హోం మంత్రిగారు యాక్షన్ తీసుకోవాలి, 5 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా డిక్లేర్ చేయాలి. ఆ అమ్మాయి భర్త ఏలుకోను అంటున్నాడు. 5గురు కలిసి మానభంగం చేసిన తరువాత నేను ఎట్లా సంసారం చేసేది అంటున్నాడు. ఆ అమ్మాయి యొక్క జీవితాన్ని మనం కాపాడవలసిన అవసరం ఉన్నది . కాబట్టి ఈ విషయంలో వెంటనే హోం మంత్రిగారు ఏమి చేస్తారని అడుగుతున్నాను. The Home Minister should take immediate necessary action and suspend the concerned police officials. Ex-gratia should be declared in this august House itself.

శ్రీ ఇ.దయాకరరావు (వర్థన్నపేట) : అధ్యక్షా, నేను ప్రభుత్వానికి, మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వ భూమి అక్కడ ఉంటే ఇస్తామని చెప్పారు. దయచేసి ప్రభుత్వ భూమి అక్కడ ఉండదు ఉన్నా కూడా రాళ్లు, గుట్టలు ఉంటాయి. పి.ఒ., ఐ.టి.డి.ఏ. ద్వారా రెండు ఎకరాల మంచి భూమి కొని ఇస్తే బాగుంటుందని నా అభిప్రాయం ., గిరిజనులకు, ఎస్.సి.లకు ఐటిడిఏ ద్వారా కొని ఇస్తున్నాము. అలా అయితే ఆ ఫామ్లీ బ్రతికే దానికి అవకాశం ఉంటుంది.

ఉ.11.50

ఎక్స్‌గ్రేషియా కూడా ఎక్కువ ఇప్పించేట్లు చూడాలి. శిక్ష విధించటం ఆలస్యం అయ్యేకొద్దీ కేసును కాంప్రమైజ్ చేసే అవకాశం ఉంటుంది. ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో ఎవరైనా చేస్తే శిక్షపడుతుందనేట్లు, కాంప్రమైజ్ కాకుండా దీనిపై చర్యలుతీసుకోవాలని కోరుతున్నాను. ఈవిధంగా ప్రవర్తించిన కాన్‌స్టేబుల్స్‌ను వెంటనే డిస్మిస్ చేసి వారిపై ఎస్.టి. యాక్టు క్రింద ఒకటి, రేప్ కేసు క్రింద ఒకటి కేసులు బుక్‌చేసి కఠినంగా శిక్షించాలని హోంమినిస్టర్‌గారికి విజ్ఞప్తిచేస్తున్నా ను.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి (అలంపూర్) : అధ్యక్షా, సభ్య సమాజం సిగ్గుపడే సంఘటన ఇది. ప్రజాస్వామ్యంలో law maker, law pronouncer, law enforcerలు ముగ్గురూ చట్టానికి సమాన బాధ్యులే. law enforcer అయిన పోలీసు వ్యవస్థకు సంబంధించిన వారే ఇంతటి అఘాయిత్యానికి పాల్పడితే వారిని రీలొకేట్‌చేసి శిక్షిస్తామనడం మంచి పద్ధతి కాదు. ఆర్డినరి పర్సన్స్ ఎవరైనా అయితే వెంటనే వారిపై ఎస్.సి. యాక్ట్ క్రింద బుక్‌చేసి యాక్షన్ తీసుకోవటం ప్రారంభించటం, ఇమ్మీడియెట్‌గా వారిని అరెస్ట్ చేయటం జరుగుతోంది. కాని ఇక్కడ వారిని అరెస్ట్ చేయలేదు, ఎఫ్.ఐ.ఆర్. బుక్ చేసినప్పటికీ దోషులను రీలొకేట్ చేస్తామని అంటున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. ముందు వారిని సస్పెండ్ చేయండి, తరువాత ఎంక్వైయిరీ చేయించండి. మెటీరియల్ ఎవిడెన్స్ వచ్చిన తరువాత, మెడికల్ రిపోర్ట్ వచ్చిన తరువాత ఫర్‌దర్‌గా యాక్షన్ తీసుకోండి. మరొక ముఖ్య విషయం ఏమంటే ఇటువంటి అఘాయిత్యాలకు గురైనవారికి సోషల్ బాయ్‌కాట్ ఉంటుంది. ప్రస్తుతం వారు నివాసం ఉంటున్న గ్రామంలో వారు నివసించలేరు. కనుక వారిని దూరంగా రీలొకేట్ చేయండి, వేరే ప్రదేశంలో వారికి ల్యాండ్ ఇప్పించండి. ఎక్స్‌గ్రేషియా కూడా చెల్లించాలి. దీనిని ప్రభుత్వం చెల్లించాల్సిన అవసరం లేదు. ఎవరైతే దీనికి పాల్పడ్డారో వారి వద్దనుండి వసూలు చేయండి. వారి పెన్షన్‌ను ఫ్రీజ్ చేయండి. శాలరీ మొదలైన బెనిఫిట్స్ అన్నీ డైవర్ట్ చేసి వీరికి ఇప్పించండి. ప్రభుత్వం కూడా దానికి కొంత మొత్తం యాడ్‌చేసి ఇవ్వవచ్చు. ఇవికాకుండా వారు సమాజంలో తలెత్తుకుని నిలబడటానికి సోషల్ సెక్యూరిటి, సోషల్ ప్రొటెక్షన్ ప్రభుత్వంద్వారా ఇప్పించటానికి ప్రయత్నించండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు ఇంతకు ముందు చెప్పిన అంశాలే రిపీట్ చేశారు. దోషులను అరెస్ట్ చేయడం, వారిపై ఇమ్మీడియెట్‌గా కేసులు బుక్‌చేయటం వంటివి ప్రస్తావించారు. ఎస్.సి., ఎస్.టి. యాక్టు క్రింద కేసు వెంటనే బుక్‌చేయటం జరిగింది. విప్‌గారు అభిప్రాయపడినట్లు ఈ కేసులో ఎవిడెన్స్ తారుమారయ్యే సమస్యలు వస్తాయనే ఉద్దేశ్యంతోనే డి.ఎన్.ఎ. రిపోర్ట్ కొరకు పంపటం జరిగింది. ఈ రిపోర్ట్ వచ్చినట్లయితే దోషులు ఎట్టి పరిస్థితుల్లో తప్పించుకోవటానికి వీల్లేదు. సీనియర్ ఆఫీసర్స్‌ను మానిటర్ చేయమని చెప్పాము. రిపోర్ట్ తొందరలోనే వస్తుంది. అది రాగానే వారిని ఇమ్మీడియెట్‌గా అరెస్ట్ చేసి డిస్మిస్ చేయటం జరుగుతుంది. వారు సి.ఆర్.పి. జవాన్లు కాబట్టి వారి పై అధికారులకు ఇంటిమేషన్ ఇచ్చాము. ఖచ్చితంగా ఈ నేరానికి పాల్పడినవారిపై క్రిమినల్ కేసులు పెట్టి హయ్యస్ట్ పనిష్‌మెంట్ ఇవ్వటం జరుగుతుంది.

అదేవిధంగా ఎక్స్‌గ్రేషియా గురించి, ల్యాండ్ ఇచ్చే విషయం గురించి కూడా గౌరవసభ్యులు చెప్పటం జరిగింది. అదే తండాలో వారు నివసించటం కూడా ఇబ్బందిగా ఉంటుంది కాబట్టి వేరే తండాలకు వారు వెళ్లినట్లయితే సహాయం చేయాలని చెప్పారు. వారి అనుమతి తీసుకుని వేరే తండాకు వారు వెళతామన్నట్లయితే అందుకు అవసరమైన సహాయం చేస్తామని తెలియచేస్తున్నాను. వారికి జీవనాధారం కూడా కల్పించటానికి కొంతవరకు ప్రయత్నం చేస్తాము. లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇస్తాము. వారి పిల్లలకు అన్నివిధాలా చదువు చెప్పిస్తాము. గౌరవసభ్యులకు మరొకమారు విన్నవించేదేమంటే మూడు, నాలుగు రోజుల్లో డి.ఎన్.ఎ. రిపోర్ట్ వస్తుంది. రిపోర్ట్ రాగానే దోషులెవరో తెలుతుంది. ఎందుకంటే అక్కడ 14 మంది ఉన్నారు. నలుగురు, అయిదుగురు మాత్రమే ఈ ఘాతుకానికి పాల్పడినట్లు అనుకుంటున్నాము. వారెవరో ఈ రిపోర్ట్ రాకుండా గుర్తించటం సాధ్యం కాదు. డిఫరెంట్ డిఫరెంట్ వర్షన్స్ ఇక్కడ వినిపిస్తున్నాయి, కన్‌ఫ్యూజన్ వస్తుంది. అయిదుగురు మాత్రమే అక్కడ ఉండి ఉన్నట్లయితే మీతో చెప్పించుకునేదాకా చూడాల్సిన అవసరం లేదు. డి.ఎన్.ఎ. రిపోర్ట్ రాగానే ఆ పర్సన్స్ ఎవరనేది ఖచ్చితంగా తేలిపోతుంది వేచి ఉన్నాము తప్పు తెలిసినతరువాత, ఇంత జరిగిన తరువాత వారిని అరెస్ట్ చేయకుండా, వారిపై యాక్షన్ తీసుకోకుండా ఎట్లా ఊరుకుంటామనేది గౌరవసభ్యులు కొంచెం ఆలోచించాలి. రెండు, మూడు రోజులో ఎవరెవరు ఇందులో ఇన్‌వాల్వ్ అయ్యారనేది తేలుతుంది. సైంటిఫికల్‌గా ఎనాలిసిస్ జరుగుతుంది కాబట్టి ఎవరు నేరం చేశారో స్పష్టంగా బయటకు వస్తుంది. వెంటనే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని, క్రిమినల్ కేసు పెట్టి హయ్యస్ట్ పనిష్‌మెంట్ ఇస్తామని తెలియచేస్తున్నాను.

CHAIRMAN: The matters under rule 74 are postponed.

The House is adjourned for tea break.

(Then the House adjourned at 11-57 AM for tea)

...

**(టీ విరామానంతరం సభ తిరిగి మ.12-10 గంటలకు సమావేశమయింది. గౌ.ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ః మేమిచ్చిన 304 మీద చర్చ జరుగుతున్నప్పుడు టీ బ్రేక్ వచ్చింది అధ్యక్షా, నల్గొండ జిల్లాలో ఒక గిరిజన మహిళ మీద సీఆర్పీఎఫ్ వాళ్లు నలుగురైదుగురు ఒకరి తరువాత ఒకరు రేప్ చేశారు. దాని మీద ఆ మహిళకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం ఏమాత్రం స్పందించలేదు.ఎస్సైతో సహా మొత్తం 14 మందిని వెంటనే సస్పెండ్ చేయాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ఆ ఇష్యూ అయిపోయింది కదా.

డి.ఎస్.రెడ్యానాయక్ఃలేదు అధ్యక్షా, ప్రభుత్వం ఆ కేసును పక్కదారి పట్టిస్తున్నది.ఎస్సైతో సహా అందరినీ అరెస్ట్ చేయాలి. ఆ మహిళకు రెండెకరాల భూమి ఇవ్వాలి. దీని మీద అన్ని పార్టీలవారు స్పందించినప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదు. రిపోర్టు వచ్చిన తరువాత చర్య తీసుకుంటామని చెప్పి సమస్యను పక్కదారి పట్టించాలని చూస్తున్నారు. వెంటనే ఎస్సీ, ఎస్టీ యాక్ట్ క్రింద చర్యలు తీసుకోవాలి ఆ మహిళకు ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లించాలి. విప్ దయాకర్ రావు గారు చెప్పినట్లు , ఇంకా అన్ని పార్టీల వారు చెప్పినవిధంగా వెంటనే ఆ మహిళకు న్యాయం చెయ్యవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః అధ్యక్షా, గౌరవ సభ్యులకు నేను ఇంతకు ముందే చెప్పాను.విక్టిమ్‌ను ఇమ్మీడియట్‌గా నిమ్స్‌కు షిఫ్ట్ చేయడం జరిగింది. మెడికల్ కేర్ తీసుకోవడం జరుగుతున్నది. ల్యాండ్ గురించి చెప్పారు గవర్నమెంటు ల్యాండ్ అవైలబుల్‌గా వుంటే ఇవ్వమని లేకపోతే ల్యాండ్ పర్చేజ్ చేసే అవకాశం గురించి పరిశీలించమని కలెక్టర్ గారికి చెప్పడం జరుగుతుంది. 14 మంది ఉన్నారని చెప్పారు. అందులో ఒక జవాను భార్యకు ఆరోగ్యం బాగాలేదని సెలవు పెట్టి వెళ్లి అప్పుడే డ్యూటీలో జాయిన్ అయినట్లు తెలుస్తున్నది. ఆ 14 మందిలో ఎవరు చేశారో బాధితురాలు చెప్పలేకపోతున్నది.మీరు ఇవన్నీ అర్థం చేసుకోండి.మూడు, నాలుగు రోజుల్లో డిఎన్.ఎ. రిపోర్టు రాగానే దోషులెవరన్నది ఖచ్చితంగా తెలుస్తుంది. అప్పుడు ప్రాసిక్యూషన్ స్టార్ట్ చేస్తాము. దోషులెవరైనప్పటికీ కఠినంగా శిక్షించడం జరుగుతుంది. వారిని వెనకేసుకొచ్చే ప్రసక్తి లేదు. అలాంటి వారిని వెనకేసుకొచ్చే దౌర్భాగ్యం ఈ పభుత్వానికి పట్టలేదు. Let us just wait for three to four days We are very firm about it. సాక్ష్యాధారాలు కట్టుదిట్టంగా ఉండాలని, ప్రాసిక్యూషన్ బలంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది అంతే తప్ప ఇందులో కేసును పక్కదారి పట్టించడమో మరేదో చేయడమో జరగడం లేదు. ఏదైనా పొరపాటు జరిగితే ప్రాసిక్యూషన్ టైమ్‌లో దోషులు ఎస్కేప్ అయ్యే అవకాశం లేకుండా ఐ.పిసి. ప్రొసీజర్ ప్రకారం కేసును తయారు చెయ్యవలసిన అవసరముంది.ఇమ్మీడియట్‌గా కేసును టేకప్ చేయడం వలన ఏదైనా పొరపాటు జరిగే అవకాశముంది. అందువల్ల రెండుమూడు రోజులు ఆలస్యమైనా కేసు పక్కాగా ఉంటుందనే ఉద్దేశంతో డి.ఎన్.ఎ.రిపోర్టు కోసం వెయిట్ చేస్తున్నాము.ఒక డి.ఐ.జి. ఈ కేసును స్వయంగా మానిటర్ చేస్తున్నారు. ఆమె దోషులను ఐడెంటిఫై చేయలేకపోతున్నది. పైగా డిఫరెంట్ కాంట్రడిక్షన్స్ ఉన్నాయి. తాండాలో కూడా డిఫరెంట్‌కాంట్రడిక్షన్స్ ఉన్నాయి. చాలా జాగ్రత్తగా ఈ కేసును డీల్ చేయవలసివుంటుంది.మూడు, నాలుగు రోజులు ఆగినందు వల్ల అసలు దోషులెవరో తేలుతుంది.ఎలాగూ శాసన సభ సమావేశాలు జరుగుతున్నాయి కాబట్టి ఆ విషయం సభ దృష్టికి కూడా తీసుకురావచ్చు.

**(కాంగ్రెస్ సభ్యుల నుండి అంతరాయం )**

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః అధ్యక్షా, ఇంత క్లియర్‌గా చెప్పినప్పటికీ వినకపోతే ఏమిచేయాలి?మీకు, వాళ్లకూ ఏవైనా వేరే కారణాలుంటే నేనేమీ చెప్పజాలను కాని ఇంతకంటే నేనేమీ చెప్పలేను. అటువంటి ఘోరమైన తప్పిదం చేసిన వారిని రక్షించవలసిన దౌర్భాగ్యం మాకు పట్టలేదు.

(కాంగ్రెస్ సభ్యుల నుండి మళ్లీ అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: మినిస్టర్ గారు క్లియర్‌గా చెప్పారు కదండీ. ఇంకా ఏమి క్లారిఫికేషన్స్ కావాలి? The Government is very clear about it.
మ 12.20

శ్రీ పి.గోవర్ధన్‌రెడ్డి: అధ్యక్షా, మేము ఇక్కడ మంత్రిగారికి చాలా సవివరంగా మనవి చేశాం . ఇన్సిడెంట్ జరిగిన ప్లేస్ ఏదైతే వుందో ఆ ప్లేస్‌కు పది, పన్నెండు అడుగుల దూరంలో నే సబ్‌ఇన్‌స్పెక్టర్ వున్నారు. ఆ అమ్మాయి సబ్‌ఇన్‌స్పెక్టర్ కస్టడీలో వుంది. ఆ అమ్మాయిని పది, పన్నెండు అడుగుల దూరంగా లోపలికి తీసుకెళ్లి రేప్ చేస్తుంటే సబ్‌ఇన్‌స్పెక్టర్ ఏమి చేస్తున్నారు? సివిల్ పోలీసులు ఏమి చేస్తున్నారు? అని అడుగుతున్నాను. ఈ రేప్‌కు సంబంధించి నిందితులను కనుక్కోవడానికి డిఎన్ఏ మెథడ్ జరుగుతోందని చెప్పారు, బాగానే వుంది. నిన్న కూడా ఫోరెన్సిక్ వాళ్లు వచ్చి శ్యాంపిల్స్ తీసుకెళ్లారు. That is all right. What about the civil police who are responsible for this incident? Why action has not been taken against them. Why they are not suspended? సబ్ ఇన్‌స్పెక్టర్ కస్టడీలో వున్న అమ్మాయిని జీపులోంచి ఏవిధంగా తీసుకెళ్లి రేప్ చేశారు? What was the S.I. doing? S.I. has not taken action. He has not registered the case. Why action has not been taken against him? నేను భువనగిరి డిఎస్‌పి కి ఫోన్ చేసి ఈ విషయం గురించి దబాయించి అడిగితే no incident has occurred అని చెప్పారు. ఎందుకు ఇటువంటి వారిని మీరు షీల్డ్ చేస్తున్నారు? ఆ అమ్మాయికి ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వమని చెప్పాం . ఎంత ఇచ్చినా ఏమీ కాదు. కాని ఆమెను భర్త విడిచిపెట్టకుండా చూడవలసిన అవసరం వుంది.

డా.ఆర్.రవీంద్రనాథ్‌రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన దాంట్లో లాజిక్ వుంది. 14మంది వున్నారు, అందరూ ఖాకీ డ్రస్‌లో వున్నారు, ఐదు మందిని కూడా ఆమె ఐడెంటిఫై చేయలేకపోయిందని చెప్పారు. స్లో గా, పేషన్స్‌తో డిఎన్ఏ టెస్టుల రిపోర్టులు వచ్చిన తర్వాత యాక్షన్ తీసుకుంటామని మంత్రిగారు చెప్పారు. ఇదే పద్ధతిని మిగతా కేసుల్లో కూడా అప్లై చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే గ్రామాల్లో కొంతమంది అనవసరంగా కేసులు పెడుతున్నారు. కాబట్టి ఇటువంటి సందర్భాలలో కెమికల్ ఎగ్జామినేషన్స్ పూర్తి అయిన తర్వాత యాక్షన్ తీసుకుంటామని చెప్పవలసిన అవసరం వుంది.

ఎక్స్‌గ్రేషియా విషయంలో తగినంత ఇవ్వండి. ఎవరైతే ఎలీజ్డ్ పర్సన్స్ దోషులుగా నిరూపణ అవుతారో వాళ్ల నుంచి వసూలు చేసి ఇవ్వండి, మ్యాగ్జిమమ్ ఎక్స్‌గ్రేషియా ఇవ్వండి . సోషల్ ఆస్ట్రాసిజమ్ వల్ల ఇబ్బంది వుండవచ్చు. కాబట్టి విక్టిమ్స్ ఎక్కడైతే నివాసం వుండదలుచుకుంటారో అక్కడ స్థలం ఇవ్వండి, ఇళ్లు కట్టించి ఇవ్వండి. ఇప్పుడు మీరు ఏవిధంగానైతే స్లో గా, పేషన్స్‌తో, సైంటిఫిక్‌గా, లాజిక్‌తో చేస్తున్నారో, అదేవిధంగా భవిష్యత్తులో కూడా చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఇ .దయాకర్‌రావు: అధ్యక్షా, ప్రభుత్వం తరపున బాధితురాలికి ల్యాండ్ ఇస్తామన్నారు, అదేవిధంగా ఆమె పాపను చదివిస్తాం, ఇళ్లు కట్టిస్తామన్నారు, బాగానే వుంది. ఎక్స్‌గ్రేషియా కూడా లక్ష రూపాయలు ఇస్తామన్నారు. ఎస్.సి., ఎస్.టి. చట్టం తీసుకొచ్చిన తర్వాత ఇటువంటి సంఘటనలు జరిగినపుడు బాధితులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడానికి కలెక్టర్ ఆధ్వర్యంలో వున్న రూ.50వేలను ఇవ్వడం జరుగుతుందని ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. మొదట రూ.25వేలు ఇచ్చి, దోషులకు శిక్ష పడిన తర్వాత మిగతా రూ.25వేలు ఇచ్చే ప్రతిపాదన వుంది. ఇపుడు ఆ అమ్మాయికి ఈ రూ.50వేలు మాత్రమే ఇస్తారా? లేక దానికి అదనంగా మరో లక్ష రూపాయలు ఇస్తారా? రెండూ ఇస్తున్నట్లు ప్రకటిస్తే బాగుంటుందని కోరుతున్నాను.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సభ్యులను కోరేదేమంటే, ఇటువంటి సంఘటనలు జరిగినపుడు వాటిని రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకోవడానికి ప్రయత్నం చేయవద్దు. హోంమినిస్టర్‌గారు రాజీనామా చేయాలి, ఎస్‌ఐ ని సస్పెండ్ చేయాలని అంటున్నారు. ఇటువంటి ఇన్సిడెంట్లు జరిగినపుడు అందరూ ఏకకంఠంతో ఖండించండి. అంతేగాని ప్రతి విషయాన్ని రాజకీయం చేస్తూ, దాని మూలంగా రాజకీయ లబ్ధి పొందడానికి ప్రయత్నం చేయవద్దని కోరుతున్నాను.

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డిః అధ్యక్షా, గోవర్ధన్‌రెడ్డిగారు చాలా వివరంగా చెప్పారు. మంత్రిగారు సమాధానం చెబుతూ, ఐదుగురిని ఆమె ఐడెంటిఫై చేయలేకపోతున్నందున యాక్షన్ తీసుకోలేకపోతున్నామన్నారు. అది వాస్తవం అయి వుండవచ్చు . కాని ఎస్.ఐ. స్వాధీనంలో వున్న అమ్మాయిని ఏవిధంగా తీసుకెళ్లారు? దీనికి బాధ్యత వహించవలసిన ఎస్.ఐ, సి.ఐ, సివిల్ కానిస్టేబుల్స్ మీద యాక్షన్ మీరు యాక్షన్ తీసుకోకపోవడానికి కారణమేమిటి? కల్‌ప్రిట్స్‌ను గుర్తించండి, వీరిని గుర్తించడానికి కావలసిన సమయాన్ని తీసుకోండి. కాని సంఘటనను చూస్తూ బాధ్యతారహితంగా వ్యవహరించిన ఎస్.ఐ., సి.ఐ., సివిల్ కానిస్టేబుల్స్ మీద యాక్షన్ తీసుకోవడానికి మీకు అభ్యంతరమేమిటి? మీరు మీద యాక్షన్ తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. మీరు ముందు ఆవిధంగా చేస్తే సమస్య కొంతవరకు సబ్సిడైజ్ అవుతుంది. ఆమె దోషులను ఐడెంటిఫై చేయలేకపోతోంది, అందువల్లే మేము యాక్షన్ తీసుకోలేకపోతున్నామని చెప్పడం సరైనది కాదు. వెంటనే 24గంటల్లో మీరు ఏమి యాక్షన్ తీసుకుంటారో తీసుకుని దాన్ని ఇంప్లిమెంట్ చేసి చెబితే సరిపోతుంది.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ః అధ్యక్షా, హోం మినిస్టర్‌గారు మాట్లాడుతూ, ఆమె ఆ ఐదుమందిని ఐడెంటిఫై చేయలేకపోతోంది, ల్యాబ్ నుంచి రిపోర్టు వచ్చిన తర్వాత యాక్షన్ తీసుకుంటామని అంటున్నారు. అధ్యక్షా, ఒక సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో 14మంది రోడ్ చెకప్ కోసం వెళ్లారు. ఎస్.ఐ., సి.ఐ.గారు అందరూ అక్కడే వున్నారు. ఇటువంటి సంఘటనలు జరుగుతున్నపుడు వాటిని ప్రివెంట్ చేయవలసిన బాధ్యత ఎస్.ఐ., సి.ఐ. లమీద వుంది. ఒక స్త్రీ మానభంగానికి గురవుతుంటే ఆమెను రక్షించవలసిన బాధ్యత ఎస్.ఐ., సి.ఐ. లమీద లేదా? అని అడుగుతున్నాను. ఆవిధంగా మహిళ మానభంగానికి గురవుతుంటే వారు ఎలా ఊరుకున్నారు? వారు ఏమి చేశారు? ఎందుకు ప్రివెంట్ చేయలేదు? ఎందుకు ఎంక్వైరీ చేయలేదు. ఇన్సిడెంటును ప్రివెంట్ చేయవలసిన బాధ్యత వీరి మీద వుంది. కావున బాధ్యతారహితంగా వ్యవహరించిన సిఐ,ఎస్.ఐ లతోబాటు మొత్తం 14మంది సస్పెండ్ చేయండి. అదేవిధంగా ఈ అత్యాచారంలో ఇన్‌వాల్వ్ అయిన వారందరినీ లీగల్‌గా ప్రాసిక్యూట్ చేయండి. ఎస్.సి., ఎస్.టి . యాక్ట్ క్రింద వీరిని శిక్షించండి. ఏదైనా గ్రామంలో ఇన్సిడెంట్ జరిగినపుడు ఫిర్యాదు చేస్తే వెంటనే యాక్షన్ తీసుకుంటారు. కాని ఎందుకు ఈ కేసులో యాక్షన్ తీసుకోవడం లేదు? ఇన్సిడెంట్‌లో ఏమి జరిగిందో డాక్టర్స్ తమ రిపోర్టులో చెబుతారు. హోంమినిస్టర్‌గారు ఎందుకు వీరిని వెనకేసుకొస్తున్నారో అర్థం కావడం లేదు. సి.ఐ,ఎస్.ఐ లతో సహా ఈ 14మంది సస్పెండ్ చేయవలసిన అవసరం వుంది. ప్రభుత్వానికి ఈవిషయంలో చిత్తశుద్ధి వుంటే వెంటనే వీరిని సస్పెండ్ చేయవలసిందిగా కోరుతున్నాను.

మ.12.30

శ్రీ డి. రాగ్యానాయక్ః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు కానీ మంత్రులు కానీ పర్యటనలకు పోతే అధికారులు కనీసం ఏ భోజనానికో వెళ్లి, గైర్‌హాజరయితే, సస్పెండ్ చేసే ఆనవాయితీ ఉంది. ఇంత దారుణం జరిగితే అక్కడ గల ఎస్.ఐకి పిటిషన్ ఇవ్వడానికి వెడితే, ''ఏమీ జరగలేదు'' అని చెప్పి '' ఎస్.పికి చెబుతావా, డి.ఐ.జికి చెబుతావా, నీ తాతకు చెబుతావా, ముత్తాతకు చెబుతావా'' అని సి.ఐ, ఎస్.ఐలు అంటే, వారిని సస్పెండ్ చెయ్యడానికి ఎందుకు వెనక్కి పోతున్నారు? గిరిజనులు, హరిజనులు, వెనుకబడిన వర్గాల వారు, పేదప్రజలకు ఆంధ్రప్రదేశ్‌లో న్యాయం జరిగే అవకాశం ఉందా? ఇటువంటివి కొనసాగడం చాలా విచారకరమైన విషయం.

( అధికార పక్షం నుండి అంతరాయం)

శ్రీ కాగిత వెంకట రావు (మల్లేశ్వరం) ః అధ్యక్షా, .......

శ్రీ డి. రాగ్యానాయక్ః ( శ్రీ కాగిత వెంకటరావును ఉద్దేశిస్తూ) ఈ అన్యాయం నీకు జరిగితే తెలిసేది. కడుపు నొప్పి నాకు ఉంది, నీకు ఇంజెక్షన్ చేస్తే ఏమవుతుంది? పడిపోతావు.

శ్రీ డి. గోపాల్ (సూర్యాపేట)ః ఒక సామాన్యుడికి సమాజంలో ప్రభుత్వం కల్పించిన హక్కు ఏమంటే, హరిజనులను,గిరిజనులను ఎవరయినా తిట్టారంటే సీరియెస్ యాక్షన్ ఉంటుంది. ఇక్కడ ఒక గిరిజన మహిళ పోలీస్ కస్టడీలో గల ఆమెను తీసుకుపోయారంటే, ఈ రకంగా దారుణంగా మానభంగం చేశారంటే, విచారణ కూడా లేకుండా చట్టప్రకారం యాక్షన్ తీసుకోవాలి. మంత్రిగారిని కోరుతున్నాను. ఎవరయినా ఇటువంటి అత్యాచార సంఘటనల మీద కంప్లయింట్ చేస్తే, విచారణ లేకుండా వెంటనే చర్య తీసుకోవాలనేది చట్టం. ఆ చట్టం నీరుకారిపోతోంది. పోలీస్ కస్టడీలో గల వ్యక్తికి ఆ రకంగా జరిగితే, పోలీసులకు బాధ్యత ఉంటుంది. ఆ ఎస్.ఐ మీద చర్య తీసుకోవాలి. బాధితులకు ఈ సభలోనే ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తే, అణగారిని వర్గాల వారికి కొంత ధైర్యం కలుగుతుంది. తమకు అన్యాయం జరిగితే ప్రభుత్వం తమ వెంట ఉంది, శాసన సభ తమ వెంట ఉందనే విశ్వాసం కలిగించినట్లు ఉంటుంది. దయచేసి ఎక్స్‌గ్రేషియాను ప్రకటించండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః ఎస్.ఐ గారి నాయకత్వంలో గల సి.ఆర్.పి.ఎఫ్ వారు, సివిల్ కానిస్టేబుల్స్ తప్ప సి.ఐ లేనే లేరు. వారి వద్ద సమాచారం ఉంటే ఇవ్వమనండి.

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః సి.ఐ అని అనలేదు. ఎస్.ఐ ఉన్నారు అంటున్నాము. ఈ సంఘటన జరిగిందని సి.ఐకి చెబితే '' మీ ఇష్టం ఏం చేసుకుంటారో చేసుకోండి'' అని అన్నారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః అక్కడ గల ఎస్.ఐ మిగతా వారు అందరూ కూడా 5గురు వ్యక్తులు ఆ సంఘటనతో సంబంధం గల వారు ఉన్నారని చెబుతున్నారు. వారిని వెంటనే ఐడింటిఫై చేసి ఉంటే ఈ పాటికే వారిని అరెస్టు చేసి ఉండేవారము. ఐడింటిఫికేషన్ కోసం ప్రయత్నం చేస్తే, ఆ అమ్మాయి ఒక కానిస్టేబుల్‌ను అత్యాచారం చేసిన వారిలో ఉన్నట్లు గుర్తించింది. తీరా కనుక్కుంటే, ఆ కానిస్టేబుల్ లేరు, పోలీస్ స్టేషన్‌లో సెంట్రీ డ్యూటీలో ఉన్నారని తెలిసింది. ఈ విధంగా కన్‌ఫ్యూజన్ ఉంది.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః ఏమయినా చెయ్యగలరు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః రెడ్యానాయక్, నువ్వు వెళ్లు, మా అధికారితో పాటు నిన్ను పంపుతాను. వారిని కాపాడడానికి ప్రయత్నం చేస్తున్నట్లు అంటున్నారు. ఇంత దుర్మార్గం చేసిన వారిని, మనిషి అనే వాడు ఎవరయినా కాపాడడానికి ప్రయత్నం చేస్తారా? మీకు ఎస్.ఐతో వేరే ప్రాబ్లమ్స్ ఉంటే, అవి కూడా ఇక్కడ సెటిల్ చేసుకుంటామంటే ఎట్లా? అక్కడ గల ఎస్.ఐ, మిగతా కానిస్టేబుల్స్ అంతా వెహికిల్స్ చెకింగ్‌లో ఉన్నారు. ఒక వెహికిల్‌ను చెకప్ చేశారు. అంతకు ముందు ఒక మహిళ, ముసలామెను సారాయి ఉందని ప్రక్కన కూర్చోబెట్టారు. ఆమెతో పాటు ఒక పిల్లవాడు కూడా ఉన్నాడు. ఈ లోగా వీరు వచ్చారు. ఎస్. ఐ చెట్టు వద్ద ఉన్నాడు. వీరి వద్ద సారాయి బాటిల్స్ ఉన్నాయని కూర్చోబెట్టారు. ఈ లోగా పిల్లవాడు వచ్చి, పేదవారం, వదిలిపెట్టండి అంటే ఎస్.ఐ ఆ ముసలామెను వదిలిపెట్టాడు. వెళ్లిపొమ్మన్నాడు.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః డబ్బులు తీసుకుని పొమ్మన్నాడు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః డబ్బు తీసుకున్నాడో, లేదో  నేను ఎట్లా నమ్మాలి? ఆ విధంగా జరిగింది.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః పోలీసులు డబ్బు లేకుండా వదిలిపెడతారా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః అన్నిటికీ రాజకీయం చేసి మాట్లాడడం నాకు అర్థం కావడం లేదు.ఆమె వెళ్లిపోయింది. ఆ విధంగా వెళ్లిపోయిన తరువాత ఈ సంఘటన జరిగింది. వీరు కూడా వెళ్లిపోయారు. ఇది 16వ తేదీన జరిగింది. 19వ తేదీ వరకూ చెప్పలేదు. 19వ తేదీన అత్త, భర్త వస్తే చెప్పింది. 20 తేదీన 3 గంటలకు రిపోర్టు చెయ్యగానే కేసును రిజిస్టర్ చేశారు. గోవర్ధన రెడ్డిగారు అంటున్నారు. సి.ఐ, ఎస్.ఐ కేసు రిజిస్టర్ చేసుకోలేదని.  దాని మీద నేను వెరిఫై చేయిస్తాను. నోటీసు ఇచ్చినా, కేసు నమోదు చెయ్యకపోతే, డెఫినిట్‌గా చర్య తీసుకుంటాము.  ఆ విధంగా పోలీస్ స్టేషన్‌లో కేసు రిజిస్టర్ చేయడం జరిగింది. ఆ అమ్మాయిని వెంటనే హాస్పటల్‌కు పంపడం జరిగింది. ఎస్.పి పర్సనల్‌గా తండాకు వెళ్లారు. 6 గంటల నుండి రాత్రి వరకూ అక్కడే ఉన్నారు. ఎవరు కారకులు అనే దానిపై వెరిఫై చేశారు. ఆ తరువాత ఐడింటిఫికేషన్ చెయ్యాలని చెప్పారు. రాంగ్ ఐడింటిఫికేషన్ అయితే ఆ ఎస్.పి మాత్రం ఏం చేస్తారు? ఆ కన్‌ఫ్యూజన్ ఉంది. ఆ అమ్మాయికే కన్‌ఫ్యూజన్ ఉంది. ఆ దుస్తుల మీద ఏమయినా మరక ఉన్నా, కనుక్కోవచ్చని, దుస్తులను ప్యాక్ చెయ్యండి అని, వాటిని డి.ఎస్.ఎ టెస్ట్‌కు పంపారు.  డి.ఎస్.ఎ రిపోర్టు రెండు, మూడు రోజులలో వస్తుంది. రాగానే వెంటనే వారి మీద క్రిమినల్ యాక్షన్ తీసుకుంటాము. ఎక్స్‌గ్రేషియా గురించి చెప్పాను. రిపోర్టు ప్రకారం క్రిమినల్ యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. సస్పెన్షన్ అనేది శిక్ష కాదు. ఖచ్చితంగా క్రిమినల్ కేసులను పెట్టవలసిందే. దానికి గాను ఇక్కడ జరుగుతున్న చర్చ ప్రభావితం కారాదని కొన్ని విషయాలు నేను చెప్పదలుచుకోలేదు.  అంతే కానీ మరొకటి కాదు. కొంత కన్‌ఫ్యూజన్ ఉంది. తాండాలోనే ఉంది. అక్కడికి వచ్చిన విట్‌నెస్‌లలో కూడా కన్‌ఫ్యూజన్ ఉంది. అమ్మాయికి కూడా కన్‌ఫ్యూజన్ ఉంది. అవి ఇక్కడ డిస్కస్ చేస్తే, ఎవిడెన్స్ క్రింద డిఫెన్స్‌కి అవతల వారు పెట్టుకునే అవకాశం ఉంటుంది. ఇష్యూ మీద మేము చాలా సీరియస్‌గా ఉన్నాము. వారికి పనిష్‌మెంట్ దొరకాలి. తప్పించుకునే అవకాశం ఎక్కడా ఇవ్వరాదనే కొన్ని విషయాలు నేను ఇక్కడ చెప్పడం లేదు తప్ప మరొకటి కాదు. హవుస్ జరుగుతూనే ఉంటుంది. మాకు తెలుసు. ఏ విధంగా చర్య తీసుకుంటామో మీరే చూడండి.

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః అధ్యక్షా,

శ్రీ పి. గోవర్ధన రెడ్డిః అధ్యక్షా, ఎస్. ఐ మీద ఎందుకు చర్య తీసుకోరు? ......

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః గవర్నమెంట్ స్పష్టంగా ఆన్సర్ చేసింది. నేను ఎవరినీ ఎలవ్ చెయ్యడం లేదు. దయచేసి కూర్చోండి.

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః మంత్రిగారు చాలా స్పష్టంగానే చెప్పారు. ఈ గవర్నమెంట్‌కు కమిట్‌మెంట్ ఉంది, క్రిమినల్ యాక్షన్ తీసుకుంటాము అని చెప్పారు. ధన్యవాదాలు. ఇక్కడ రెండు సంఘటనలు ఉన్నాయి. ఒకటి రేప్ చేసిన వారిని ఐడింటిఫై చెయ్యలేదు. 2, 3 రోజులు టైం కావాలి, క్రిమినల్ కేసులు ఫైల్ చేస్తామంటున్నారు. దాని మీద మాకు బేధాభిప్రాయం లేదు. కానీ సబ్ ఇన్స్‌పెక్టర్ అక్కడే ఉండి, వారి సంరక్షణలో ఉండగా జరిగితే, వారి మీద వెంటనే చర్య తీసుకోడానికి ఏమిటి అభ్యంతరం?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: చెప్పారు కదా?

శ్రీ జె.సి. దివాకర రెడ్డి: ఎస్. ఐ ఉన్నారు. వారే ఫస్ట్ ఎక్యూజ్డ్. మంత్రి గారు కూడా వారు అక్కడ ఉన్నట్లు ఒప్పుకుంటున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఆల్‌రెడీ రిప్లయే ఇచ్చారు.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి: ఏం చెప్పారండీ? దోషులను గుర్తించలేదు అన్నారు. దాని గురించి కాదు. దోషులను గుర్తించే వరకూ యాక్షన్ తీసుకోలేమని అన్నారు. అర్థం ఉంది. కానీ ఎస్.ఐ సమక్షంలో వారు క్రింద ఉండగానే జరిగితే, అతని మీద చర్య తీసుకోవడానికి ఏం అభ్యంతరం చెప్పమనండి. అతనే ఫస్ట్ కల్‌ప్రిట్. ఆయన సమక్షంలోనే ఆల్‌మోస్ట్ ఆల్ జరిగింది.

మ. 12.40

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: మంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి: ఎక్కడ చెప్పారు? ఇప్పుడు చెప్పమనండి. తరువాత ఎక్స్‌గ్రేషియా గురించి చెప్పమనండి. స్పష్టంగా రు. 5 లక్షలు ఇవ్వాలని మేము డిమాండ్ చేశాము. దాని సంగతేమిటి? ఎస్.ఐని ఏం చెయ్యబోతున్నారు? అది చెప్పమనండి. అయిదుగురు ఉన్నారు. వారిని గుర్తించలేదు అనేదే పదేపదే చెబుతున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఎక్స్‌గ్రేషియా ఆల్‌రెడీ ప్రకటించారు.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి: చెయ్యలేదు. రు. 5 లక్షలు ఇవ్వాలని మేము డిమాండ్ చేశాము. అది ఇవ్వాలి. ఎస్.ఐ పరిస్థితి చెప్పమనండి. వారెవరో నేరం చేస్తే ప్రభుత్వం తన భుజస్కంధాల మీద వేసుకోవలసిన అవసరం ఏమిటి? ఎస్.ఐ మీద యాక్షన్ తీసుకుంటారా, లేదా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్: నేను ఇందాకే చెప్పాను. అక్కడ గల పరిస్థితులలో, వారిని వెళ్లమని చెప్పిన తరువాత, వారంతా వెళ్లిపోయిన తరువాత ఈ సంఘటన జరిగింది అని చెప్పారు. ఎక్కడ జరిగిందనేది కూడా ....

(అంతరాయం)

శ్రీ పి. గోవర్ధన రెడ్డి: ప్లీజ్ వినండి....

శ్రీ ఇ. దయాకర రావు: మీరు చెప్పినవే వాస్తవాలు అంటే ఎట్లా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్: ఇంకా ఏదయినా సమాచారం ఉన్నా తీసుకోడానికి నేను సిద్ధంగా ఉన్నాను.

(అంతరాయం)

శ్రీ పి. గోవర్ధన రెడ్డి: అధ్యక్షా,...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ఇది పద్ధతి కాదు. గోవర్ధన రెడ్డిగారూ కూర్చోండి. సఫిషియెంట్ టైం ఇచ్చాను. సురేష్‌రెడ్డిగారూ దీనిని క్లోజ్ చేద్దాము.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డిః వారు ఫ్యాక్ట్స్ చెబుతున్నారు.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ప్లీజ్, హోంమంత్రిగారిని చెప్పనివ్వండి. మంత్రిగారూ కంప్లీట్ చెయ్యండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః మేము ఎక్స్‌గ్రేషియా రు. 1 లక్ష ఇస్తామని చెప్పాము. మొదటి నుంచీ చెబుతూనే ఉన్నాము.

( కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం )

శ్రీ డి. గోపాల్ః ఆమెను భర్త వదిలి పెట్టాడు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః నేను చెబుతుంటేనే అందరూ మాట్లాడితే ఎట్లా? రీహ్యాబిలిటేషన్ గురించి అడిగారు. అదే ప్రాంతంలో కాకుండా, వేరే చోట, వారికి ఎక్కడ కన్వీనియెంట్‌గా ఉంటుందని అనుకుంటే అక్కడ ఏర్పాటు చేస్తాము. వారి పిల్లలకు చదువు గురించి అడిగారు. ఖచ్చితంగా ఏర్పాటు చేస్తాము. బాధ్యుల మీద కఠిన చర్యలు తీసుకుంటాము. అక్కడకు సీనియర్ అధికారులు ముగ్గురు వెళ్లారు. ఎస్.ఐ కానిస్టేబుల్స్ వెహికిల్స్ చెకింగ్ చేస్తున్నారు. అప్పుడు జరిగిన సంఘటన. సంఘనకు ముందే ఎక్కడి వారు అక్కడికి వెళ్లిపోయారు. వెళ్లిపోయిన తరువాత ఈ సంఘటన జరిగితే, ఎస్. ఐ ఉన్నారు అంటే ఎట్లా? అయినప్పటికీ నేను క్లియర్‌గా చెప్పాను. అందరినీ ఎగ్జామిన్ చెయ్యమని చెప్పాను. కొద్దిగా నాలెడ్జి ఉన్నా, కనీసం చెప్పగానే కేసు రిజిస్టర్ చేసుకోకపోయినా యాక్షన్ తీసుకుంటాము. దానిపై 5 నిమిషాలలో, ఇక్కడే, ఇప్పుడే తేలే సమస్య కాదు. రెండు, మూడు రోజులు ఆగితే తేలుతుంది. ల్యాప్సెస్ ఉంటే ఎవరినీ వదిలేది లేదు.

డా. ఎం.వి. మైసూరారెడ్డిః వారు మిస్‌లీడ్ చేస్తున్నారు. జరిగిన దానిపై పత్రికలలో వచ్చిన ప్రకారం, సభ్యులు మాట్లాడిన దాని ప్రకారం ఈ రేప్ సంఘటనలో సి.ఆర్.పి.ఎఫ్ జవాన్లు ఇన్‌వాల్వ్ అయి ఉన్నారు. ఐడింటిఫికేషన్ కావాలి, డి.ఎన్.ఎ పరీక్షల తరువాత తెలుస్తుంది అన్నారు. దానికి అభ్యంతరం లేదు. కాకపోతే ఈ ట్రూప్‌ను లీడ్ చేసినది ఎస్.ఐ. సివిల్ కానిస్టేబుల్స్, సి.ఆర్.పి.ఎఫ్ వారు ఉంటారు. సి.ఆర్.పి.ఎఫ్ వారు చెకింగ్ చెయ్యరు. వారు ప్రొటెక్షన్‌కు ఉంటారు. ఇలిసిట్ లిక్కర్ ఉంటే కేసు రిజిస్టర్ చేసి, అరెస్టు చేసే బాధ్యత ఎస్.ఐ మీద ఉంటుంది, కానిస్టేబుల్స్ మీద ఉంటుంది కానీ సి.ఆర్.పి.ఎఫ్‌కు ఉండదు. ఆ విషయం హోం మంత్రిగారు మరచినట్లు ఉన్నారు. నేను అనేది డీటైన్ చేసిన వారిని పంపలేదు. తరువాత సంఘటన జరిగింది కనుక ఖచ్చితంగా ఎస్.ఐ బాధ్యుడు. కానిస్టేబుల్స్ బాధ్యులు. సారాయి ఉందని ఆమెను పట్టుకుంటే కేసు పెట్టి, అరెస్టు చెయ్యాలి. గిరిజన మహిళ అని వదిలిపెట్టాలనుకుంటే, సక్రమంగా పంపే బాధ్యత ఎస్.ఐకు ఉంటుంది. కనుక డెరిలిక్షన్ ఆఫ్ డ్యూటీ క్రింద అతడిని సస్పెండ్ చెయ్యాలి. మంత్రి గారు సభను మిస్‌లీడ్ చెయ్యడం అన్యాయం. ఆ బృందానికి ప్రొటెక్షన్‌కు సి.ఆర్.పి.ఎప్ ఉంటుంది. వారికి చెక్ చేసే పవర్ లేదు. ఎస్.ఐ, కానిస్టేబుల్స్ చేసే డ్యూటీ. టెర్రరిస్టులు ఉంటారు కనుక భయం ఉంటుందని పెడతారు. సి.ఆర్.పి.ఎఫ్‌కు ఇలిసిట్ లిక్కర్ మీద చెక్ చేసే అధికారం ఉండదు. డెరిలిక్షన్ ఆఫ్ డ్యూటీ క్రింద ఎస్.ఐను సస్పెండ్ చెయ్యాలి. దానిని మేము డిమాండ్ చేస్తున్నాము.

(అంతరాయం)

శ్రీ ఇ. దయాకర రావుః కావాలని చేస్తున్నారు ఇదంతా.

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః దయాకర రావుగారికి తెలియకపోతే కూర్చోమనండి. ప్రభుత్వానికి బాధ్యత లేదు. జరిగిన సంఘటన మీద ఎస్.ఐను సస్పెండ్ చెయ్యాలి ఎంక్వయిరీ అయ్యే వరకూ. సి.ఆర్.పి.సి ఏమయినా వారికి తెలుసా?

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ప్లీజ్, దయచేసి కూర్చోండి. దయాకర రావుగారూ కూర్చోండి. ప్రయివేట్ మెంబర్స్ బిల్ తీసుకుంటున్నాను. కృష్ణయ్య గారూ, ...

( కాంగ్రెస్ పార్టీ నుండి తీవ్ర అంతరాయం)

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః ఎస్.ఐను వెంటనే సస్పెండ్ చెయ్యాలి. హోం మంత్రిగారు చెప్పాలి.

శ్రీ కాగిత వెంకట రావుః కావాలని గొడవ చేస్తున్నట్లు ఉంది.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః మానభంగం చేస్తే, సస్పెండ్ చెయ్యకపోతే ఎట్లా? బాధ్యత లేదా?

( శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ తమ స్థానం వదిలి, వెల్‌లోకి వచ్చి మాట్లాడసాగారు.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ప్లీజ్ రెడ్యానాయక్ గారూ మీ స్థానంలోకి వెళ్లండి.

( ఈ దశలో శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్, శ్రీ కె. వెంకట రావు, శ్రీ డి. రాగ్యానాయక్, శ్రీ జె.సి. దివాకర రెడ్డి, శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ సభ్యులచె అంతరాయం.)

Please resume your seats.

శ్రీ కాగిత వెంకట రావుః మాటమాటకూ పోడియం దగ్గరకు పోతే ఎట్లా? ప్రభుత్వంలో ఉండి కూడా మేము నోటీసు ఇచ్చి, అడిగాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః వెంకటరావుగారూ కూర్చోండి. ప్లీజ్ టేక్ యువర్ సీట్స్.

(బెల్)
(అంతరాయం)

మ.12.50

శ్రీ కె. ఆర్.సురేష్ రెడ్డి:– అధ్యక్షా, చాలా డీటెయిల్డ్‌గా చర్చ జరిగింది. ఇక్కడ అన్ని విషయాలు బయటకు వచ్చాక we are asking the Government to react on the two specific issues.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వినండి. మీరు చైర్‌ని కూడా వినరా? కైండ్లీ హియర్ మి. టీ బ్రేక్ కన్నా ముందు మంత్రి గారు సమాధానం చెప్పారు. అయినా కూడా మీరు మళ్లీ అడిగితే గిరిజన మహిళకు సంబంధించిన అంశం అంటే నేను చాలామందికి అవకాశం ఇచ్చాను. మినిస్టర్ గారు చాలా స్పెసిఫిక్‌గా 3, 4 సార్లు డీటెయిల్డ్‌గా చెప్పారు. ఇక ఫర్దర్‌గా దీనిపైన డిస్కస్ చేయడం మంచిది కాదు. మీరు ప్రొటెస్ట్ చేయదలచుకుంటే చేయండి. I will give permission. Now, I will not allow further clarification on the subject.

SRI K.R.SURESH REDDY: The protest is not a solution to this problem. We want the Government to react to the two specific issues.

MR.DEPUTY SPEAKER: I will not allow any discussion on the subject.

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి:– ఈరోజు ప్రజలకు విశ్వాసం కల్పించవలసిన అవసరం ఉంది. ప్రొద్దుట క్వశ్చనవర్‌లో వస్తే మైత్రి సదస్సులు అని, ఫ్రెండ్లీ పోలీస్ అని అనేక కార్యక్రమాలు ప్రజలకు విశ్వాసం కల్పించడానికి పోలీసు శాఖ చేపట్టిందని మంత్రి గారు డీటెయిల్డ్‌గా చెప్పారు. ఇప్పుడే అరగంటలో మళ్లీ కాంట్రడిక్ట్ చేస్తున్నారు. The Government need not go on prestige. ఈ రోజు అక్కడ ఉన్న వారి కస్టడీలో ఈ మహిళ ఉన్నారు. వారి పై అత్యాచారం జరిగింది. కాబట్టి he is primarily responsible for it. Why can't the Government suspend him?

రెండవది – ఎక్స్ గ్రేషియా విషయం – మీరు బాంబుదాడులు జరిగితే వారికి ఎక్స గ్రేషియా ఇస్తున్నారు. ఎస్.టి మహిళ. రు. 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించమని కోరితే దాని మీద స్పందన లేదు. We want the Government to react on the two specific issues.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– సురేష్ రెడ్డి గారూ గవర్నమెంట్ చెప్పవలసింది చెప్పింది.

SRI K.R.SURESH REDDY: Let the Government react to it. Then we will register our protest. మేము అడిగేది తప్పా? గవర్నమెంటుకు ఎటువంటి చట్టం అడ్డం రాదు. అక్కడ ఉన్న ఎస్.ఐ ని సస్పెండ్ చేయడానికి it is well within the limits.

MR.DEPUTY SPEAKER: Now, I will take up the non official business listed for the day.

SRI K.R.SURESH REDDY: A prima facie case has been established and no rule prevents the Government from taking action.

MR.DEPUTY SPEAKER: I have closed the matter.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:– అధ్యక్షా, మేము ఆందోళన చేయడంలో ఉన్న ఔచిత్యం, మా ఆందోళన చెప్పనివ్వండి. మేము స్పష్టంగా ఉన్నాము.

మిస్టర్ డెప్యూటీ స్పకర్:– మీరు ప్రొటెస్ట్ చేస్తున్నారా?

(అంతరాయం)

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:- నేను ఒకే ఒక క్షణం చెబుతాను. మేము చెప్పేది మంత్రి గారు వింటే వారు తప్పక స్పందిస్తారు. We are ready to cooperate with the Chair. I will read out only one sentence.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దివాకరరెడ్డి గారూ మీరు చాలా చెప్పారు. ప్రొటెస్టు చేస్తున్నారా?

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:- వన్ క్లారిఫికేషన్ సర్.

MR.DEPUTY SPEAKER: Please resume your seat. This is not correct. I will not allow you. No further clarification. కృష్ణయ్య గారు మాట్లాడండి. నాన్ అఫిషియల్ రిజల్యూషన్.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:- నేను చెప్పేది ఒక్క క్షణం వినండి సర్. విని మేము అడిగే ఎంత న్యాయమో మీరే చెబుతారు. ఒక్క క్షణం వినండి.

MR.DEPUTY SPEAKER: Please resume your seats. I have given lot of time. Please cooperate withthe Chair.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:- ఇట్లా అయితే ఎలా సర్?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను కృష్ణయ్య గారిని పిలిచాను. దివాకర రెడ్డి గారు ప్లీజ్ కో ఆపరేట్ చేయండి.

(అంతరాయం)

కృష్ణయ్య గారూ, మీరు మాట్లాడతారా, లేక బడ్జెట్‌లోకి వెళ్లమంటారా? I will not allow on this issue. I have closed this subject.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేను కృష్ణయ్య గారిని పిలిచాను. దివాకర రెడ్డి గారు ప్లీజ్ కో ఆపరేట్ చేయండి.

(అంతరాయం)

కృష్ణయ్య గారూ, మీరు మాట్లాడతారా, లేక బడ్జెట్‌లోకి వెళ్లమంటారా? I will not allow on this issue. I have closed this subject.

(అంతరాయం)

కృష్ణయ్య గారూ, మీరు మాట్లాడతారా, లేక బడ్జెట్‌లోకి వెళ్లమంటారా? I will not allow on this issue. I have closed this subject.

కృష్ణయ్య గారూ, మీరు మాట్లాడతారా, లేక బడ్జెట్‌లోకి వెళ్లమంటారా? I will not allow on this issue. I have closed this subject.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:- వాస్తవం ఏమిటో, మేము చెప్పే ఒక్క సెంటెన్స్ వింటే మీకే తెలుస్తుంది.

MR.DEPUTY SPEAKER: No, please resume your seat. కృష్ణయ్య గారు మాట్లాడండి.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:- ఇది అన్యాయం సర్.

( కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసన సభ్యులు సర్వశ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్, డి. గోపాల్, డి రాగ్యానాయక్, కె. వెంకట రెడ్డి గార్లు వెళుతూ ఎస్. ఐ. ని సస్పెండ్ చేయాలి అని నినాదాలు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి కూర్చోండి. దివాకర రెడ్డి గారు మీరు చెప్పండి. ఇది పద్ధతి కాదు.

( శ్రీ డి. రాగ్యానాయక్, శ్రీ డి. గోపాల్ గార్లు పోడియం వద్ద కూర్చున్నారు )

దయచేసి మీరు మీ మీ స్థానాల వద్దకు వెళ్లి కూర్చోండి. ప్లీజ్ గో అండ్ రెజ్యూమ్ యువర్ సీట్స్. ఐ హేవ్ గివెన్ లాటాఫ్ టైమ్. దయచేసి మీరు మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

(పోడియం వద్ద ఉన్న సభ్యులు తమ తమ స్థానాల వద్దకు వెళ్లి కూర్చున్నారు)

శ్రీ జె. సి. దివాకర రెడ్డి:- అధ్యక్షా, ఈ ఎస్. ఐ పాత్ర ఉంది అనడానికి దయచేసి తమరు ఇచ్చిన నోట్‌ని ఒక్కసారి చూడండి. '' 19.2.2001 తేదీన తన భర్త, అత్తగారు గ్రామానికి తిరిగివచ్చిన పిదప, పోలీసు స్టేషన్‌లో ఒక ఫిర్యాదునిచ్చింది ''. అంతకంటే ముందు '' అంబోతు లక్ష్మి 20.2.2001 తేదీ సాయంకాలం 3.15 గంటలకు నారాయణ్‌పూర్ పోలీసు స్టేషన్‌లో ఒక ఫిర్యాదు చేసింది. '' ఇది రిజిస్టర్ చేశారు తప్ప మరొకటి కాదు.
మ. 1-00

ఇంత టైమ్ తీసుకున్న తరువాత కేసు రిజిస్టర్ చేశారంటే సబ్ ఇన్‌స్పెక్టర్ పాత్ర వుందా, లేదా అనేది దయచేసి తమరే చెప్పాలని నేను కోరుతున్నాను. మంత్రిగారే ఒప్పుకుంటున్నారు. సబ్ ఇన్‌స్పెక్టర్ అక్కడ వున్నారు. వారి వెంట సివిల్ పోలీసులు వున్నారు. అక్కడే ఈ సి.ఆర్.పి.ఎఫ్. పోలీసులు కూడా వున్నారు. వీళ్లందరు వున్నప్పుడు ఎస్.ఐ. ఎదురుగా ఇది జరిగినట్లా, లేక ఇంకొకటా మాకు అర్థం కావడం లేదు. వాళ్లు ఏమైనా హెడ్ క్వార్టర్స్‌కు వెళ్లిన తరువాత మరల వచ్చి ఆమెను తీసుకుని వెళ్లి రేప్ చేశారా? ఆ మాట మంత్రిగారు చెబితే కూర్చోవడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. అందుకని నేను మనవిచేసేది ఏమిటంటే ఇప్పుడు ఐడెంటిఫై చేయలేరు కాబట్టి వాళ్లను గూర్చి మేము మాట్లాడవలసిన అవసరం లేదు. రెండు రోజులకో, మూడు రోజులకో యాక్షన్ తీసుకుంటాము, క్రిమినల్ కేసు పెడతామని అంటున్నారు. అక్కడేమో ఎస్.ఐ. పాత్ర వున్నదని స్పష్టంగా వారే ఒప్పుకున్న తరువాత మరి ఆయనపై చర్య తీసుకోడానికి ఎందుకు సందేహిస్తున్నారు? It is very clear that the role of Sub Inspector is involved. The Government has to take action against him. దయచేసి ఆ ఎస్.ఐ. పైన కానిస్టేబులుపైన చర్య తీసుకోండి. దీనికి టైమ్ అవసరం లేదు. ఎక్స్‌గ్రేషియా విషయంలో కూడా ప్రభుత్వం లిబరల్‌గా ముందుకు రావలసిన అవసరం వున్నది. ఎందుకంటే ఇప్పటికే ఆమె భర్త వదిలి వేశారు. ఆమె అన్యాయం అయింది. ఈ రకమైన బాధలు వున్నాయి కాబట్టి ప్రభుత్వం ముందుకు వచ్చి ఆమెకు సహాయం చేయవలసిన అవసరం వున్నది.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, జరిగిన సంఘటన వివరాలు చాలా స్పష్టంగా చెప్పాను. స్టేట్‌మెంట్ కూడా ఇచ్చాను. ఎక్కడెక్కడైతే చెకింగ్ చేశారో అక్కడ సారాయి వున్నదని తేలింది. సరే, అపుడు ఆ అమ్మాయిని ప్రక్కన కూర్చోమన్నారు. ట్రైబల్స్ అంతా వచ్చి, ఏదో మేమూ మామూలుగా త్రాగుతూ వుంటాం సార్ అని రిక్వెస్ట్ చేసిన తర్వాత వెళ్లిపొమ్మన్నారు.

శ్రీ పి.గోవర్ధన్‌రెడ్డిః నో, నో సార్.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః మీరు అన్నదే కరెక్టా? నేను చెప్పేది కరెక్ట్ కాదు. If they want to make it a political issue then that is a different aspect.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః గోవర్ధన్‌రెడ్డిగారూ, మీరు చెప్పవలసింది చెప్పారు, మంత్రిగారిని కూడా పూర్తి చేయనీయండి. ప్రతి మాటకు రియాక్ట్ అయితే ఎలా? దయచేసి కూర్చోండి.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ః ఆవిధంగా వాళ్లు వెళ్లిపొమ్మన్నారు కాబట్టి వెళ్లిపోయారు. చెకింగ్ పార్టీ కూడా అక్కడి నుంచి వెళ్లిపోయింది. తర్వాత ఈ సంఘటన వాళ్ల దృష్టికి వచ్చింది.

శ్రీ జె..సి.దివాకర్‌రెడ్డిః వాళ్లు వెళ్లిపోతే, వీళ్లు వెళ్లిపోతే మరి సంఘటన ఎలా జరిగింది?

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ః నాకు అందిన సమాచారం ప్రకారం చెకింగ్ పార్టీ అక్కడి నుంచి వెళ్లిపోయింది. వెళ్లిపోయిన పది నిమిషాల తర్వాత ఈ సంఘటన చోటు చేసుకున్నది.

శ్రీ పి. గోవర్ధన్‌రెడ్డిః వెళ్లిపోలేదు సార్, నాది ఒక క్లారిఫికేషన్ .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః గోవర్ధన్‌రెడ్డిగారూ, ఇదివరకే మీకు టైమ్ ఇచ్చాం, దయచేసి కూర్చోండి .

శ్రీ టి .దేవేందర్‌గౌడ్ః అధ్యక్షా, నేను మళ్లీ రిపీటెడ్‌గా చెబుతున్నాను. ఎక్స్‌గ్రేషియా విషయం చెప్పాను. నిందితుల మీద తప్పకుండా యాక్షన్ తీసుకుంటాం . ఈ విషయం మీ ఒక్కరికే సంబంధించినది కాదు, డిపార్టుమెంట్ పరువుకు సంబంధించిన అంశం కూడా . ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని వదలిపెట్టేది లేదు. వారు చేసిన పొరపాటును మొత్తం డిపార్టుమెంటు మీద రుద్దుకుని చెడ్డపేరు తెచ్చుకుంటూ, వీళ్లను వెనకేసుకొచ్చి కాపాడడానికి చేస్తున్న ప్రయత్నం మాత్రం కాదు. డిఎస్‌పి రిపోర్టు వస్తుంది, వాళ్లను ప్రాసిక్యూట్ చేసి శిక్షించడం జరుగుతుంది. ఎస్.ఐ. తనకున్న ఇన్‌ఫ్లుయన్స్‌తో అక్కడే వుంటారనే అనుమానం మీకందరికీ వుంటుంది. వాళ్లను ఇమ్మీడియేట్‌గా అక్కడి నుంచి షిఫ్ట్ చేయమని చెబుతున్నాను. Now, itself he will be shifted. ఎవరైతే తప్పుచేశారో, పొరపాటు చేశారో వాళ్లను వదలి పెట్టం . సంబంధం లేని వ్యక్తులను పనిష్ చేయడమన్నది కూడా పద్ధతి కాదు. ఖచ్చితంగా రెండు రోజుల్లో రిపోర్టు వస్తుంది. ఇమ్మీడియేట్‌గా వారి మీద క్రిమినల్ చర్య తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

MR.DEPUTY SPEAKER: Now, I will take up non-official resolution.

శ్రీ పి. గోవర్ధన్‌రెడ్డిః క్లారిఫికేషన్ సార్ .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః నో మోర్ క్లారిఫికేషన్స్. ఇది పద్ధతి కాదు, గవర్నమెంట్ చెప్పవలసింది ఆల్‌రెడీ చెప్పింది.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ః ఎస్.ఐ.గారు అక్కడ వుండగా ట్రైబల్స్‌ను అరెస్ట్ చేశారు. ఎస్.ఐ.గారి కస్టడీలో వారు వుండగా ఆమెను మానభంగం చేశారు. చెకింగ్ పార్టీ వెళ్లి పోయిన పది నిమిషాల తర్వాత సంఘటన చోటు చేసుకున్నదని చెబితే ఎలా? వాస్తవ పరిస్థితి అది. మినిస్టర్‌గారు స్వయంగా అక్కడికి వెళ్లివచ్చారు కాబట్టి ఇమ్మీడియేట్‌గా రియాక్ట్ అయ్యారు. ఎస్.ఐ. కస్టడీలో మానభంగం జరిగితే వారిని ఎందుకు సస్పెండ్ చేయరు? వారిని ఎందుకు వెనకేసుకొస్తున్నారు?

శ్రీ పి.గోవర్ధన్‌రెడ్డిః నాకు అర నిమిషము మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మంత్రిగారు చాలా క్లియర్‌గా సమాధానం చెప్పారు. ఇప్పుడు హౌస్ జరుగుతోంది. కొన్ని విషయాలు బయటకు చెప్పడం మంచిది కాదు. ఇది డిపార్టుమెంటు అంతటికీ కూడా మచ్చ తెచ్చే పని కాబట్టి దీన్ని గవర్నమెంట్ తీవ్రంగా పరిగణిస్తోంది. The Minister has given assurance that he will inform the House in detail. వారు హామీ కూడా ఇచ్చారు. మనం న్యాయం చేయడానికి ప్రయత్నం చేయాలి తప్ప ఎక్కువసార్లు క్లారిఫికేషన్స్ అవసరం లేదు. నాయక్‌గారూ, this is the last clarification. After this I will not allow any clarifications.

(Interruptions from Sri P.Govardhan Reddy)

Your own party Member is speaking.

..

మ.1.10

శ్రీ డి. యస్. రెడ్యానాయక్: అధ్యక్షా, ఇది రాష్ట్రంలోని 4 కోట్లమంది మహిళల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం . ఈ రాష్ట్రంలోని 52 లక్షలమంది లంబాడా, గిరిజన యువతులకు సంబంధించిన విషయం . ఆ యువతిని ఐదుగురు కానిస్టేబుల్స్ రేప్ చేశారు. పోలీసు స్టేషన్‌లో కేసు రిజిస్టర్ అయింది. యస్ఐ సమక్షంలోనే, ఆయన అరెస్ట్ చేసిన తరువాతనే ఆయువతికి మానభంగం జరుగితే , యస్ఐకి సంబంధం లేదని చెప్పడం ఎంతవరకు న్యాయం? 14 మందిలో ఎవరు రేప్ చేశారనేది ఐడెంటిఫై చేయవలసి వుందని అన్నారు. యస్ఐ కస్టడీలో వుండగా రేప్ జరిగినప్పుడు దానికి సంబంధించిన పూర్తి బాధ్యత ఆ యస్ఐకి వుంటుంది. అందువల్ల ఆయనను సస్పెండ్ చేయండి. రేప్ చేసిందెవరన్నది ఐడెంటిఫై చేసిన తరువాత నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపండి. దీన్ని ప్రిస్టేజ్‌గా తీసుకోవలసిన అవసరం లేదు. దీనికి అన్ని పార్టీల వారు స్పందించారు. సోదరీమణి హైమవతి నిందితులకు ఉరిశిక్ష వేయమన్నారు. యస్ఐని సస్పెండ్ చేస్తే గిరిజనులకు ఈ రాష్ట్రంలో ధైర్యం వస్తుంది. తమకు న్యాయం జరుగుతుందనే విశ్వాసం వారికి కలుగుతుంది. యస్ఐని సస్పెండ్ చేస్తూ మిగతావారిని హోంమంత్రిగారు చెప్పినట్లే చేయండి. లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా చాలదు. కలెక్టర్ గారు రు. 50,000 యిస్తారు. రు. 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా యిస్తూ, ఐఏవై గృహం , రెండు ఎకరాల భూమి, ఉద్యోగం యివ్వండి. ప్రిస్టేజ్‌కి పోవద్దు . పోలీసులు ఏదయినా తారుమారు చేయగల సామర్థ్యం వున్నవారు. మంత్రిగారు యస్ఐని సస్పెండ్ చేయాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నాను. మంత్రిగారిని జవాబు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఎక్స్‌గ్రేషియా రు. 5 లక్షలకు పెంచాలని, ఉద్యోగం, ల్యాండ్ కావాలని అడుగుతున్నారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: నేను యింతకుముందు చాలా స్పష్టంగా చెప్పాను. ఎక్స్‌గ్రేషియా లక్ష రూపాయలు యివ్వడం జరుగుతుంది. ఆ అమ్మాయిని, ఆమె కుటుంబసభ్యులను అడిగి అక్కడ కాకుండా మరెక్కడయినా సెటిల్ అవుతామంటే

అక్కడ వారికి యిల్లు కట్టించడం జరుగుతుంది. గవర్నమెంట్ ల్యాండ్ వుంటే యివ్వండని చెప్పాము. లేదా ల్యాండ్ పర్చేజ్ స్కీమ్ క్రింద అందుబాటులో ల్యాండ్ వుంటే యిస్తామని మనవి చేస్తున్నాను. ఇది నాలుగు కోట్లమంది మహిళలకే కాదు, అందరికీ తలవంపులు తెచ్చే సంఘటన. ఈ సంఘటనకు సంబంధించి బాధ్యులెవరినీ వొదిలిపెట్టేది లేదు. డ్యూటీలో వుండి పొరబాటు చేస్తే వదిలిపెట్టము. యస్ఐని అక్కడ. నుండి షిఫ్ట్ చేస్తాము. కానిస్టేబుల్స్‌ను సరండర్ చేయవలసిందిగా కోరాము. ఎక్కడా యిన్‌ఫ్లూయెన్స్ చేయడానికి వీలులేదు. డియస్‌పి రిపోర్టు మూడు, నాలుగు రోజుల్లో తెప్పిస్తున్నాము. రిపోర్టు రాగానే బాధ్యులపైన క్రిమినల్ యాక్షన్, కఠిన చర్యలు తీసుకుంటాము. Severe punishment will be imposed on the guilty as they are not ordinary citizens. చట్టాన్ని పరిరక్షించవలసిన వ్యక్తులు, న్యాయం చేయవలసిన వ్యక్తులు దీనిలో యిన్‌వాల్వ్ అయినప్పుడు కఠినశిక్ష విధించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

Mr. Deputy Speaker: Let us now take up the Private Members' business.

శ్రీ డి.యస్. రెడ్యానాయక్:అధ్యక్షా, చిన్న క్లారిఫికేషన్.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్: రెడ్యానాయక్‌గారూ, మీకు యాంపుల్ టైమ్ యిచ్చాను. Please co-operate with the Chair. Please resume your seat.

శ్రీ డి. గోపాల్: గిరిజన స్త్రీకి అన్యాయం జరుగుతూ వుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. వెంటనేస్పందించి తగు చర్యలు తీసుకోవలసిందిగా హోంశాఖా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి.యస్. రెడ్యానాయక్: అధ్యక్షా, చిన్న క్లారిఫికేషన్.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్: మీరు పదేపదే రిపీట్ చేస్తున్నారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: రాజశేఖర రెడ్డిగారు హౌస్‌లో వున్నారు. సభ్యులకు ఎవరికీ దీనిమీద బేదాభిప్రాయం లేదు. ఇది చాలా దుర్మార్గమైన సంఘటన. అపోజిషన్ లీడర్‌గారు కానీయండి, వారి పార్టీ సభ్యులు కానీయండి వారిపార్టీ తరఫున రమ్మనండి. అన్ని రాజకీయ పార్టీల వారము నా ఛాంబర్‌లో కూర్చుందాము. ఆఫీసర్స్ వున్నారు. వారు చెప్పిన వెర్షన్ కూడా విందాము. ఆ తరువాత కూడా సస్పెండ్ చేయమంటే చేయడానికి సిద్ధంగా వున్నాము. ఏమి జరిగిందో, ఎట్లా జరిగిందో అదంతా కొన్ని సభలో చెప్పదగినవి వుంటాయి, కొన్ని చెప్పదగనివి వుంటాయి. అక్కడ జరిగే యిన్‌వెస్టిగేషన్‌లో దీని ప్రభావం పడవచ్చు. నేరస్థుడు తప్పించుకోవడానికి, దీన్ని సాధనంగా వాడుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. లీడర్ ఆఫ్ ది అపోజిషన్ వున్నారు. రెడ్యానాయక్ గారు, యింకా ఎవరయినా అభ్యంతరం లేదు. అధికారులు యిక్కడే వున్నారు. టోటల్‌గా ఎక్స్‌ప్లెయిన్ చేస్తాము. జరిగిన సంఘటనను పూసగుచ్చినట్లు చెబుతాము. ఏమి యాక్షన్ తీసుకోమన్నా తీసుకోవడానికి సిద్ధంగా వున్నానని తెలియజేస్తున్నాను.

డా. వై. యస్. రాజశేఖరరెడ్డి: హోం మినిష్టర్ గారు ఎక్స్‌గ్రేషియాకు సంబంధించి లక్ష రూపాయలని అన్నారు. కొంత పెంచడానికి ప్రయత్నం చేయండి. మేము మీ దగ్గరకు మా డెలిగేషన్ పంపుతాము. ఎక్స్‌ప్లెయిన్ చేయండి. సంబంధిత అధికారులను పిలిపించండి. మీరు చెప్పిన తరువాత కూడా సస్పెండ్ చేయాలని వారంటే చేయడానికి మీరు ఒప్పుకున్నారు. యు వెంట్ ఆన్ రికార్డ్. ఇన్ కెమెరా విషయం చెప్పిన తరువాత కూడా వారు సస్పెండ్ చేయమని చెబితే సస్పెండ్ చేయడానికి సిద్ధంగా వున్నామని హోంమంత్రిగారు చెప్పారు. రెడ్యానాయక్‌గారు, రాగ్యానాయక్ గారు, వెంకటరెడ్డిగారు, గోపాల్‌గారు, గోవర్థన్‌రెడ్డిగారు వస్తారు. వీరు ఐదుగురు కన్విన్స్ అవుతే ఫైన్. మాట్లాడిన తరువాత కూడా సస్పెండ్ చేయండంటే , ఏకగ్రీవంగా

వారు కోరితే ప్లీజ్ డు . ఆ అమ్మాయిని దయచేసి నిమ్స్‌కు షిఫ్ట్ చేసే ఏర్పాటు చేయండి. I request Sri Nomula Narasimhaiah also to go along with delegation.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: నేను ఈ మ్యాటర్ ఇంతటితో క్లోజ్ చేస్తున్నాను. ఇప్పుడు అనధికార తీర్మానం టేకప్ చేస్తున్నాను. కృష్ణయ్య గారూ మాట్లాడండి.

## అనధికార తీర్మానం

## తెలుగుగంగ ప్రాజెక్టులో భాగమైన సోమశిల ప్రాజెక్టు క్రింది అన్ని పథకాలను, కాలువలను తక్షణం పూర్తి చేయుట గురించి.

శ్రీ బి. కృష్ణయ్య (ఆత్మకూరు): మన రాష్ట్రంలో నాగార్జునసాగర్, శ్రీశైలం, పోచంపాడు తరువాత చెప్పుకోదగ్గ ప్రాజెక్టు తెలుగుగంగ ప్రాజెక్టు. తెలుగుగంగ ప్రాజెక్టు ముఖ్యోద్దేశం మద్రాసుకు నీరు తీసుకుపోవడం కాగా మరొక వుద్దేశం తెలుగుగంగ ప్రాజెక్టు ఏ ప్రాంతం గుండా పోతుందో, ఆ ప్రాంతానికి నీరు యిచ్చి పంటలు పండించడం . తెలుగు గంగ ప్రాజెక్టు శ్రీశైలం రిజర్వాయరు నుండి నీరు తీసుకుంటుంది. శ్రీశైలం రిజర్వాయరు నుండి పోతిరెడ్డిపల్లి, వెలుగోడు క్రాస్ రెగ్యులేటర్ వీటన్నింటికీ నీరు వస్తూ వుంటే, ఈ కాలువ పనులు యింకా పూర్తి కాలేదు. 15 వేల క్యూసెక్కుల నీరు పారవలసి వుండగా 3, 4 వేల క్యూసెక్కుల నీరు మాత్రమే తెలుగుగంగ ప్రాజెక్టులో పారుతోంది. పెన్నా రివర్‌లో కలిసే కాల్వ ఈరోజు 15 వేల క్యూసెక్కుల వాటర్ కొరకు డిజైన్ చేయబడింది. మద్రాసుకు 1500 క్యూసెక్కుల నీరు ఆయొక్క కాల్వ నుండి వస్తే ఆకాల్వ పరిమాణాన్ని పెంచవలసి వుంటుంది. ఒక టియంసి నీరు పోవాలంటే ఎనిమిది రోజులు పడుతుంది. 15 టియంసి నీరు పారడానికి 120 రోజులు పడుతుంది. కాల్వ పరిమాణాన్ని 1500 క్యూసెక్కుల నుండి 5, 6 వేల క్యూసెక్కులకు సరిపడ పెడితే వరదలు వచ్చినప్పుడు వోవర్ ఫ్లో కాకుండా వుంటుంది. మామూలు రోజుల్లో మద్రాసుకు నీరు పోవడానికి 30, 40 రోజులు పడుతుంది. ఈయొక్క కృష్ణా నది నుండి నీటిని పెన్నా నదికి సంధానం చేసే ప్రాజెక్టు యిది. ఇది చాలా కారణాల వల్ల, ఆర్థికంగా తగిన ఫండ్స్ లేకపోవడం వల్ల, పూర్తి చేయవలసిన పనులు చాలా మిగిలి వుండడం వల్ల రైతులు బాధపడుతున్నారు. అదేవిధంగా తెలుగుగంగ ప్రాజెక్టులో వున్నటువంటి కొన్ని ప్రధాన భాగాలు, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్స్ సోమశిల, కండలేరు, ఈ రెండు రిజర్వాయర్స్ చాలా ముఖ్యమైన రిజర్వాయర్స్.
మ.1.20

వీటిలో సోమశిల ప్రాజెక్టు తీసుకొంటే, ఇది చాల నత్తనడకగా నడుస్తున్నది. 1973లో స్టేజ్ 1 క్రింద 17 కోట్ల రూ.లతో స్టార్ట్ చేస్తే, 16 టి.ఎం.సి.ల నీటి నిలువ సామర్థ్యం కొరకు డిజైన్ చేయడం జరిగింది. అదే విధంగా 1996లో స్టేజ్ 2 క్రింద 78 టి.ఎం .సి.ల నీటిని నిలువ చేసుకొనే సామర్థ్యంతో 467 కోట్ల రూ.ల అంచనాలతో ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులు మొదలు పెట్టడం జరిగింది. దీంట్లో రెండు ప్రధానమైన రెండు భాగాలున్నాయి. ఒకటి వర్క్స్ కాగా, రెండవది ల్యాండ్ అక్విజిషన్. వర్క్స్ విషయానికి వస్తే, కాలువలు పనులు గాని, డ్యామ్ పోర్షన్‌లో గాని పనులు సంపూర్ణంగా పూర్తి కాలేదు. ల్యాండ్ అక్విజిషన్ విషయానికి వస్తే, మార్చి, 2000 సంవత్సరం వరకు తీసుకొంటే, 79 గ్రామాల్లో సుమారు 17 వేల ఎకరాల భూమిని తీసుకొని, 122 కోట్ల రూ.లు నష్టపరిహారం క్రింద చెల్లించడం జరిగింది. అయితే ఇంకా 26 గ్రామాలకు సంబంధించి 81 కోట్ల రూ.లను నష్టపరిహారం క్రింద చెల్లించవలసి ఉంది. 2000-2001 సంవత్సరానికి గాను నష్టపరిహారం క్రింద 17 కోట్ల రూ.లు నష్టపరిహారం క్రింద చెల్లించగా, ఇంకా 64 కోట్ల రూ.లు చెల్లించవలసి ఉంది. ఈ 64 కోట్ల రూ.లు నష్టపరిహారం చెల్లించి, 330 కాంటూరు వరకు నీటిని తీసుకొని వెళ్లగల్గితేనే ప్రాజెక్టు పూర్తి స్థాయి వినియోగంలోకి వస్తుంది.

ప్రాజెక్టు వర్క్స్ తీసుకొంటే, డ్యామ్ పోర్షన్ తీసుకొంటే, కర్టెన్ గ్రన్‌టింగ్ అనేది చేయాలి. ఒకసారి పూరిస్థాయిలో నీరు వచ్చిన తరువాత చేసేటటువంటి పని కాదు ఇది. స్టేజీల వారీగా చేయాలి. ఈ రోజున 312 కాంటూరు వరకు నీరు ఉంది. 312 నుండి 330 కాంటూరు వరకు నీటిని తీసుకొని వెళ్లాలంటే, కర్టెన్ గ్రన్‌టింగ్ చేస్తే గాని నీటిని ఆ లెవెల్లోకి తీసుకొని వెళ్లడానికి సాధ్యం కాదు. అందువల్ల ఈ వర్క్ చాల ముఖ్యమైనది. అదే విధంగా ఇక్కడ గ్యాంట్రీ క్రేన్స్, స్టాప్ లాగ్ గేట్స్ ఉన్నాయి. వాటిని రిపేర్స్ చేయవలసి ఉంది. రేపు ఎప్పుడైనా రేడియల్ క్రస్ట్ గేట్లును ఓపెన్ చేయవలసి వస్తే, ఇవి తప్పకుండా పనిచేస్తేనే తప్ప, చేయలేం . అంతేకాకుండా ఉత్తర కాలువ, దక్షిణ కాలువలకు భవిష్యత్‌లో రిపేర్ చేయాలంటే, ఈ గ్యాంట్రీ క్రేన్స్, స్టాప్ లాగ్ గేట్స్ ఎప్పుడూ పనిచేస్తూ ఉండాలి. ఆ తరువాత వాక్ వే బ్రిడ్జి కూడ కంప్లీట్ కాకపోవడం వల్ల రేడియల్ క్రస్ట్ గేట్లను, గ్యాంట్రీ క్రేన్స్‌ను రిపేర్ చేయాలంటే కష్టం . వీటన్నింటిని రిపేర్ చేయాలంటే కేవలం 6 కోట్ల రూ.లు అయితే సరిపోతుంది కాని ఆ ఆరు కోట్ల రు.లు కూడ ఖర్చు చేయకపోవడం వల్ల డ్యామ్ పోర్షన్‌లో వర్క్స్ అన్నీ నిలిచిపోయాయి.

ఇక ఉత్తరం కాలువ విషయానికి వస్తే, ఈ కాలువ పొడవు 73 కి.మీ.కాగా, 50 కి.మీ.వరకు పనులు పూర్తి చేయబడ్డాయి. స్ట్రక్చర్స్ విషయానికి వస్తే, మొత్తం 140 పనులకు గాను 111 పనులు మాత్రమే పూర్తయ్యాయి, ఇంకా 23 స్ట్రక్చర్స్ పూర్తి కావాలి. అదే విధంగా , ఉప కాలువల విషయానికి వస్తే, 49 స్ట్రక్చర్స్‌కు గాను, 29 స్ట్రక్చర్స్ పూర్తయ్యాయి, ఇంకా 20 పూర్తి కావలసి ఉంది. దాని వల్ల కాలువ చివర భూముల వరకు నీళ్లు చేరకపోవడం వల్ల రైతాంగం చాల ఇబ్బంది పడుతున్నది. ముఖ్యంగా ఎ.ఎస్. పేట మండలం చాల వెనుకబడి న ప్రాంతం . కాలువ పనులు పూర్తి కాకపోవడం వల్ల ఈ మండల రైతాంగం చాల బాధపడుతున్నారు.

ఇక దక్షిణ కాలువ చూసుకొంటే, ఈ కాలువ పొడవు 76 కి.మీ.కాగా, దాంట్లో 49 కి.మీ. వరకు మాత్రమే పనులు పూర్తయ్యాయి. అదే విధంగా ఈ కాలువ క్రింద ఉపకాలువలు 46 ఉంటే, 14 కాలువలు మాత్రమే ఇప్పుడు తీసుకొన్నారు, ఇంకా 32 కాలువ పనులను చేపట్టాలి. అదే విధంగా 118 స్ట్రక్చర్స్‌కు గాను 89 పూర్తి కాగా, 29 పూర్తి కావలసి ఉంది. అదే విధంగా సిల్ట్ రిమూవల్, జంగల్ క్లియరెన్స్, లైనింగ్ పనులు పూర్తి కానందు వల్ల కాలువల గట్లు బలహీనంగా ఉండి, ఎప్పుడు తెగిపోతాయో తెలియకుండా ఉంది. సోమశిల–కండలేరు ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా 11,500 క్యూసెక్కుల నీరు ప్రవహించే విధంగా డిజైన్ చేయబడితే, ఈ రోజున కేవలం 2000 క్యూసెక్కుల నీరు మాత్రమే పోయే దానికి అవకాశం ఉంది. దాని వల్ల చిత్తలూరు, గాలిపాళెం, ఎన్.వి.ఖండ్రిక, ఏటూరు హ్యామ్‌లెట్, తిరుపతి నాయుడు, ఆదూరుపల్లి, వావిలేరుపల్లెలకు నీరు ప్రవహించడం లేదు.

ఆయకట్టు డిటేల్స్ తీసుకొంటే, పెన్నార్ డెల్టా క్రింద పాత ఆయకట్టు 1,94,000 ఎకరాలు, కొత్త ఆయకట్టు క్రింద 75,000 ఎకరాలు కలుపుకొని మొత్తం 2,69,000 ఎకరాలు స్థిరీకరించబడింది. ఉత్తరం కాలువ క్రింద 43 వేల ఎకరాలకు గాను 17,200 ఎకరాలు, దక్షిణ కాలువ క్రింద 41,000 ఎకరాలకు గాను , 7,200 ఎకరాలు మాత్రమే డెవలప్ అయింది. కావలి కాలువ క్రింద 75,000 ఎకరాలకు గాను 28,000 ఎకరాలు అభివృద్ధి చేయబడింది. ఈ విధంగా మొత్తం 4,89,000 ఎకరాల ఆయకట్టుకు గాను 3,38,400 ఎకరాల మాత్రమే అభివృద్ధి చేయబడింది. అంటే పై కాలువల నిర్మాణాలు పూర్తి కానందు వల్ల ఇంకా 1,51,000 ఎకరాలను ఆయకట్టు క్రిందకు తీసుకొని వచ్చి డెవలప్ చేయవలసి ఉంది. స్టోరేజ్ కెపాసిటీ విషయానికి వస్తే, మొత్తం స్టోరేజ్ కెపాసిటీ 78 టి.ఎం .సి.లు కాగా, జనవరి నెలలోని ఖరీఫ్‌కు, రబీ క్రాప్ మరియు ఎవాపరేషన్ కలుపుకొని 30 టి.ఎం .సి.లు పోగా, ఇంకా 48 టి.ఎం .సి.ల నీటిని ఉపయోగించుకొని ఖరీఫ్ సీజన్‌లో పంటలు వేసుకోవడానికి అవకాశం ఉంది. 78 టి.ఎం .సి.లతోపాటు, వరదల వల్ల వచ్చి చేరే నీటిని కూడ కలుపుకొంటే, 80 టి.ఎం .సిల వరకు నీటిని కండలేరు, సోమశిల ప్రాజెక్టుల్లో స్టోరేజ్ చేసుకొనే అవకాశం ఉన్నా, ఈ కాలువల పనులు పూర్తి కాకపోవడం వల్ల స్టోరేజ్ చేసుకొనే పరిస్థితిలో లేము.

బడ్జెట్ కేటాయింపుల విషయానికి వస్తే, ఇప్పటి వరకు 321 కోట్ల రూ.లు ఖర్చు పెట్టడమయింది. 2000-2001 సం .లో 21 కోట్ల రూ.లు ఖర్చు పెట్టబడింది. ఇంకా 125 కోట్ల రూ.లు ఖర్చు పెడితే గాని ప్రాజెక్టు పూర్తయ్యే అవకాశం లేదు. అది చాల కష్టం . అందుకే ఈ ప్రాజెక్టును ఎ.ఐ.బి.పి. ప్రోగ్రామ్ క్రింద చేపట్టడం జరిగింది. దీని క్రింద 1997-98 సం .లో ల్యాండ్ అక్విజిషన్ కొరకు 40 కోట్ల రూ.లు కేటాయించగా, 9.94 కోట్ల రూ.లు ఖర్చు చేయడం అయింది. 1998-99 లో కూడ 40 కోట్ల రూ.లు కేటాయించగా, 21.84 కోట్ల రూ.లు ఖర్చు చేయడమయింది. 1999-2000 సం .లో 36 కోట్ల రూ.లు కేటాయించగా, 7 కోట్ల రూ.లు మాత్రమే ఖర్చు చేయడమయింది. మొత్తం మూడు సంవత్సరాలకు గాను 116 కోట్ల రూ.ల కేటాయించగా, కేవలం 39 కోట్ల రూ.లు ఖర్చు పెట్టడమయింది. ఇంకా 76 కోట్ల రూ.లను ల్యాండ్ అక్విజిషన్ క్రింద చెల్లించి పనులు చేపట్టవలసి ఉంది.

అదే విధంగా వర్క్ ఎక్స్‌పెండీచర్ చూస్తే, ఈ మూడు సంవత్సరాలకు గాను 59 కోట్ల రూ.లు కేటాయించగా, 8 కోట్ల రూ.లు మాత్రమే ఖర్చు చేయడమయింది. ఇంకా 51 కోట్ల రూ.లు విలువ గల పనులు పూర్తి చేయవలసిన అవసరం ఉంది. ఇంకా 125 కోట్ల రూ.లు ఖర్చు పెట్టి ప్రాజెక్టును పూర్తి చేయవలసి ఉండగా, 2001-02 సంవత్సరపు బడ్జెట్‌లో కేవలం 35.50 కోట్ల రూ.లు మాత్రమే కేటాయించడం జరిగింది. ఈ విధంగా చూస్తే, ఈ ప్రాజెక్టు మరో రెండు సంవత్సరాల్లో కూడ పూర్తి కాదు. ఈ సంవత్సరపు బడ్జెట్‌లో కనీసం 60,70 కోట్ల రూ.లు అయినా కేటాయించి ఖర్చు పెడితే గాని ప్రాజెక్టు పనులు ఒక కొలిక్కిరావు. కాబట్టి కనీసం 60,70 కోట్ల రూ.లు అయినా ఈ సంవత్సరపు బడ్జెట్‌లో కేటాయించి నెల్లూరు జిల్లా రైతాంగాన్ని ఆదుకోవలసిందిగా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

Mr. DEPUTY SPEAKER; The remaining discussion on the Non-official Resolutions will be taken up on the next Non-official Business Day.

The House is adjourned to meet again tomorrow at 8.30 AM.

(Then the House adjourned at 1.30 PM to meet again at 8.30 AM on Saturday, the 24th February, 2001.)

----

Ë